స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన అగ్రశ్రేణి దినపత్రిక

ANDHRA PATRIKA
Regd. No. H/HD. 231
ఉదయం

ఆంధ్రపత్రిక

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD & VIJAYAWADA

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

సంపుటం: 76 సంచిక: 335 హైదరాబాదు శుక్రవారం 9-3-90 పుటలు: 8 వెల: 1-30 పైసలు (విమానంద్వారా సర్కార్ పది పైసలు అదనం)

కదిలింది బుద్ధరథం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, మార్చి 8:

భారీ వ్యయ ప్రయాసంతో కూడిన బుద్ధవిగ్రహాన్ని ప్రతిష్ఠించే విషయంలో ఎవరు ఏమనుకున్నా, ఏ విధమైన అభిప్రాయం వ్యక్తంచేసినా ఈ మహత్తర కార్యక్రమానికి గత తెలుగుదేశం ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీ రామారావు చేసిన కృషికి, కనవరచిన శ్రద్ధ అభినందనీయమని ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి అన్నారు.

గురువారంనాడు బుద్ధవిగ్రహ ప్రతిష్ఠకు ఈ విగ్రహాన్ని స్వాధీనంచేసే కార్యక్రమానికి ముఖ్యమంత్రి లాంఛనీయంగా ప్రారంభోత్సవం చేస్తూ పైవిధంగా అన్నారు.

టాంకుబండ్ వద్దగల హుస్సేన్‌సాగర్‌లో బుద్ధుని శిలాప్రతిమను మే 9వ తేదిన బుద్ధ పౌర్ణిమరోజున ఆవిష్కరించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

బుద్ధవిగ్రహం ప్రతిష్ఠించే విషయంలో తమకు ఏ విధమైన భేదాభిప్రాయాలు లేవని ఈ విగ్రహాన్ని 1983లోనే తమ ప్రభుత్వం నాగార్జునసాగర్ వద్ద ప్రతిష్ఠించాలని ఆలోచించిందని, అయితే అప్పటి ముఖ్యమంత్రి ధైర్యం చేయలేదని ఇప్పటికి బుద్ధవిగ్రహాన్ని నాగార్జునసాగర్ ప్రాంతంలో ప్రతిష్ఠించాలన్నే భావన తనకు ఉన్నదని ఆయన అన్నారు.

వరంగల్‌లో గాంధీమహాత్ముని విగ్రహం, నాగార్జునసాగర్‌లో గౌతమబుద్ధుని మరొక విగ్రహాన్ని ప్రతిష్ఠించడం జరుగుతుందని ముఖ్యమంత్రి తెలిపారు.

బౌద్ధమతాన్ని విస్తృతంగా ప్రచారంచేసిన నాగార్జునుని పేరును నాగార్జునసాగర్‌గా పెట్టుకుని ఆయన మహాయానానికి చేసిన కృషిని మనం గుర్తుకు తెచ్చుకుంటున్నామని ప్రపంచ బౌద్ధ మతస్తులను ఆకర్షించే ఈ ప్రాంతంలో ఇటువంటి భారీ బౌద్ధవిగ్రహాన్ని ప్రతిష్ఠించడం సముచితంగా వుంటుందని ఆయన అన్నారు.

బుద్ధపూర్ణిమ ప్రాజెక్టుకు కేటాయించిన 87 ఎకరాల భూమిని పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తామని ఈ భూమిని నాయకులు ఆక్రమించకుండా పర్యాటకశాఖ, పోలీసుశాఖ పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.

బుద్ధపూర్ణిమ ప్రాజెక్టును సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేయడానికి పర్యాటకశాఖ ప్రణాళికను రూపొందించుకొని, నిధులను సమీకరించుకోవాలని ఆయన కోరారు.

తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీరామారావు బుద్ధవిగ్రహానికి ప్రాధాన్యత ఇచ్చారని దీనికంటే ప్రాధాన్యతగల అంశాలు చాలా వున్నాయని వాటిని గురించి నగరంలో సౌకర్యం కల్పించవలసిన అవసరంకూడా వున్నదని ముఖ్యమంత్రి అన్నారు.

బౌద్ధమత ప్రాశస్త్యంగల నాగార్జునసాగర్‌లో బుద్ధుని విగ్రహాన్ని నెలకొల్పాలనే ఆలోచన అప్పటి ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీఆర్‌కు ఎందుకు రాలేదో తనకు అర్థంకావడంలేదని శ్రీ ఎన్టీఆర్‌కు ఎవరైనా సలహా చెప్పి ఉంటే బాగుండేదని, శ్రీ ఎన్టీఆర్‌లో ఉత్సాహం, ఉద్రేకం బాగానే వున్నాయని శ్రీ చెన్నారెడ్డి అన్నారు.

ఈ బుద్ధవిగ్రహాన్ని నాగార్జునసాగర్‌కు తరలించాలంటే రవాణా చార్జీలకే కోట్లాదిరూపాయల వ్యయం అవుతుందని, హుస్సేన్‌సాగర్‌లోని పీఠం నిర్మాణానికి రెండు కోట్ల రూపాయల వ్యయం అయినదని, రాయగిరి నుంచి బౌద్ధశిలను తరలించడానికి రెండుకోట్ల రూపాయలు ఖర్చు అయిందని ఆయన తెలిపారు.

టాంకుబండ్‌కు ఒక వైపు పలు విగ్రహాలు మరోవైపు బుద్ధదేవుని విగ్రహం నెలకొల్పడం ద్వారా సుందరంగానే వుంటుందని, ఇటువంటి విశాలమైన ప్రదేశం మరోచోట లేదని, మద్రాసులో పలుసినిమా దృశ్యాలలో నటించిన శ్రీ ఎన్టీఆర్‌లో ఉత్సాహం, ఉద్రేకం బాగానే వున్నాయని శ్రీ చెన్నారెడ్డి అన్నారు.

బుద్ధపూర్ణిమ ప్రాజెక్టును సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేయడానికి పర్యాటకశాఖ ప్రణాళికను రూపొందించుకొని, నిధులను సమీకరించుకోవాలని ఆయన కోరారు.

హుస్సేన్‌సాగర్ నీరును కాలుష్య నివారణ చేయవలసిన పనికూడా ఉన్నదని ఆయన అన్నారు.

బుద్ధవిగ్రహానికి తుదిరూపంఇచ్చిన శ్రీ గణపతిస్థపతితోపాటు ఇతర స్థపతులను ముఖ్యమంత్రి ఈ సందర్భంగా సత్కరించారు.

ఈ సమావేశానికి అధ్యక్షతవహించిన కార్మిక ఉపాధి, పర్యాటకశాఖామంత్రి శ్రీ జె. చిత్తరంజన్‌దాస్ మాట్లాడుతూ దేశ విదేశీ పర్యాటకులను ఆకర్షించడానికి 5 కోట్ల 58 లక్షల వ్యయంతో 75 అడుగుల బుద్ధవిగ్రహాన్ని ప్రతిష్ఠిస్తున్నామని పురాతన చరిత్ర, భారతీయ సంస్కృతిని చాటిచెప్పే విధంగా ఈ ప్రాజెక్టును రూపుదిద్దుతామని ఆయన అన్నారు.

బౌద్ధమతం ప్రపంచవ్యాప్తంగా ప్రాముఖ్యాన్ని సంతరించుకున్నదని, మనం కూడా బుద్ధుని దశావతారాలలో ఒకనిగా చెప్పుకుంటున్నామని ఆయన అన్నారు.

దేవాదాయశాఖమంత్రి శ్రీ మాగంటి రవీంద్రనాథ్‌చౌదరి కూడా ప్రసంగించారు.

తొలుత దేవాదాయశాఖ కమీషనర్ శ్రీ పార్థసారథి స్వాగతం పలికారు.



బుద్ధవిగ్రహ నిర్మాణంలో ప్రధాన శిల్పి పద్మభూషణ్ గణపతి స్థపతిని సన్మానిస్తున్న ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి

'అన్న' శ్రద్ధకు 'చెన్నా' అభినందన

'తెలంగాణా గాంధీ'

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, మార్చి 8:

ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డిని "తెలంగాణా గాంధి" గా దేవాదాయ శాఖ కమీషనర్ శ్రీ పార్థసారధి అభివర్ణించారు.

గురువారంనాడు బౌద్ధ పూర్ణిమవద్ద బుద్ధ విగ్రహాన్ని ప్రతిష్టకు లాంఛనప్రాయంగా ముఖ్యమంత్రి ప్రారంభించే కార్యక్రమంలో దేవాదాయశాఖ కమిషనర్ శ్రీ పార్థసారథి మాట్లాడుతూ ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డి ఇక్కలాది మంది అభిమానాన్ని చవిచూసిన నాయకుడు అని దైవబలం, ఆత్మబలం రెండూకూడా ఆయనకు జీవకర్రలని అన్నారు.

అమెరికా, థాయ్‌లాండ్ దేశాలమంచి విగ్రహాల ఎగుమతికి మనకు ఆర్డర్లు వస్తున్నాయని రాష్ట్రానికి, దేశానికి విగ్రహాలను సరఫరాచేయడానికి విగ్రహాల ఉత్పత్తి కేంద్రాన్ని స్థాపించే ఆలోచన ఉన్నదని ఆయన అన్నారు.

అమ్మో! ఈకరెంట్ ఇంకా కోస్తారట!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, మార్చి 8:

రాష్ట్రంలో ఏప్రియల్ నెల నుంచి విద్యుత్‌కోత మరింత తీవ్రతరమై ఈ కోత గృహోపయోగంతో పాటు అనిరంగాలపై ప్రభావం చూపబోతున్నది.

కొత్తగూడెం థర్మల్ విద్యుత్ ప్రాజెక్టులో బొగ్గుకొరత ఒకవైపు నెలకొని ఉండగా, జలాశయాలలో నీటిమట్టం తగ్గిపోవడంతో విద్యుత్ సంక్షోభం మరింత ఎక్కువ అవబోతున్నది. ఈ పరిస్థితిని అధిగమించడానికి రాష్ట్ర విద్యుత్‌బోర్డుకు ప్రత్యామ్నాయ మార్గాలు ఏమి కనిపించడంలేదు.

రాష్ట్రంలో రెండవ పంటను పరిరక్షించడానికి పరిశ్రమలపై నూటికి నూరుశాతం విద్యుత్ కోతను విధించే అవకాశం ఉన్నదని రాష్ట్ర విద్యుత్‌మండలి అధ్యక్షుడు శ్రీ టి.ఎల్.శంకర్ గురువారం సాయంత్రం పత్రికా విలేకరులకు తెలిపారు.

ఏప్రిల్ నెలనుంచి వ్యవసాయరంగానికి విద్యుత్ సరఫరా జరగడం కూడా సాధ్యంకాదని ఆయన అన్నారు.

ప్రస్తుతం వివిధ ప్రాజెక్టులలో లభ్యమైన విద్యుత్ ఉత్పత్తిలో రోజుకు 13 గంటల సేపు వ్యవసాయరంగానికి సరఫరా చేయడం కూడా కష్టమేనని ఆయన అన్నారు.

ప్రభుత్వం ఆదేశాలమేరకు విద్యుత్ సంస్థ ఏమేరకు విద్యుత్ అందుబాటులో ఉందో ఆమేరకే సరఫరా చేయడం జరుగుతుందని అన్ని రంగాలకు భవిష్యత్‌లో కోత అనివార్యమని ఆయన చెప్పారు.

కొత్తగూడెం థర్మల్ విద్యుత్ ప్రాజెక్టులో బొగ్గుకొరత తీవ్రతరమైనందున గత మూడురోజుల నుంచి విద్యుత్ ఉత్పాదన పరిస్థితి క్షీణిస్తున్నదని ఈ ప్రాజెక్టులో మొత్తం 640 మెగావాట్ల విద్యుత్ ఉత్పాదకశక్తిలో 150 మెగావాట్ల ఉత్పత్తి పడిపోయిందని ఆయన చెప్పారు.

రాష్ట్రంలో థర్మల్ విద్యుత్ ఉత్పాదన 1400 మెగావాట్ల నుంచి 1200 మెగావాట్లకు పడిపోయిందని ఆయన తెలిపారు.

పంజాబ్ బంద్‌కు పిలుపు

చండీఘర్, మార్చి 8:

బుధవారం రాత్రి ఫిరోజ్‌పూర్ జిల్లా అబోహర్‌లో ఉగ్రవాదుల మారణకాండకు నిరసనగా వివిధ రాజకీయ పక్షాలు శుక్రవారంనాడు పంజాబ్ బంద్‌కు పిలుపు యిచ్చాయి.

మృతుల కుటుంబాలకు సంతాపాన్ని తెలుపుతూ పంజాబ్ ప్రజలు సమైక్యంగా నిలిచి ఉగ్రవాదుల కుట్రలను విచ్ఛిన్నం చేయాలని వారు పిలుపు యిచ్చారు. శుక్రవారంనాడు పంజాబ్ అంతటా బంద్ పాటించాలని అకాలీదళ్ (ఎల్), బి.జె.పి, జనతాదళ్, సి.పి.ఐ, సి.పి.ఎం, కాంగ్రెస్ (ఐ) పార్టీల నేతలు పిలుపు యిచ్చారు.

పంజాబ్ పరిస్థితిని చర్చించడానికి శుక్రవారంనాడు చండీఘర్‌లో బి.జె.పి అఖిలపక్ష సమావేశాన్ని కూడా ఏర్పాటు చేసింది. ఫ్యాక్సు ద్వారా వార్తలు అందాయి.

భూముల కేటాయింపు : ఆదాయపరిమితి పెంపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, మార్చి 8:

సుప్రీంకోర్టు తీర్పును దృష్టిలో ఉంచుకున్న గ్రామ అసిస్టెంట్ల సంఖ్యను ప్రస్తుతంవున్న 4800 నుంచి 10 వేలకు పెంచాలని, తహసీల్దార్ల పర్యవేక్షణలో తెచ్చే విధంగా రెవిన్యూ మండలాలను పునర్‌వర్గీకరించాలని రెండురోజుల పాటు జరిగిన కలెక్టర్ల సమావేశం రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. వివిధ అంశాలపైన ఐదు గ్రూపులుగా ఏర్పడి చర్చలు జరిపిన ఈ సమావేశం ఆయా శాఖలకు సంబంధించి పలు సిఫార్సులు చేసింది. జిల్లా అభివృద్ధి సంక్షేమ మండలాలను రద్దుచేసి వాటి స్థానంలో ఆ జిల్లాకు చెందని ఇతర జిల్లా మంత్రుల అధ్యక్షతన అభివృద్ధి కార్యక్రమాల సమీక్షకు జిల్లా అభివృద్ధి కమిటీలను ఏర్పాటుచేయాలని, బలహీన వర్గాలకు భూమి కేటాయించే విషయంలో ఆదాయం పరిమితిని 6 వేల నుంచి 12 వేల రూపాయలకు పెంచాలని సమావేశం సిఫార్సు చేసింది.

రెవిన్యూమంత్రి శ్రీ డి.కె.సమరసింహారెడ్డి, పంచాయత్‌రాజ్ శాఖామంత్రి శ్రీ చెంగారెడ్డి గురువారంనాడు విలేకరులకు ఈ సమావేశం చేసిన సిఫార్సుల గురించి వెల్లడించారు. కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, మంత్రులు, రాష్ట్రప్రభుత్వ అధికారులు, బృందాలుగా ఏర్పడి ఆయా అంశాలగురించి చర్చించి తమ సిఫార్సులను 7వ తేది జరిగిన స్టీనరీ సమావేశానికి సమర్పించారని వారు చెప్పారు.

మరో 5వేల మంది విలేజ్ అసిస్టెంట్లు

గ్రామ అసిస్టెంట్ల వ్యవస్థ మండలాల వ్యవస్థ, భూసంస్కరణల, పట్టణ గరిష్ఠ పరిమితిచట్టం అమలు, గిరిజనప్రాంతాల సమన్వయం, బలహీనవర్గాలకు భూమిసేకరణ, సింపిణీ పాస్‌బుక్కులు, కొత్త విద్యా విధానం, 2 రూపాయల కిలో బియ్యం పథకం కర్టకపరిషత్, సింగిల్ విండో పద్ధతి మున్నగు అంశాలపై చేసిన సిఫార్సులగురించి మంత్రివర్గం పరిశీలించి నిర్ణయాలు తీసుకుంటుందని వారు తెలిపారు. అవసరమైతే ఆర్థికపరంగా సింగిల్ విండో విధానానికి ప్రభుత్వం మద్దతు ఇవ్వాలని సమావేశం సిఫార్సు చేసిందని చెప్పారు. కర్టకపరిషత్ గురించి ప్రస్తావిస్తూ దానిలోపాలను సరిదిద్దే చర్యలు తీసుకునేందుకు మరింత క్షుణంగా పరిషత్ పనితీరును పరిశీలించాలని సమా

(మిగతా 2వ పేజీలో)

గడువుముందే శాంతిదళాల ఉపసంహరణ

కొలంబో, మార్చి 8 :

శ్రీలంక ఈశాన్యప్రాంతంనుంచి భారత శాంతి పరిరక్షణ దళాల ఉపసంహరణ గడువు పరిమితి మార్చి 31 కంటే ముందే పూర్తవుతుందని శ్రీలంక విదేశాంగ మంత్రి రంజన్ విజేరత్నె తెలిపారు.

శ్రీలంక మంత్రివర్గ సమావేశానంతరం గురువారం శ్రీ విజేరత్నె విలేకరులతో మాట్లాడుతూ, జాఫ్నా ఉత్తర ప్రాంతంలోని పలాలే విమానస్థావరాన్ని ఐ.పి.కె.ఎఫ్. విడిచిపెట్టి కంకేశంతురాయ్ నౌకాశ్రయానికి వెళ్ళిందని చెప్పారు. తూర్పుశ్రీలంకలో కూడా ట్రింకోమలీలో చాలా ప్రాంతాలనుంచి ఐ.పి.కె.ఎఫ్ విరమించుకుందని చెప్పారు.

ఐ.పి.కె.ఎఫ్. ఉపసంహరణ గడువు ఆఖరుతేదిని భారతప్రభుత్వం ఇంకా పెర్కొనలేదని, దానిని భారత హైకమీషనర్ త్వరలో తనకు తెలియ జేస్తుందని శ్రీ విజేరత్నె చెప్పారు.

శ్రీలంక రాజ్యాంగంలోని ఆరవ సవరణను రద్దు చేయాలన్న ఎల్.టి.టి.ఇ. అభ్యర్థనను పరిశీలిస్తామని ప్రభుత్వం తరఫున శ్రీ విజేరత్నె హామీ ఇచ్చారు. ఈ సవరణ శ్రీలంక ముస్లింలు, తమిళుల, సింహాళీయుల ఐక్యతకు భంగం కలిగిస్తుంటే దీనిని తప్పకుండా తొలగిస్తామని ఆయన హామీ ఇచ్చారు. రద్దు విషయమై మంత్రివర్గంతో చర్చలు జరిపిన అనంతరం నిర్ణయం తీసుకుంటామని ఆయన అన్నారు.

1983లో జాతివిద్వేషాల హింసాకాండ చెలరేగిన తర్వాత రూపొందించిన ఈ వివాదాస్పద సవరణలో పేర్కొనటం దాన్ని తీవ్రనేరంగా పేర్కొంటుంది. ఈ సవరణ ప్రకారం రాజకీయపార్టీలు, రాజకీయ నాయకులు ఈ రాజ్యాంగ సమైక్యతకు కట్టుబడి ఉంటామని ప్రమాణం చేయాల్సి ఉంటుంది.

ప్రావిన్షియల్ కౌన్సిల్‌కు స్వాతంత్ర్యాన్ని ప్రకటించిన దృష్ట్యా శ్రీలంక ఈశాన్య ప్రాంత ముఖ్యమంత్రి వరదరాజ పెరుమాళ్‌కు భద్రతా సౌకర్యాలను విరమించుకోవాలని ఆలోచిస్తున్నట్లు విజేరత్నె చెప్పారు. దీనిపై భారతప్రభుత్వ ప్రతిస్పందనకు ఎదురు చూస్తున్నట్లు ఆయన తెలిపారు. తమిళనాడు నుంచి తిరిగి శ్రీలంక చేరుకుంటున్న శ్రీలంక తమిళులు తిరిగి తమ స్వగ్రామాలను చేరుకునేందుకు శ్రీలంక ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని శ్రీ విజేరత్నె చెప్పారు

తమిళులవిజ్ఞప్తి

శ్రీలంక ప్రభుత్వంతో స్నేహపూర్వక సంధిని కుదుర్చుకునేముందు శ్రీలంక తమిళుల భద్రతను, రక్షను దృష్టిలో ఉంచుకోవాలని వందమంది శ్రీలంక తమిళులు భారతప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

కారాలు, మిరియాలు నూరుకుంటూ కాశ్మీర్‌లో అడుగుపెట్టారు

అఖిలపక్షయాత్ర ఆరంభం

శ్రీనగర్, మార్చి 8:

కాశ్మీర్‌లో పరిస్థితి అంచనా వెయ్యడానికి ఇక్కడికివచ్చిన అఖిలపక్ష ప్రతినిధి బృందంలో కాంగ్రెస్, బి.జె.పి.ల నాయకులు పరస్పరం ఘర్షణకు తలపడడంతో వారి సందర్శన ప్రారంభమైంది. బుధవారం కాశ్మీర్‌లో పరిస్థితిని ఈ బృందానికి వివరించడానికి గవర్నర్ శ్రీ జగ్‌మోహన్ సంసిద్ధులువుతుండగా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీ, బి.జె. పి. నాయకుడు శ్రీ జస్వంత్‌సింగ్ ఘర్షణకు దిగారు.

ప్రతినిధి బృందంలో ఉపప్రధానికి సరైన గౌరవం ఇవ్వలేదంటూ శ్రీ రాజీవ్‌గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపప్రధానికి ఆహ్వానం చెప్పడానికి గవర్నర్ విమానాశ్రయానికి రాలేదని గవర్నర్ ఎడమవైపు స్థానాన్ని శ్రీ దేవీలాల్‌కు కేటాయించారని కాంగ్రెస్ అధ్యక్షుడు విమర్శించారు. జాతి గౌరవమే ప్రమాదంలో పడిందని ఆయన వ్యాఖ్యానించారు.

వెంటనే శ్రీ జస్వంత్‌సింగ్ మాజీ ప్రధానిపై విమర్శల వర్షం కురిపించారు. జాతిగౌరవం గురించి మీరెంతగా పట్టించుకుంటారో అందరికీ తెలుసు. అన్ని సంస్థలను పాడుచేసిన మీరే జాతిగౌరవం గురించి మాట్లాడేవారిలో ఆఖరి వ్యక్తి అని శ్రీ జస్వంత్‌సింగ్ వ్యాఖ్యానించారు.

ప్రతినిధి బృందంలో సభ్యులెవరో తనకు తెలియదని గవర్నర్‌వారికి వివరించారు.

శ్రీ దేవీలాల్‌కూడా వచ్చినట్లు తెలియగానే ఆయనను ఆహ్వానించడానికి హోటల్‌కు వెళ్లినట్లు ఆయన తెలిపారు.

అన్నీ తప్పటడుగులే

తిరువనంతపురం, మార్చి 8:

కాశ్మీర్ సమస్య పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వంవద్ద రాజకీయ కార్యాచరణ పథకమేదీలేదని జనతాపార్టీ నాయకుడు శ్రీ సుబ్రహ్మణ్యస్వామి గురువారం విమర్శించారు. సమస్య పరిష్కారంలో ప్రభుత్వం ఎన్నో ఘోరమైన తప్పులు చేసిందని ఆయన అన్నారు.

జమ్ముకాశ్మీర్ గవర్నర్‌గా జగ్‌మోహన్‌ను నియమించడం, రాష్ట్ర అసెంబ్లీ రద్దు, కేంద్ర హోంమంత్రి కుమార్తె విడుదలకు ఐదుగురు కరడుగట్టిన ఉగ్రవాదుల విడుదల ప్రభుత్వం చేసిన తప్పిదాలని, వీటివల్ల సమస్య ఘరింత జటిలమయిందని ఆయన అన్నారు.

పాక్ ఆక్రమిత ప్రాంతాలను సైనికచర్యద్వారా తిరిగిపొంది, లడఖ్‌ను రాష్ట్రం నుండి వేరుచేసి కేంద్రపాలిత ప్రాంతంగా చేస్తే తప్ప సమస్యకు పరిష్కారం లభించదని ఆయన అన్నారు. శ్రీ జగ్‌మోహన్‌ను వెనక్కిపంపాలనికూడా ఆయన కోరారు.

బీహార్‌లో బిజెపికి దూరంగా ఉంటే జనతాదళ్ ప్రభుత్వానికి మద్దతునిస్తామని శ్రీ స్వామి అన్నారు.

బీహార్‌లో జనతాపార్టీకి నలుగురు సభ్యులున్నారు.

శ్రీలంక తమిళుల విషయాన్ని ప్రస్తావిస్తూ "ఈలం" ప్రకటనవట్ల తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి వైఖరిని స్పష్టంచేయాలని ఆయన డిమాండ్ చేశారు.

కేంద్రప్రభుత్వాన్ని సంతోషింపచేయాలనే కోరికతో శ్రీ కరుణానిధి తమిళుల క్షేమాన్ని విస్మరిస్తున్నారని ఆయన అరోపించారు.

సీతారామరెడ్డికి 'దేశం' అభ్యంతరం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, మార్చి 8:

హైకోర్టు జడ్జ్ శ్రీ ఎ. సీతారామిరెడ్డిని ఆంధ్రప్రదేశ్ లోకాయుక్తగా నియామకంవల్ల తెలుగుదేశం పార్టీకి చెందిన మాజీ మంత్రి శ్రీ రాంచంద్రయ్య తీవ్ర అభ్యంతరం తెలిపారు. ఆయన నేడిక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి డా. మర్రి చెన్నారెడ్డి తన బంధువైన శ్రీ సీతారాంరెడ్డిని నియమిస్తే ఇక న్యాయం ఎలా జరుగుతుందని ఆయన ప్రశ్నించారు. శ్రీ సీతారామిరెడ్డి నియామాకాన్ని తమ పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తుందని ఆయన చెప్పారు. డా. చెన్నారెడ్డి ఆయన మంత్రి వర్గ సహచరులపై అనేక అవినీతి ఆరోపణలు ఉన్నాయని, అవి ఎక్కడ బయటపడతాయోనని శ్రీ సీతారామిరెడ్డిని లోకాయుక్తగానియమించారని ఆయన ఆరోపించారు.

శ్రీ సీతారాంరెడ్డి నియామకం ప్రజలలో అనేక అనుమానాలు రేకిత్తిస్తున్నాయని, సీతారాంరెడ్డి నియామకాన్ని ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

తెలుగుదేశం పార్టీ కార్యదర్శి శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు అటవీ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఎర్రచందనాన్ని అక్రమంగా రవాణా చేసి లక్షల రూపాయలు ఆర్జించాడని పి.సి.సి. సంయుక్త కార్యదర్శి శ్రీ సుధాకర్ రెడ్డి ఆరోపించడంలో ఏమాత్రం నిజంలేదని ఆయన చెప్పారు. అక్రమంగా రవాణాచేస్తున్న 394 టన్నులను స్టేట్ ట్రేడింగ్ కార్పోరేషన్ స్వాధీనం చేసుకొని తర్వాత టన్నుకు 44 వేల రూపాయల వంతున అమ్మకం చేయడానికి నిర్ణయించామని, అయితే ప్రభుత్వానికి లాభం కలిగించాలనే ఉద్దేశ్యంతో శ్రీ ముద్దు కృష్ణమ నాయుడు టన్నును 60 వేల రూపాయలకు అమ్మాలని నిర్ణయించాడని ఆయన చెప్పారు. దీంతో ప్రభుత్వానికి అరవై లక్షల రూపాయల లాభం వచ్చిందని ఆయన చెప్పారు. రాజకీయ పరిజ్ఞానం లేని శ్రీ సుధాకర్ రెడ్డి నోటికొచ్చినట్లు ఆరోపణలు చేయడం వట్ల ఆయన తీవ్రంగా విమర్శించారు.

శ్రీ ముద్దుకృష్ణమనాయుడు విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పుడు గ్రాంట్ ఇన్ ఎయిడ్ మంజూరిలో అవినీతికి పాల్పడ్డాడని శ్రీ సుధాకర్ రెడ్డి ఆరోపించడం వట్ల ఆయన తీవ్రంగా స్పందిస్తూ, శ్రీ నాయుడు విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పుడు మొత్తం 4 కాలేజీలకు గ్రాంట్ ఇన్ ఎయిడ్ సౌకర్యం కల్పించారని ఈ నాలుగు కళాశాలల్లో మూడు కాంగ్రెస్ పార్టీవేనని ఆయన స్పష్టం చేశారు.

అమెరికా రసాయనిక ఆయుధాల తొలగింపు

బాన్, మార్చి 8:

పశ్చిమ జర్మనీలో అమెరికా నిల్వ చేసిన రసాయనిక ఆయుధాలను 1990 జూలై-సెప్టెంబర్‌ల మధ్య తొలగించటానికి అమెరికా ఒప్పుకున్నదని పశ్చిమ జర్మనీ రక్షణశాఖ మంత్రి శ్రీ గెర్‌హార్డ్ స్టాల్‌టెన్‌బర్డ్ చెప్పారు.

శ్రీ స్టాల్‌టెన్‌బర్డ్ బుధవారం విలేఖరులతో మాట్లాడుతూ 400 టన్నుల నర్వ్‌గ్యాస్ ఆయుధాలను తీసివేస్తున్నట్టు, దానివలన ప్రజలకు ఎటువంటి ప్రమాదంలేదని ఆయన తెలిపారు.

కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోవటంవలన ప్రమాదాలు ఏమీ వుండవని ఆయన చెప్పారు. ఎటువంటి పద్ధతులు అవలంభిస్తున్నారనే సమాచారాన్ని తెలియజేయడానికి ఆయన నిరాకరించారు.

ప్రస్తుతం ఈ ఆయుధాలు ఫ్రెంచి సరిహద్దు సమీపంలో పిర్మాసెన్స్‌లోని క్లేసెన్ డిపోలో నిల్వ చేయబడి వున్నవి. 20 సంవత్సరాల నుండి వాటిని ఎక్కడికి తరలించలేదని ఆయన చెప్పారు.

అమెరికా రసాయనిక ఆయుధాలలో ఒక శాతమైన లక్షకుపైగా ఆర్టిలరీ షెల్స్ ప్రస్తుతం ఈ నిల్వలలో ఉన్నట్టు శ్రీ బర్డ్ తెలియజేశారు.

ప్రమాణస్వీకారం

పాండిచ్చేరి, మార్చి 8:

పాండిచ్చేరి ఆరుగురు సభ్యులకల డి.ఎం.కె-జనతాదళ్ మిశ్రమప్రభుత్వం గురువారంనాడు ప్రమాణస్వీకారం చేసింది.

పాండిచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీమతి చంద్రావతి డి.ఎం.కె నాయకుడు శ్రీ డి.రామచంద్రన్‌చేత ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం మంత్రివర్గ సభ్యులు ప్రమాణాలు స్వీకరించారు.

వీరిలో ఇద్దరు జనతాదళ్‌కు చెందిన వారుకాగా మరొకరు స్వతంత్ర శాసనసభ్యుడు.

జంటనగరాలలో కూడా ప్రతిబింబించిన శ్రీ శక్తి స్వరూపం

నెలరోజుల్లో నూతన "దళా"ధిపతి?

న్యూఢిల్లీ, మార్చి 8:
జనతాదళ్ అధ్యక్షపదవికి శ్రీ వి.పి. సింగ్ రాజీనామా చేయడంతో నూతన అధ్యక్షుడు వచ్చేనెల ప్రారంభంలో పదవిని స్వీకరిస్తారని తెలుస్తోంది. అప్పటికి పార్టీ చాలావరకు తన తక్షణ సవాళ్లను ఎదుర్కోగలదని భావిస్తున్నారు.

ప్రత్యామ్నాయ ఏర్పాటు జరిగేవరకు అధ్యక్ష బాధ్యతలు నిర్వహిస్తూండమని రాజకీయ వ్యవహారాల సంఘం శ్రీ సింగ్‌ను కోరింది.

అయితే నిరవధికంగా కొనసాగమని మాత్రం ఆదేశించలేదు. ఈ సంఘంలో పార్టీ అధిష్ఠానవర్గం కూడా చేరివున్నది. శ్రీ సింగ్‌ను ఆదర్శంగా పాటిస్తూ కేంద్రమంత్రి శ్రీ సాధూరాం దీక్షా కూడా తమ పార్టీ పదవికి రాజీనామా చేసివున్నారు. ఆయన యిప్పటివరకు రాజస్థాన్ జనతాదళ్ అధ్యక్షులుగా వున్నారు. శ్రీ రామకృష్ణ హెగ్డే ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షులు అయినందున పార్టీ ఉపాధ్యక్షపదవినుంచి తప్పుకున్నారు. అయితే యీ రాజీనామాలు యింకా ఆచరణలోకి రాలేదు.

పార్టీ అనేక యితర ముఖ్యకార్యక్రమాలలో నిమగ్నమై వున్నందున క్రొత్త అధ్యక్షునివైపు అన్వేషణ యింకా ప్రారంభంకలేదు. ఎన్నికల్లో నెగ్గిన రాష్ట్రాలలో ప్రభుత్వం ఏర్పాటు పూడావిడిలో మునిగివున్నందున యిది సాధ్యంకాలేదు. ఎన్నికల అనంతరం సర్దుబాట్లను యితర మిత్రపక్షాలతోను, ఫ్రంట్ భాగస్వామ్య పక్షాలతోను చుదుర్చుకోవలసి వున్నది. దీనికోసం చాలా జటిలమయిన సమస్యగా తయారయింది.

అంతేగాదు. ఈ నెలాఖరుకు రాజ్యసభ ఎన్నికలు జరుగుతాయి. పార్టీ ఆ పూడావిడిలోవున్నది. శ్రీ వి.పి. సింగ్ నాయకత్వంలో విజయం సాధించి అధికారంచేపట్టిన పార్టీ యింకా ఆయనే రాజ్యసభ ఎన్నికల బాధ్యతలు కూడా చూడడం అవసరమని పలువురి అభిప్రాయం.

ఈ ఎన్నికలవగానే శ్రీ సింగ్‌ను పార్టీ పనినుంచి తప్పించడానికి తగిన పరిస్థితి ఏర్పడుతుంది. పార్టీకిప్పుడు బాగా అనుభవం కలిగిన వ్యక్తి కావాలి. సవాళ్లను సునాయాసంగా ఎదుర్కోగల శక్తి వుండాలి.

అలాంటి వ్యక్తి ఉత్తరాదికి చెందిన వారై వుండరాదు. ఎందుకంటే అక్కడ పార్టీకి యిటీవలి ఎన్నికలలో చాలా విస్తృతమయిన పునాది ఏర్పడింది. పైగా పార్టీ బలం అధికంగా వున్నదికూడా అక్కడే. ఇక అధ్యక్షుడు కూడా ఉత్తరాదివారే అయితే చాలా చిత్రములు రావచ్చు.

దేశ రాజకీయ రంగంలో నిష్ణాతులు, పలువురు యీ పార్టీ ప్రతినిధులుగా వున్నారు. ఉదా. శ్రీ దేవీలాల్, శ్రీ రామకృష్ణ హెగ్డే, శ్రీ మధుదండావతే, శ్రీ పెర్నాండెజ్, పరిశ్రమల మంత్రి శ్రీ అజిత్ సింగ్, శ్రీ చంద్రశేఖర్ తదితరులు. వారిలో శ్రీ చంద్రశేఖర్ మంత్రి పదవి నిర్వహించడంలేదు. ఆయన దీర్ఘకాలం జనతాపార్టీ అధ్యక్షులుగా వున్నారు. తరువాత ఆపార్టీ 'దళ్'లో విలీనమయింది. ఆయన పిఎసి సభ్యులుగా వున్నారు. కేంద్ర పార్లమెంటరీ బోర్డు సభ్యులుకూడా. ఆయన ముద్దతుదారులు తమ అభిప్రాయాలు యింకా వ్యక్తం చేయలేదు. అయినా శ్రీ చంద్రశేఖర్ అసలు అధ్యక్షపదవివిట్ల ఆసక్తి కనబరచడంలేదు.

శ్రీ దేవీలాల్‌కు పెక్కు రాష్ట్రాలలో మంచిబలం వున్నది. ఉప ప్రధానమంత్రిగా వున్నందున మరోపదవి బాధ్యతలకు యింత త్వరగా మళ్లడం సాధ్యపడకపోవచ్చు.

శ్రీ దండావతే, శ్రీ హెగ్డేలు అనుభవంగలవారు. పైగా ఉత్తరాదివారు కాదు. వారిని ఎంపిక చేయవచ్చు. శ్రీ దండావతే కీలకమయిన ఆర్థిక శాఖను నిర్వహిస్తున్నారు. కనుక ఆయనను అధ్యక్షపదవికి నెంపడం సులభం కాకపోవచ్చు. రాజకీయ రంగంలో మంచి పేరు ప్రతిష్ఠలున్నాయి.

అదే విధంగా శ్రీ హెగ్డేను కూడా ప్రణాళికాసంఘంనుంచి తప్పించడం కష్టమవుతుంది. ఎందుకంటే ప్రణాళికా సంఘం వచ్చే పంచవర్ష ప్రణాళికను రూపొందించే బృహత్తర బాధ్యతను నిర్వహిస్తున్నది. కనుక శ్రీ హెగ్డే భావాలు ఆశయాలు చాలా వరకు ఆ ప్రణాళికపై తమ ప్రభావం కనుబరుస్తాయి.

శ్రీ సింగ్ నిరవధికంగా కొనసాగాలని భావించడం లేదు. కనుక విధిగా మరో వ్యక్తిని అధ్యక్షులుగా ఎన్నుకోకతప్పదు. పార్టీ సభ్యులు కార్యకర్తలు రోజువారీ సంఘటనలు, యితర అంశాలపై ఆయన అభిప్రాయాలు కోరినప్పుడు శ్రీ సింగ్ కొంచెం చిరాకుపడుతున్నట్లు కనుపిస్తున్నారు. విధినిర్వహణలో ఆటంకం కలుగుతున్నట్లు భావిస్తున్నారు.

శ్రీ సింగ్ రాజీనామా ప్రస్తుత వివాదం దేనితోను సంబంధం కలిగివుండలేదు. అయినా తరచు ఎదురయ్యే గొడవలు విషయాలలో కోక్యం చేసుకోరాదని ఆయన అభిప్రాయం. ఇంత పెద్దరాజకీయ సంస్థలో అలాంటి సందర్భాలు అనుకోకుండా తటస్థపడడం సహజమే.

పవార్ మంత్రులకు శాఖలపంపిణీ

బొంబాయి, మార్చి 8:
మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ శరద్‌పవార్ తన మంత్రివర్గ సహచరులకు శాఖలను కేటాయించారు.

కీలకమైన హోం, సాధారణ పాలనా శాఖలతోపాటు పట్టణ భూపరిమితి, సమాచార, అటవీ, సామాజిక అటవీ, పర్యాటక, పర్యావరణ, మాజీ సైనికుల వ్యవహారాల శాఖలను శ్రీ పవార్ స్వయంగా నిర్వహిస్తారు.

ఆర్థిక, ప్రణాళికా శాఖలను శ్రీ రామారావు ఆదిక్ నిర్వహిస్తారు. గత మంత్రి వర్గంలో యీ శాఖలను నిర్వహించిన శ్రీ సుశీల్ కుమార్ షిండే యిప్పుడు పట్టణాభివృద్ధి, న్యాయశాఖలను చేపట్టారు. శ్రీ ఎన్.బి. కాంబ్లే కార్మిక శాఖతోపాటు ఉపాధి కల్పన, టెక్స్‌టైల్ శాఖలను నిర్వహిస్తారు. రెవెన్యూ, పార్లమెంటరీ వ్యవహారాల శాఖను శ్రీ సుధాకరరావు రాజా సింగ్‌నాయక్, గిరిజన సంక్షేమ, ఆహార, పౌరసరఫరాలను శ్రీ సురూప్‌సింగ్ హ్యానాయక్, నీటిపారుదలశాఖను శ్రీ పద్మసింగ్ బాజీరావుపాటిల్, వ్యవసాయ శాఖను శ్రీ శివాజీరావు బాపూసాహెబ్ దేశ్‌ముఖ్, గృహనిర్మాణశాఖను శ్రీ జాన్‌దేఖాన్, పరిశ్రమలశాఖను శ్రీ భరత్‌రాజభావు భోంద్రే నిర్వహిస్తారు. వీరందరూ కాబినెట్ మంత్రులు.

బి.జె.పి. పిలుపు

రంగూన్, మార్చి 8:
అబోబార్ హత్యాకాండకు నిరసనగా బంద్‌కు పిలుపు యిచ్చినట్లు బి.జె.పి. ఉపాధ్యక్షుడు శ్రీ బలదేవ్ ప్రకాశ్ తెలిపారు.

ఇద్దరు టెర్రరిస్టులు ఖతం

అంతర్గత ముఠా తగాదాల్లో కరడుగట్టిన ఇద్దరు టెర్రరిస్టుల్ని ఇతర టెర్రరిస్టులు కాల్చివేసారు. మణిపూర్ జిల్లాలోని మాదిపూరా గ్రామంలో ఈ సంఘటన జరిగింది.

మరణించిన తీవ్రవాదుల్ని పల్విందర్ సింగ్ పన్నూ, గుర్దియాల్ సింగ్ గాసూ పోలీసులు గుర్తించారు.

ఆంధ్ర గవర్నర్ శ్రీ కృష్ణకాంత్‌తో ఉత్తరప్రదేశ్ గవర్నర్ శ్రీ సత్యనారాయణ

"వానవచ్చె-వరదవచ్చె" ఆవిష్కరణ

హైదరాబాదు, మార్చి 8:
నగరంలోని ప్రముఖ సాహితీ, సాంస్కృతిక సంస్థ "యువ కళావాహిని" 6 తేది సాయంత్రం సిటీ సెంట్రల్ లైబ్రరీహాలులో ఉట్ల కొండయ్యరచించిన "వానవచ్చె- వరదవచ్చె"(ఖండ కవితా మంజరి)ఆవిష్కరణ అంకితోత్సవం యేర్పాటు చేశారు. సంస్థ అధ్యక్షులు శ్రీ పై.కె. నాగేశ్వరరావు స్వాగతం పలుకగా, కో ఆర్డినేటర్ శ్రీ జి. వెంకటరెడ్డి నివేదిక సమర్పించారు. "వానవచ్చె-వరదవచ్చె"పుస్తకాన్ని జస్టిస్ అవుల సాంబశివరావు ఆవిష్కరించారు. సభకు అధ్యక్షత వహించిన ఆంధ్రప్రభ సంపాదకులు శ్రీ పొత్తూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రంథకర్త తన రచనలను అతి సహజమైన శైలిలో రచించారన్నారు. రచయిత తన పుస్తకాన్ని వాస్తుశిల్పి, పార్లమెంటు సభ్యులు శ్రీ బి. యస్.రెడ్డికి అంకితమిచ్చారు. శ్రీ బి.యన్. రెడ్డి రచయితను పద్యాలతో సత్కరించారు. శ్రీ వి.వి.యల్. నరసింహారావు పుస్తకాన్ని సమీక్షిస్తూ పైకిలుకున్న రెండు చక్రాలను మంగళసూత్రాలుగా పోల్చిన రచయిత కవితా మాధుర్యాన్ని కొనియాడారు. శ్రీ రవ్వా శ్రీహరి మాట్లాడుతూ రచయిత పద్యాలలో దేశభక్తి, గురుభక్తి, సామాజికస్పృహ స్పష్టంగా కనిపిస్తున్నాయన్నారు. ఎన్. నిర్మలాదేవి మాట్లాడుతూ రచయిత మనిషిని శివుడుగా చూపించారన్నారు. శ్రీ త్రివురనేని సుబ్బారావు మాట్లాడుతూ రచయిత లోగడ రేడియోలో పనిచేసేటప్పుడు ఎన్నో గేయాలు, నాటకాలు, రూపకాలు రాశారన్నారు. గ్రంథ స్వీకర్త శ్రీ బి.ఎన్. రెడ్డి మాట్లాడుతూ రచయితలు తమ రచనలలో సామాజిక స్పృహకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కక్షసాధింపు చర్యలు మానుకుంటేనేగాని సమాజం బాగుపడదన్నారు.

ఎకాఎకి పోలీసమ్మకే 'బాకు' చూపించాడట!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, మార్చి 8:
రామాంతపురంలో నివశిస్తున్న ఒక పోలీస్ అధికారి భార్యను చాకుతో బెదిరించి 50 తులాల బంగారు నగలను ధైర్యంగా దొంగిలించిన సంఘటన వెలుగులోకి వచ్చింది.

పోలీసుల కథనంప్రకారం ఆ ప్రాంతంలోనే టైలర్ పని చేసుకుంటున్న రజాలి అనే వ్యక్తి ఆ పోలీసు కుటుంబానికి పాత పరిచయమేనని, దాన్ని సాకుగా తీసుకుని భక్త ఇంట్లో లేని సమయం చూసి రాత్రి పూట అమాయకంగా తలుపుతట్టాడని అన్నారు.

తాను దుచూయి చెప్తున్నానని చివరి సారిగా చెప్పడానికి వచ్చానని, తలుపు తీయాలని ఆమెను కోరడంతో అమాయకంగా నమ్మి ఆ ఇల్లాలు తలుపుతీసింది.

వెంటనే ఆ విశ్వాసఘాతకుడు చాకు చూపించి హత్యచేస్తానని బెదిరించి ఇంట్లోవున్న 50 తులాలల బంగారాన్ని దొంగిలించి పారిపోయినట్లు పోలీసులు తెలిపారు.

ఈ కేసును ఉప్పల్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఒకనిహత్య

తిరుమలగిరి ప్రాంతంలో నివశిస్తున్న శ్రీ పున్నదారై(50) అనే ఒక కంపెనీ కార్మికుణ్ణి గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఈ కేసును తిరుమలగిరి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

సిబ్బందికి బిజూ సలహా

భువనేశ్వర్, మార్చి 8:
అధికారయంత్రాంగం పాగడ్డల ప్రకారం కాకుండా స్వతంత్ర ధోరణితో పనిచేయాలని ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బిజూ పట్నాయక్ ఉద్బోధించారు.

వేర్వేరు శాఖల కార్యదర్శుల సమావేశంలో శ్రీ పట్నాయక్, అధికార యంత్రాంగం సృజనాత్మకతతో సంయుక్తంగా పనిచేసి రాష్ట్రాభివృద్ధికి కృషిచేయాలని ఆయన అన్నారు.

ప్రజలెప్పుడూ గమనిస్తుంటారు కాబట్టి వారి ఆశలను సఫలంచేయాలని శ్రీ పట్నాయక్ చెప్పారు.

పరదీప్ నౌకాశ్రయం అభివృద్ధి, ఉద్యోగ అవకాశాలు పెంపొందించడం, సరసమయిన ధరలకు ఆహారధాన్యాలు అందించడం చేపట్టే కార్యక్రమాలలో ఉన్నాయని ముఖ్యమంత్రి చెప్పారు.

పరిపాలనా దక్షత పెరగాలని, ప్రజలకు సంతృప్తి కలిగించే ఫలితాలను అధికారయంత్రాగం అందించాలని ఆయన అన్నారు.

ఫైనల్స్ అవకాశాన్ని కోల్పోయిన భారత్

హామిల్టన్, మార్చి 8:
ఆస్ట్రేలియా ఓపెనర్ జి. మార్ష్ 86 పరుగులు చేయటంతో భారత్ పై ఏడు వికెట్ల తేడాతో విజయాన్ని సాధించింది.

సెడాన్ పార్క్‌లో గురువారం జరిగిన బోర్డర్స్ సిరీస్ ఒక్కరోజు పోటీలో భారత్ మొదట 211 పరుగులు చేసింది. ఆస్ట్రేలియా దానికి జవాబుగా 48 ఓవర్లలోనే 212 పరుగులు చేసి గెలుపొందింది. ఆస్ట్రేలియా ఈ విజయంతో ఫైనల్స్‌లో ప్రవేశించగా భారత్‌కు ఫైనల్స్ ఆడే అవకాశాలు కరువయ్యాయి.

మార్చ్ ఈ పోటీలో ఆస్ట్రేలియాకు విజయం సాధించుటమేకాక ఒకరోజు పోటీలో 3 వేల పరుగులనుకూడా పూర్తి చేశాడు.

స్కోరువివరాలు

భారత్ ఇన్నింగ్స్
రామన్(కా) హీలీ బా) టేలర్ 58, ప్రభాకర్ (కా) టేలర్ (బా) హ్యూస్ 7, మంజ్రేకర్ (రనౌట్) 33, అజారుద్దీన్ (ఎల్.బి.డబ్ల్యు.), హ్యూస్ 37, చంద్రశేఖర్ (కా) బోర్డర్ (బా) టేలర్ 3, జి. సింగ్ (ఎల్.బి.డబ్ల్యు) టేలర్ 4, కపిల్ నాచాట్ 48, అజయ్ శర్మ (కా) కాంప్‌బెల్ (బా) హ్యూస్ 7, కిరణ్ మోరె (రనౌట్) 1, వాసన్ నాచాట్ 8, ఎక్స్‌ట్రాలు 5, మొత్తం 50 ఓవర్లలో 8 వికెట్లకు 211 పరుగులు.

భూముల కేటాయింపు : ఆదాయపరిమితి పెంపు

(1వ పేజీ తరువాయి)

వేశం ఏకగ్రీవంగా సిఫార్సు చేసిందని అన్నారు. విలేజ్ అసిస్టెంట్ల సంఖ్యను 10 వేలకు పెంచి వారికి 600 రూపాయల గౌరవ వేతనం ఇవ్వాలని నిర్ణీత మార్గదర్శిక సూత్రాల ప్రకారం, ఎస్.ఎస్.సి. ఉత్తీర్ణత ఉన్నవారికి ఎంపిక చేయాలని వీరికి వయోపరిమితి 58 సంవత్సరాలు విధించాలని సమావేశం భావించింది.

ఒక్కో విలేజ్ అసిస్టెంట్‌కు ఉన్న భారాన్ని దృష్టిలో పుంచుకొని ఎన్ని గ్రామాల బాధ్యతను అప్పగించాలనేది నిర్ణయించాలని ఆరునెలలపాటు ముమ్మర శిక్షణ ఇచ్చి గ్రామ రెవెన్యూ అధికారిగా నియమించాలని సూచించింది. అయితే విలేజ్ అసిస్టెంట్ బాధ్యతను కేవలం రెవెన్యూకే కాక గ్రామ అభివృద్ధి కార్యక్రమాలన్నింటికి పరిమితం చేయాలని ఆయన పేరును గ్రామాభివృద్ధి అధికారిగా పిలవాలని, ప్లీనరీ సమావేశం సూచించిందని మంత్రులు తెలిపారు.

విలేజ్ అసిస్టెంట్లను వారి స్వంతగ్రామాలలోనే నియమించాలనికూడా సిఫార్సుచేసారని వారు చెప్పారు.

మండలాలను డివ్యూటీ తహసీల్దార్ల అధ్వర్యంలో కొనసాగిస్తూనే తహసీల్దార్ల పర్యవేక్షణలోకి తెచ్చే విధంగా వర్గీకరించాలని, మండలాధికారులకు రెవిన్యూ డివిజన్ అధికారులకు మధ్య ఏర్పాటు చేసే ఈ తహసీల్దార్ల వ్యవస్థవల్ల ఎటువంటి అదనపు వ్యయం ఉండదని సమావేశం సూచించింది.

రెవిన్యూ డివిజనల్ స్థాయిలో డివిజనల్ అధికారి తన డివిజనల్ స్థాయిలో అన్ని అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాన సమన్వయకర్తగా ఉండాలని తనపరిధిలోని మండల కార్యాలయాలను ఆయన తనిఖీ చేస్తుండాలని సూచించారు. మండల ప్రజాపరిషత్‌ల, జిల్లా అభివృద్ధి మండలాలను పటిష్టంచేసే విషయంలో ఒక ఉన్నతాధికార సంఘాన్ని నియమించాలని, జిల్లాపరిషత్ స్టాండింగ్ కమిటీలకు కలెక్టర్లను అధ్యక్షులుగా చేసేందుకు సంబంధించిన చట్టాలను మార్చాలని సిఫార్సు చేశారు.

జిల్లా అభివృద్ధి సంక్షేమ మండలాలను రద్దుచేసి జిల్లా అభివృద్ధి కమిటీలను ఏర్పాటుచేయాలని సూచించారని ఈ కమిటీలకు కేవలం సమీక్ష అధికారాలు ఇచ్చి పథకాలు మంజూరుచేసే అధికారాలను మాత్రం తిరిగి జిల్లా పరిషత్తుకు అప్పగించాలని సమావేశం సూచించిందని శ్రీ సమరసింహారెడ్డి, శ్రీ చెంగారెడ్డి వివరణనిస్తూ చెప్పారు.

పంచాయత్‌రాజ్ సంస్థల పరిధిని, రెవిన్యూ సంస్థల పరిధిని ఒకే పరిధిలోనికి తేవాలని కూడా కలెక్టరు సిఫార్సు చేశారు.

భూసంస్కరణలకు సంబంధించి న్యాయస్థానాలలోవున్న కేసులను వేగిరపరిచేందుకు వీలుగా అప్పీల్ల దాఖలులో జాప్యాన్ని అరికట్టేందుకు ప్రభుత్వ న్యాయవాదుల వ్యవస్థను పటిష్టం చేయాలని, భూమి లేని పేదలకు మిగులు భూమిని పంచేందుకు ప్రత్యేక ఉద్యమం ప్రారంభించాలని సూచించారు. పట్టణ భూములకు మినహాయింపు ఇచ్చేందుకు ఉద్దేశించిన 733 నంబరు ఉత్తర్వును తిరిగి పరిశీలించాలని, మినహాయింపు కోరుతున్న వరకు నిర్ణీత భాగం భూమిని స్వాధీనంచేసిన తర్వాతనే దరఖాస్తును ఆమోదించాలని సిఫార్సు చేశారు.

పెండింగ్ లోవున్న మినహాయింపు దరఖాస్తులను పరిశీలించేందుకు ప్రత్యేక అప్పిలేట్ ట్రిబ్యునల్‌ను ఏర్పాటుచేయాలని ప్రభుత్వానికి స్వాధీనంచేసిన భూమి రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.

గిరిజనుల భూమికి రక్షణ

గిరిజన ప్రాంతాలలోవారి భూమి హక్కుకుగాని, టైటిల్‌కుగాని భంగం కలిగించే ఏ చర్యలు తీసుకోరాదని గిరిజనేతరులు వారి భూమి కొనకుండా నిషేధిస్తున్న చట్టాన్ని ఖచ్చితంగా అమలుచేయాలని కోరారు. కొన్ని కేటగిరిల భూముల స్వాధీనంపైవున్న నిషేదం ఉత్తర్వులను తొలగించాలని భూమి పంపిణీపైవున్న ఆదాయం పరిమితిని 6 వేల నుంచి 12 వేలకు పెంచాలని కోరారు. పట్టాదారుల పాస్‌బుక్కుల పంపిణీ కార్యక్రమాన్ని త్వరలో చేపట్టాలని ఇందుకోసం ముద్రణ కార్యక్రమాన్ని వేగిరపరచాలని సూచించారు.

పాస్‌బుక్కుల పంపిణీలో జాప్యం గురించి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ వాటిలో ఒకపార్టీకి అనుకూలించే నినాదాలు ఉన్నందువల్ల వాటిని తొలగించి ముద్రణ చేస్తున్నారని శ్రీ సమరసింహారెడ్డి తెలిపారు. 2 రూపాయల కిలో బియ్యం అన్న పథకమని, జనతాపార్టీలు అన్న దానం వాటిలో ముద్రించారని ఆయన చెప్పారు.

భూమి రికార్డులను కంప్యూటరైజేషన్‌చేసే కార్యక్రమాన్ని కూడా శీఘ్రతరం చేయాలని సూచించారని ఆయన చెప్పారు.

తిరిగి అభ్యుదయ పాఠశాలలు

అక్షరాస్యత కార్యక్రమం అమలులో స్వచ్ఛందసంస్థలకు ప్రమేయం కలిపించాలని అభ్యుదయ పాఠశాలలను తిరిగి ప్రారంభించాలని, స్థానికసంస్థల పాఠశాలకు తాత్కాలిక గ్రాంట్లు ఇవ్వాలని సమావేశం సూచించింది.

బోగస్ కార్డుల ఏరివేత

రెండు రూపాయల కిలో బియ్యం పథకంనుంచి బోగస్ కార్డులను, అనర్హులైనవారిని ఏరివేసేందుకు కలెక్టర్లు అన్ని చర్యలు తీసుకోవాలని తరచు చౌకదుకాణాలను తనిఖీ చేస్తుండాలని సిఫార్సు చేశారు.

ఈ పథకంకింద కేంద్రం ఇచ్చే బియ్యం ధర పెరిగినప్పటికి, రాష్ట్రం ధర మాత్రం పెరగలేదని అందువల్ల బోగస్ కార్డులను ఏరివేసి కార్డులతోపాటు కూపన్లను కూడా ఇచ్చే విధాన్ని ప్రవేశపెట్టాలని సూచించారు. బియ్యం, గోదుమలను ఒకటి నాలుగు నిష్పత్తిలో ఇవ్వాలని సూచించారు. చౌకదుకాణాల జాబితాను ఏప్రిల్ 15వ తేది వరకు భర్తీ చేయాలన్ని అవసరమైన చోట వెంటనే కలెక్టర్లు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని సమావేసం కోరింది.

హరిజనులకు భూమి పంపకరణను శీఘ్రంగా చేయాలని విద్యార్థులకు కొత్త స్కాలర్‌షిప్పులకోసం విద్యాసంస్థలనుంచి సాంఘీకసంక్షేమశాఖ సహాయ అధికారులు దరఖాస్తులు తీసుకోవాలని పాత దరఖాస్తులకు సంబంధించి గత సంవత్సరం ప్రాతిపదికగా మంజూరు చేయాలని సిఫార్సు చేశారు.

గ్రామీణ అభివృద్ధి ఆస్తుల తనిఖీ

గ్రామీణాభివృద్ధి కార్యక్రమం క్రింద ఏర్పాటుచేసిన ఆస్తులను కలెక్టర్లు తనిఖీ చేయాలని ఆయకట్టు అభివృద్ధి కార్యక్రమంలో కూడా కలెక్టర్లు చురుకుగా పాల్గొనాలని సూచించారు. డిస్ట్రిబ్యూటరల నిర్మాణ ఆయకట్టును స్థిరీకరించాలని కాల్వ చివరి ప్రాంతాలకు నీటికోసం ఎత్తిపోతల పథకాలను చేపట్టాలని కోరారు. చిన్నతరహా నీటివనరుల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

ఆయా జిల్లాలలో నెలకొనివున్న పరిస్థితుల ఆధారంగా స్వయం ఉపాధి పథకాలను ఎంపికి చేయడానికి కలెక్టర్లకు స్వేచ్ఛ ఇవ్వాలని ఇందుకోసం సంస్థాగత సహాయాన్ని బాగా సేకరించాలని సూచించారు. స్వయం ఉపాదిపథకాలకోసం జిల్లాస్థాయిలో సంఘాలను ఏర్పాటు చేయాలని కోరారు.

స్లీనర్ సమావేశంలో సిఫార్సులపై చర్చ జరిగే సమయంలో ఆయా గ్రూపుల్లో ఉన్న సీనియర్ అధికారులు జోక్యం చేసుకొని తమ అభిప్రాయాలను తెలిపేందుకు అవకాశం అభించిందని మంత్రులు తెలిపారు. భూమి శిస్తు కమిషనర్, ఆర్థికశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి, విద్యుత్‌బోర్డు అధ్యక్షుడు జోక్యం చేసుకొని తమ అభిప్రాయాలను ప్రకటించారని వారు అన్నారు.

సమావేశం సాఫీగా కొనసాగి క్రమశిక్షణతో నిర్మాణాత్మకమైన ధోరణితో ఆయా సిఫార్సులను చేయడంపట్ల వారు హర్షం ప్రకటించారు.

దివాళాకోరుతనం అమెరికావిదేశీవిధానం

వాషింగ్టన్, మార్చి 8:
రష్యన్ సైన్యాలను అఫ్ఘనిస్తాన్ నుంచి ఉపసంహరించకుండా గెరిల్లాలకు అమెరికా ద్రవ్య సహాయం కొనసాగించడాన్ని అమెరికా కాంగ్రెస్‌లో నిశితంగా విమర్శించారు. ఆ ప్రాంతంలో అమెరికా కీలక ప్రయోజనాలను గురించి పునఃపరిశీలన చేయాలని పలువురు గట్టిగా కోరారు.

ఉభయసభల సమిష్టి సంఘ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ శ్రీ స్టీఫెన్ సోలార్జ్ ఆఫ్ఘన్ పార్లమెంటు ప్రజల అవసరాలను తీర్చలేని స్థితిలో అది అమెరికా విదేశాంగ విధానపు 'దివాళాకోరు తనం'గా భావించాలని వ్యాఖ్యానించారు. ఉప విదేశాంగమంత్రి శ్రీ జాన్ కెల్లీ మాట్లాడుతూ 'హూరా'(పార్లమెంటు) సమావేశం తన ప్రాతిపదికను విస్తృతపరచుకోగలదని ఆ విధంగా ఒక రాజకీయ పరిష్కారానికై వత్తిడి తీసుకురాగలదని వివరించారు.

ఆఫ్ఘన్‌స్తాన్‌లో ఏటా 40 కోట్ల డాలర్ల ఖర్చుకు బలమైన కారణాలను చూపలేకపోయారని శ్రీ కెల్లీని విమర్శించారు. ఒక విధాననిర్ణీత దానికి హేతుబద్ధమైన కారణాలను వివరించలేక పోయినవారు అది అమెరికా విధానానికే విచారకరమయిన దినంగా భావించవలసివస్తుందని శ్రీ సోలార్జ్ స్పష్టం చేశారు. అలాంటి అంశాలపై చర్చకు రహస్య సమావేశం జరగాలని సినియర్ విదేశాంగశాఖాధికారి సూచించారు.

సోవియట్ మధ్యఆసియా విముక్తికి ఆఫ్ఘన్ సనాతనవాదులు ఉపయోగపడతారని పాకిస్తాన్‌కు చెందిన జనరల్ బేగ్ చేసిన వ్యాఖ్య గురించి శ్రీ సోలార్జ్ ప్రస్తావించగా శ్రీ కెల్లీ తమకానంతి తెలియదన్నారు. అయితే ఈ విషయం పరిశీలిస్తామని, ఏమయినా సోవియట్ సరిహద్దుల మీదుగా గొడవలు రేగడం తమకు నచ్చదని శ్రీ కెల్లీ అన్నారు.

డెమొక్రెటిక్ పార్టీ ప్రతినిధి శ్రీ హోల్జన్ అమెరికా సైనికసహాయాన్ని గెరిల్లాలకు పంపిణీ చేసిన వారెవరని ప్రశ్నించారు. అసలు వారికి ఆ అర్హత ఎక్కడిదని అడిగారు.

అమెరికా విదేశాంగశాఖ అధికారి ఒకరు ముజహిదీన్‌లతో సంబంధం పెట్టుకొని సమావారం చేరవేస్తున్న వార్తలలో నిజం లేదని కెల్లీ అన్నారు.

అమెరికా సహాయం పొందినవారు అఫ్ఘన్‌స్తాన్‌లో మాదకద్రవ్యాలు అక్రమవ్యాపారం సాగిస్తున్న సంగతికూడా తెలియదని శ్రీ కెల్లీ చెప్పారు. అయితే సహాయం ఉపయోగించుకోవడంలో అవినీతి పేరుకుపోయిందని వార్తలు వెలువడ్డమాట నిజమన్నారు.

దశతిరిగినభూటాన్

చుకా(భూటాన్), మార్చి 8:
దేశంలోని జల విద్యుచ్ఛక్తిని ఇతర దేశాలకు సరఫరా చేయటం ద్వారా భూటాన్ పర్వతమాన దేశాలలోని అతి పెద్ద ధనిక దేశంగా రూపుదిద్దుకునే అవకాశాలు ఉన్నాయి.

భూటాన్‌లోని చుకా జల విద్యుచ్ఛక్తి ప్రాజెక్ట్ నుంచి ఉత్పత్తయ్యే విద్యుచ్ఛక్తిని భారత దేశానికి ఎగుమతి చేయటం ద్వారానే భూటాన్ ఇప్పటి వరకు 109 కోట్ల రూపాయలను సంపాదించింది.

ఈ ప్రాజెక్ట్‌ను సందర్శించానికి వచ్చిన భారత విలేకరులతో మాట్లాడుతూ చుక్కా ప్రాజెక్ట్ జనరల్ మేనేజర్ జి.ఎస్. రావ్ భూటాన్‌లో జలవిద్యుచ్ఛక్తి డిమాండ్ తక్కువగా ఉందని అన్నారు. ఇందువల్ల వీళ్లి నంతవరకూ జలవిద్యుచ్ఛక్తిని భారత దేశానికి ఎగుమతి చేసి భూటాన్ లాభాలు ఆర్జించవచ్చని తెలిపారు.

చుకా జలవిద్యుచ్ఛక్తి ప్రాజెక్ట్ ప్రారంభోత్సవానికి 1988, అక్టోబర్ 21న భారత రాష్ట్రపతి ఆర్. వెంకటరామన్ హాజరయ్యారు. ఈ ప్రాంతంలో జల విద్యుచ్ఛక్తి ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల వాతావరణ కాలుష్యంకాని, వాతావరణ సమతుల్యానికి భంగం కాని కలగవు.

ఈ ప్రాజెక్ట్‌కు భారత దేశం 60 శాతాన్ని ఆర్థిక సహాయంగా మిగతా 40 శాతాన్ని రుణంగా అందించింది. ఈ 40 శాతం రుణాన్ని భూటాన్ జల విద్యుచ్ఛక్తి సరఫరా ద్వారా భారత దేశానికి చెల్లిస్తుంది.

1986, సెప్టెంబర్ నుంచి ఇప్పటివరకు ఈ ప్రాజెక్ట్‌నుంచి ఉత్పత్తి అయిన 4416 యూనిట్లలో 4051 యూనిట్లను భూటాన్, భారత్ కు ఎగుమతి చేసింది.

ఈ ప్రాజెక్ట్‌కున్న 19 మీటర్ల ఎత్తైన రేడియల్ ద్వారం ఆసియాలోనే అతి పెద్దది. ఈ ప్రాజెక్టు కున్న మరో విశేషం కొండప్రాంతాల్లో ఉండే ఈ ప్రాజెక్ట్ పైనుంచి చూస్తే మాత్రం కంటికే కనిపించదు ఈ ప్రాజెక్ట్‌లో ఉపయోగించిన పరికరాలన్ని దాదాపు భారత దేశంలో తయారు చేసినవే.

పత్రికలపై పోరుకు పత్రికే ఆయుధంగా...

చండీగఢ్, మార్చి 8:
రెండు నెలల క్రితం రెండు లక్షల మంది రైతుల పాట్లుగొట్టి 28 వేల ఎకరాల స్థలంలో 'డిస్నీలాండ్' నిర్మించతలపెట్టిన హర్యానా ముఖ్యమంత్రి శ్రీ ఓంప్రకాష్ చౌతాలాను ప్రజల పత్రికలూ దుమ్మెత్తిపోశారు.

నిన్నగాక మొన్న మెహం శాసనసభ మధ్యంతర ఎన్నికల్లో ఎంత యత్నించినా, తన అభీష్టం నెరవేరకపోగా పత్రికలు చౌతాలాగారి అప్రతిష్ఠను మరింత పెంచాయి.

ఇలా అడుగడుగుకూ అడ్డుపడుతున్న పత్రికలనుచూసి, కోపోద్రిక్తులయిన హర్యానా ముఖ్యమంత్రి వర్యులు శ్రీ ఓం ప్రకాష్ చౌతాలా స్వయంగా ఒక దినపత్రికను ప్రారంభిస్తానని ప్రకటించారు. ఆయన ఈ మేరకు బుధవారం ఓ ప్రతిజ్ఞ కూడా చేశారు.

మెహం కథకు సంబం

ఉయ్యూరులో పోలీసు బీభత్సం

విజయవాడ, మార్చి 8: (నవవార్త): సోమవారం రాత్రి ఉయ్యూరులో తెలుగుదేశం- కాంగ్రెస్ వర్గాలకు చెందినవారి మధ్య చెలరేగిన గొడవలో అమాంతం ఇరువర్గాల నుంచి జరగకుండా పోలీసులు తీసుకొన్న చర్య సమంజసమే అయినప్పటికీ, వారు జరిపిన మితిమీరిన బీభత్సం ప్రజల్లో ఆందోళనకు దారి తీసింది. సోమవారం రాత్రి చెలరేగిన ఘర్షణలో ట్రైనీ ఎస్.ఐ. గోదావరి జిల్లా నివాసం పాఠకులకు తెలుసు.

అయితే ఆ తరువాత పోలీసులు ప్రవర్తించిన తీరు విపరీతమనిపిస్తోంది. రాత్రి 10గంటలకు కరెంటు పోయిన సమయంలో దాదాపు 50మంది పోలీసులు మసీదు సెంటర్‌లోని 5వీధుల్లో ఇళ్లల్లో ప్రవేశించి బీభత్సం సృష్టించారని బాధితులు చెబుతున్నారు.

ఇన్‌స్పెక్టర్లూ, కానిస్టేబుల్స్ లారీలు, టార్చిలైట్లు తీసుకొని వరసగా ప్రతి ఇంటికీ వెళ్ళి గేట్లు విరగ్గొట్టుకుంటూ, నిద్రకొని ఉన్నవారిని సైతం లేపి, విపరీతంగా కొట్టి హింసించారని వారు చెప్తున్నారు.

పోలీసులు విజృంభించిన ఈ సంఘటనలో రిటైర్డ్ కానిస్టేబుల్ శ్రీ అబ్దుల్ ఘఫార్ (70) అనే వ్యక్తికి తలపై బలమైన గాయాలు కూడా తగిలాయి. శ్రీ గఫార్ కథనం ప్రకారం, వచ్చిన వ్యక్తుల్లో కానిస్టేబుల్స్, ఎస్. ఐ.లు కూడా ఉన్నారని కొందరి హెల్మెట్లపై ఉన్న స్టార్స్‌ను బట్టి చీకట్లో కూడా గుర్తుపట్టానని వారు వచ్చి రావడంతోనే గేటును తన్ని, విరగ్గొట్టి ఇంట్లో ప్రవేశించి పడుకొనిఉన్న తనను లేపారని, అలాగే ఇంకొందరు ఆడవాళ్ళనుకూడా దుప్పట్లు లాగివేసి మూశారని, తమ రిటైర్డ్ కానిస్టేబుల్ నవీ, తమ పిల్లలు ఎలాంటి గొడవలకు పోరని చెప్పినప్పటికీ లారీతో బలంగా రెండు దెబ్బలు వేశారని, అసభ్య పదజాలంతో తిట్టారని చెప్పి తలపై ఉన్న గాయాల్ని చూపాడు.

పోలీసుల్లో కొందరు తాగి కూడా ఉన్నారని అతడు చెప్పాడు. ఇదే విషయం ఇతర వీధిలోని ఆడవాళ్ళు కూడా తమను మంచాలమీదనుంచి లాగి వేసినపుడు వాసన వచ్చిందని చెప్పారు.

ఇళ్ళల్లో ప్రవేశించిన పోలీసులు ఆడ, మగా విచక్షణ లేకుండా దుప్పట్లు లాగి చూసి మగవాళ్ళయితే లాఠీలతో కొట్టడం ప్రారంభించారని వారు చెప్పారు. అవేం గలాటా ఎక్కడో బజార్లో జరిగితే ఎలాంటి సంబంధం లేనివాళ్ళను హింసించడం విడ్డూరంగా ఉందని, అసలు తమ అనుమతి లేకుండా ఇళ్ళల్లో ప్రవేశించి ముస్లిం స్త్రీలున్న అలోచనకూడా లేకుండా తిడుతూ పడుకున్నదంగా ఉన్నాయి.

ఏమైనా సంఘటనలకు సంబంధం లేని బీభత్సాన్ని సృష్టించినందుకు పోలీసులు అందరూ అసంతృప్తికి వ్యక్తం చేస్తున్నారు. ఈ సంఘటనకు విరసన వాళ్ళను దుప్పట్లు లాగడం అసహ్యంగా ఉందని స్త్రీలు వాపోతున్నారు. పోలీసులు చేసిన ఈ సంఘటనల్లో దాదాపు 10మంది గాయపడ్డారని వారు చెప్పారు.

గాయపడిన ఓలేటి హనుమంతరావు (22) విజయవాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

ఉయ్యూరులో పోలీసుందాడిగురించి 'నవ్రతిక'కు వివరిస్తున్న ముస్లింమహిళలు.

ఈ విధమైనటువంటి హింస ఇటీవలి కాలంలో ఎక్కడా వినలేదని, అప్పుడెప్పుడో 'నై ఆంధ్రా' ఉద్యమ కాలంలో జరిగిందని, ఆ సంఘటన మళ్ళీ గుర్తు చేశారని ఒక ముస్లిం వృద్ధుడు ఆవేదన వ్యక్తం చేశాడు.

ప్రతి ఇంటిలో ఉన్న కుర్రాళ్ళను పోలీసులు. కొట్టిన లారీదెబ్బలు యథాతథంగా కనిపిస్తున్నాయి. ఈ ఘర్షణలో ఎంత మంది గాయపడింది తెలియలేదు.

ఉయ్యూరు విధ్వంసంలో దగ్ధమైన కారు.

నడేసిన ఓలేటి హనుమంతరావు అనే వ్యక్తి ప్రమాదకరంగా ఉందని డాక్టర్లు తెలిపారు.

విజయ్‌పబ్లిక్ స్కూలు విద్యార్థులప్రతిభాప్రదర్శన

హైదరాబాద్, మార్చి 8: కూకట్‌పల్లి క్రాస్‌రోడ్స్‌లోని విజయ్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ప్రథమ ప్రతిభాప్రదర్శనకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆంధ్రభూమి సచిత్రవారపత్రిక ఎడిటర్ శ్రీ పి.కనకాంబరరాజు స్కూల్ విద్యార్థుల టాలెంట్స్‌ని ప్రశంసించారు. పాఠశాల కార్యదర్శిని శ్రీమతి అమృతలత సభకు అధ్యక్షత వహించారు. స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి విజయభారతి పాఠశాల నివేదిక చదివారు.

విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, యోగాసనాలు, కరాటే ప్రేక్షకులను ఎంతగానో ఆకర్షించాయి. సమకాలీన సమస్యలకు అద్దంపట్టిన బంద్ నృత్యరూపకం, నెమలినాగిని నృత్యం, ఎల్ కేజీ-యూకేజీ విద్యార్థులు డాన్స్‌లు, నాటికలు ప్రేక్షకుల్ని ముగ్ధుల్ని చేశాయి.

మంత్రి చెంగారెడ్డికి ఉపాధ్యాయపరిషత్ వినతిపత్రం

జి.ఒ నంబర్ 273 ననుసరించి పంచాయతీరాజ్ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు తమ స్వంత మండలాలలో పనిచేయరాదనే నిబంధనను తొలగించవలసినదిగా పంచాయతీరాజ్ శాఖామంత్రి శ్రీ ఆర్.చెంగారెడ్డిని రాష్ట్ర జాతీయ ఉపాధ్యాయపరిషత్ గౌరవ సలహాదారు భుజంగరావు, అధ్యక్షులు శ్రీ ఎం.వి. ఆర్.శాస్త్రి, ప్రధానకార్యదర్శి శ్రీ ఆర్. ఆంజనేయులు కలసికొని ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. మంత్రి సానుభూతితో పరిశీలించి తగుఉత్తర్వులు జారీ చేయిస్తామని తెలిపియున్నారు.

లలితకళాసమితి వార్షికోత్సవాలు

ఆంధ్ర లలితకళాసమితి, దక్షిణమధ్య రైల్వే సికింద్రాబాద్ 23వ వార్షికోత్సవములు 6 రోజులపాటు సికింద్రాబాద్ రైల్వేకళారంగ్‌లో 18 నుండి 23 వరకు జరుగుతాయి. ఈ ఉత్సవములలో సినీ నటి శ్రీమతి వాణిశ్రీ, జ్ఞానపీఠ అవార్డుగ్రహీత సి.నారాయణరెడ్డిల సన్మానం తోబాటు, వెంపటి చినసత్యం ఆధ్వర్యంలో కూచిపూడి ఆర్ట్స్ మద్రాస్ వారిచే "వండాలిక" నృత్యనాటిక కార్యక్రమములు రాత్రిస్థాయి నాటకనాటిక పోటీలు వుంటాయి.19న టి.వి. అవార్డు ప్రదానం జరుగుతుంది.

ద.మ.రైల్వే కేటరింగ్ కంట్రాక్టర్లసంఘం

దక్షిణమధ్యరైల్వేకేటరింగ్ కంట్రాక్టర్ల సంఘం, హైదరాబాద్ కార్యవర్గం:

గౌరవ అధ్యక్షుడు:ఎం.అప్పలస్వామి, అధ్యక్షుడు:కె.నూకరాజు, ఉపాధ్యక్షుడు: జి.పి.దినేష్‌కుమార్, కార్యదర్శి:పి.కృష్ణమూర్తి, సంయుక్త కార్యదర్శి:జి.ఎస్.కె. అగర్వాల్, కోశాధికారి:శ్రీమతి టి.సుమాలిని.

పాతబస్తీ యువజనోత్సవంలో ప్రసంగిస్తున్న మంత్రి శ్రీమతి గీతారెడ్డి, వేదికపై శ్రీ అక్కినేని నాగేశ్వరరావు, మేయర్ శ్రీ జుల్ఫికర్ అలీ కూడా వున్నారు

'92 తదుపరికూడా భారత్‌తో ఇ.సి.సహకారం : గుజ్రాల్ విజ్ఞప్తి

బ్రస్సెల్స్, మార్చి 8: 1992 ఆఖరుకు సంఘటితం అయిన తదుపరి కూడా, భారత్‌తో ఐరోపా సమాజం-ఇ.సి. తన సంబంధాలలో నూతన పద్ధతులను నెరవతో అనుసరించే నైతికతని కొనసాగించాలని, ఐరోపా సమాజానికి భారత్, మంగళవారం నాడు విజ్ఞప్తి చేసింది.

ఐరోపా సమాజం అంతరంగిక "సింగిల్" మార్కెట్ ఏర్పాటు, కొత్త నవాలను ప్రత్యక్షం చేసిందనీ, ఉభయ పక్షాలూ, పరస్పర ప్రయోజనకరం లాభకరం అయిన కొత్త సంస్థలను ఏర్పాటు చేసుకునే విషయం ఆలోచించటం అవశ్యకం అనీ ఇక్కడ ఇ.సి. లేదా ఐరోపా సమాజపు ప్రధాన కార్యాలయంలో భారత్-ఇ.సి. రాజకీయ సమాలోచనల వార్షిక సమావేశంలో మాట్లాడుతూ భారత్ విదేశాంగ మంత్రి శ్రీ ఇంద్రకుమార్ గుజ్రాల్ పేర్కొన్నారు.

భారత్, ఇ.సి.ల మధ్య సహకారం ఫలితంగా భారత్ అభివృద్ధికి, నూతన పరిమాణం చేకూరిందని శ్రీ గుజ్రాల్ పేర్కొన్నారు. భారత్ ఇ.సి. సహకారాన్ని పటిష్టపరచడానికి నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందించగలదని విదేశాంగ మంత్రి ఐరోపా సమాజానికి హామీ ఇచ్చారు.

ఇ.సి. ప్రస్తుత అధ్యక్ష స్థానంలోని నెదర్లాండ్స్ దేశం, కడచిన డచ్ అధ్యక్షత వహించిన నెదర్లాండ్స్ తదుపరి అధ్యక్ష స్థానంలోకి వచ్చేదేశం, యీ మూడూ ఏటా జరిపే, "త్రయికా" రాజకీయ సమాలోచనలు పరిధిలో, యీ సంభాషణలు సాగుతున్నవి. సంభాషణలు రెండు రోజులు జరుగుతున్నవి. ఐరోపా సమాజం యిటువంటి ప్రత్యేక ఏర్పాటును కలిగివున్న కొద్ది దేశాలలో భారత్ ఒకటి. చర్చలు ఎల్లప్పుడు, విదేశాంగమంత్రుల స్థాయిలోనే జరుగుతూ ఉన్నవి.

మంగళవారంసమావేశానికి ఐర్లాండ్ విదేశాంగమంత్రి శ్రీ జెరార్డ్ కాలిన్స్ అధ్యక్షత వహించారు. ఫ్రాన్స్ విదేశాంగ ఉప మంత్రి అయిన శ్రీమతి ఎడ్విన్ ఏవిన్, కడచిన అధ్యక్ష పక్షదేశానికి సమాజానికి ఇటలీ రాయబారి శ్రీ ప్రెదరికోడీ రాబల్లో, భవిష్యత్ అధ్యక్షత స్థానంలోని సభ్యదేశానికి ప్రాతినిధ్యం వహించారు.

భారత్ ప్రతినిధివర్గంలో విదేశాంగ కార్యదర్శి శ్రీ మూలికాద్ దూబే, ఇ.సి.కి భారత్ రాయబారి శ్రీ జి.వి. రామకృష్ణ, విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖలో సంయుక్త కార్యదర్శి శ్రీ కె.వి. రాజన్ వున్నారు.

భారత్-ఇ.సి. సంబంధాలలోని అన్ని అంశాలూ, చర్చలలో చోటు చేసుకొంటాయనీ ప్రస్తావించబడతాయనీ, దక్షిణ ఆఫ్రికా, దక్షిణ ఆసియా కాంబోడియాలాంటి ప్రధాన రాజకీయ, ఆర్థిక సమస్యలు కూడా చర్చకు రాగలవనీ శ్రీ గుజ్రాల్ పేర్కొన్నారు.

తూర్పు యూరప్‌లో ప్రస్తుత మార్పులు చాలా ప్రోత్సాహకరంగా ఉన్నాయనీ, ప్రజాస్వామిక వ్యవస్థకు, ప్రజాస్వామ్య పద్ధతికి ప్రత్యామ్నాయం లేదనీ అవి విరూపించినవనీ శ్రీ గుజ్రాల్ పేర్కొన్నారు.

సంపన్న దేశాలకు పేద, వర్ధమాన దేశాలకూ, మధ్య, (ఉత్తర-దక్షిణ) చర్చలు వెనుకబడినవనీ, ఆ చర్చలకు ప్రాముఖ్యం ఇవ్వాలనీ, ఐరోపా సమాజానికి శ్రీ గుజ్రాల్ విజ్ఞప్తి చేశారు.

వారంరోజులు ప్రధానిదర్శనం బంద్

న్యూఢిల్లీ, మార్చి 8: ప్రధానమంత్రి శ్రీ వి.పి.సింగ్‌ని వారం రోజులపాటు ప్రజలు కలుసుకునే అవకాశం లేదు. ఇంతకుముందు ప్రతి రోజు మధ్యాహ్నం మూడున్నర నుంచి సాయంత్రం ఆరున్నర గంటల వరకూ ప్రధానమంత్రిని ఆయన నివాసంలో ప్రజలు ప్రత్యేక్షంగా కలుసుకుని తమ సమస్యల్ని విన్నవించుకునే అవకాశం కల్పించారు.

వచ్చే పార్లమెంటు సమావేశాల్లో ప్రతిపాదించబోయే బడ్జెట్‌లతో ఆయన తీరికలేకుండా వుండటం, ఈ మధ్య జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో పార్టీ అధ్యక్షుని హోదాలో విస్తృతంగా ప్రచారం చేసినందువలన కూడా ప్రధానమంత్రి నిర్వర్తించాల్సిన ఎన్నో పనులు పేరుకుపోవడంతో శ్రీ వి.పి.సింగ్ ప్రజల్ని కలుసుకునే కార్యక్రమాన్ని ఒక వారం రోజులపాటు రద్దు చేశారు.

ప్రధానమంత్రి సలహామీద ఇతర కేంద్ర మంత్రులు క్రమం తప్పకుండా ఈ సమావేశాలు నిర్వహిస్తున్నారు. సాధారణ ప్రజానీకం తమ సమస్యల్ని అవసరాల్ని నేరుగా కేంద్రమంత్రులతో సంప్రతించవచ్చు.

'బిజూ' అభ్యోనానికి సి. పి. ఎం. 'నో'

భువనేశ్వర్, మార్చి 8: మంత్రివర్గంలో చేరవలసిందిగా జనతాదళ్ చేసిన అభ్యోనాన్ని తమ పార్టీ తిరస్కరించినట్లు సి. పి. ఎం. ఒరిస్సా శాఖ కార్యదర్శి శ్రీ త్రివాజీ సత్పాయక్ తెలియజేశారు.

147 మంది సభ్యులు గల శాసనసభలో 123 మంది జనతాదళ్ సభ్యులు ఉన్నప్పటికీ మంత్రివర్గంలో చేరవలసిం దిగా శ్రీ బిజూపట్నాయక్ సి.పి.ఎం.ను కోరుతూగా అభ్యోనించారు.

మోటార్లదొంగలు అరెస్ట్

మిర్యాలగూడ, మార్చి 8: నల్లగొండ జిల్లా హుజూర్‌నగర్, కోదాడ, మునగాల, సూర్యాపేటలోనే కాక ఖమ్మం జిల్లా ముదికొండ, నేలకొండపల్లి తదితర ప్రాంతాలలో కరెంటు మోటార్లను దొంగలిస్తూ తప్పించుకొని తిరుగుతున్న దొంగలముఠాను కోదాడ పట్టణంలో పట్టుకున్నట్లు హుజూర్‌నగర్ సి.ఐ శ్రీ వి.రాములు తెలిపారు. ఈ దుండగులు కోదాడ పట్టణంలో ఒక గదిని అద్దెకు తీసుకొని వుంటూ పాత ఇనుము కొంటాం అని వీధులలో తురుగుతూ రాత్రివేళల్లో ఒక కిరాయి జీపులో కరెంటు మోటార్లను దొంగలించేవారని, ఇటీవలి కాలంలో మోటార్ల దొంగతనం పెరగడంతో హుజూర్‌నగర్, కోదాడ, సూర్యాపేట తదితర ప్రాంతాలలో ఈ దుండగులకోసం గాలింపు ప్రారంభించామని సి.ఐ తెలిపారు.

కోదాడ పట్టణంలోని ఒక ఎలక్ట్రికల్ షాపులో ఈ దుండగులు దొంగలించిన కరెంటు మోటార్లను అమ్ముతుండగా వీరిని పట్టుకున్నామని, సి.ఐ చెప్పారు. వారినుండి నాలుగు కరెంటు మోటార్లను దొంగతనాలకు ఉపయోగించిన జీపును స్వాధీనపరచుకున్నామని అనంతరం దుండగులను విచారించగా మరో ముప్పయి మోటార్లు వీరు దొంగలించినవి బయటపడ్డాయని శ్రీ రాములు తెలిపారు.

క్రిష్ణా జిల్లా పెండ్యాల గ్రామానికి చెందిన అబ్దుల్ ఖాదిర్ జలాని, షేక్ ఖాజామియా, యూసెఫ్‌మియా, షేక్ ఖాజామియా అలియాస్ రిక్షాఖాజా, షేక్ కరిమ్‌మియా అనే దుండగులను పట్టుకున్నామని, వీరితోపాటువున్న మరో నలుగురు అనుచరులు తప్పించుకున్నారని వారికోసం గాలింపు ప్రారంభమైందని ఆయన తెలిపారు.

హుజూర్‌నగర్, కోదాడ, మునగాల, సూర్యాపేట, ముదిగొండ, నేలకొండపల్లి తదితర ప్రాంతాల్లో దొంగలించిన మోటార్ల ఖరీదు సుమారు లక్షా ఎనభై వేల రూపాయల మేరకు వుంటుందని, మిగతా దుండగులు పట్టుబడితే మరికొన్ని మోటార్లు ధొరకవచ్చునని సి.ఐ శ్రీ రాములు తెలిపారు. అరెస్టు చేసిన నిందితులనుండి స్వాధీనం చేసుకున్న మోటార్లను హుజూర్‌నగర్ కోర్టులో హాజరుపరచనున్నట్లు ఆయన తెలిపారు. (కం)

పెరికల్ని కూడా షెడ్యూల్డ్‌కులాల జాబితాలోచేర్చాలి

మోత్కూరు, మార్చి 8: నల్లగొండజిల్లా గూండ్రాజు మండలంలోని పెరికపాడులో ఇటీవల ఆత్మకూరు, మోత్కూరు, గూండాల మండలాలకు చెందిన పెరిక్‌సంఘం మహాసభ జరిగింది. శ్రీ పల్లెపాడు నర్సయ్య అధ్యక్షతన జరిగిన ఈ సభకు 200 మంది హాజరయ్యారు. సీనియరుడు శ్రీ అరుబోలంగేష్, పెరిక్‌ల సభ్యుడు గోదాసు బాలయ్య, శ్రీ బొట్టు అబ్బయ్య, శ్రీ బి.చెన్నయ్య శ్రీ నుంకరి అంజయ్య, శ్రీ జవాన్, శ్రీ ఘట్టేష్‌బాబు తదితరులు ఈ సభకు హాజరయ్యారు.

పెరిక్ కులస్థుల్ని ఎస్.సి, ఎస్.టి.జాబితాలో చేర్చాలని పెరిక్ కులస్థులందరికీ బాంకుల్లో రుణాలు ఇవ్వాలని, విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు ఇవ్వాలని, విద్యార్థులకు తక్కువ మార్కులు వచ్చినా, కంపార్ట్‌మెంటల్‌గా పాసైనా కాలేజీలో సీట్లు ఇవ్వాలని, ఎస్.టి.లకు కల్పిస్తున్న అన్ని రాయితీలను ఈ కుల సంఘానికి కూడా కల్పించాలని సభ ఏకగ్రీవంగా తీర్మానించింది.

తివాసాలో పోలీసు కాల్పులు

అమరావతి, మార్చి 8: గుంటూరుకు 35 కిలోమీటర్ల దూరంలోగల తివాసా పట్టణంలో మంగళవారం సాయంత్రం పోలీస్ స్టేషన్‌ముందు ధర్నా చేస్తున్న దాదాపు 4 వేల మంది ప్రదర్శకులను చెదరగొట్టేందుకు పోలీసులు కాల్పులు జరిపారు.

అక్రమాలకు పాల్పడుతున్న ఒక వ్యక్తిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రజలు ఈ ధర్నా చేసారు. పోలీసులు సంయమనం పాటించాలని ప్రధానంగా ప్రదర్శకులు పోలీసులపై రాళ్లు విసరడం ప్రారంభించారు.

ఈ ఘర్షణలు, కాల్పులలో ఎంత మంది గాయపడింది తెలియలేదు.

తెల్లవారికి రాజ్యాంగ పరమైన హామీలు:మండేలా

హరారే మార్చి 8: : దక్షిణాఫ్రికా శ్వేత జాతీయులకు రాజ్యాంగపరమైన హామీలు యిచ్చే సూత్రాన్ని రూపొందించేందుకు ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ కృషి చేస్తున్నదని, జాత్యహంకార ప్రభుత్వానంతరం తెల్లవారికి ఈ హామీలు యివ్వడం జరుగుతుందని ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెసు ఉపాధ్యక్షుడు శ్రీ నెల్సన్ మండేలా చెప్పారు.

జింబాబ్వేలో మూడురోజుల పర్యటన ముగింపు సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, సుస్థిరమైన, జాతిభేదము లేని ప్రభుత్వము ఏర్పాటుచేయబడినప్పుడు శ్వేత జాతీయులు తమకు నల్లవారి ప్రాబల్యము నుండి రక్షణకు కొన్ని హామీలు కోరతారని మాకు తెలుసునని, ఈ విషయాన్ని గురించి ఆలోచిస్తున్నామనా. అయితే అధికారంగా హామీ యిదీ అని మేము యిక్కడ చర్చించలేదని శ్రీ మండేలా అన్నారు. దతుతులేకుండా, శ్వేతజాతీయులు కూడా సంతృప్తిచెందే సూత్రాన్ని మేము రూపొందించగలమని ఆశిస్తున్నామన్నారు.

దక్షిణాఫ్రికా అధ్యక్షుడు శ్రీ ఫ్రెడరిక్ డీ క్లార్క్ శ్వేతజాతీయులకు విడిగా పార్లమెంటు వుండాలన్న డిమాండ్‌ను లేవదీశారు.

దక్షిణాఫ్రికాలో చెప్పుకోతగినంతగా తెల్లవారి జనాభా వుందని, వెనుకటి తప్పులు, అన్యాయాలు, క్రూరత్వాలు ఎప్పుడో ఒకప్పుడు మరిచిపోయి, అన్ని జాతుల వారు దేశ నిర్మాణ కృషిలో నిమగ్నంకావాలన్నది తమ ఉద్దేశమని శ్రీ మండేలా అన్నారు.

కోనేరులోమునిగి యువతులుమృతి

ఆలేరు, మార్చి 8: (నవవార్త) ఆలేరు పట్టణానికి చెందిన ఇద్దరు యువతులు తోట అరుణ (18), తూనిక స్వరూప (18)లు వరంగల్ జిల్లా జాఫర్‌గడ్డ గుట్టపైనున్న లక్ష్మీనర్సింహాస్వామి దర్శనానికి వెళ్ళి ప్రమాదవశాత్తు గుండంలోపడి మృతిచెందారు. వీరిరువురు ఆలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ రెండవసంవత్సరం చదువుతున్నారు. మృతుల తల్లిదండ్రుల కథనం ప్రకారం వీరు గత నెల 23న ఇంటినుండి బయలుదేరి పాలకుర్తి సోమనాథుని దర్శనం చేసుకున్నారని, గత నెల 24న జాఫర్‌గడ్డకు వచ్చి వారి అక్కబావలతో జాఫర్‌గడ్డగుట్టపైకి ఎక్కి దైవదర్శనం చేసుకొని అనంతరం కోనేరులో బట్టలు శుభ్రపరచుకొని స్నానాలు చేస్తుండగా ఒకరు కాలుజారి కోనేరు గుండంలోపడగా మరొకరు ఆమెను ఆదుకోబోయి ఇద్దరు గుండంలోపడి మృతి చెందారని వారు తెలిపారు.

అక్కడి ఎస్.ఐ శ్రీనివాసరావు కేసు నమోదు చేసుకొని యువతుల మృతదేహాలను పోస్టుమార్టంకు పంపి, శవాలను వారి బంధువులకు అప్పగించినట్లు తెలిపారు.



ఆకాశవాణి 9-3-1990 శుక్రవారం

హైదరాబాద్ 'ఎ'

ఉ. 5.55	వందేమాతరం, మంగళధ్వని, దేశభక్తి గేయం
6.10	భక్తిరంజని
7.15	ఉదయతరంగిణి
11.40	ఉన్నతపాఠశాలలకు తెలుగుకార్యక్రమాలు
మ. 1.30	స్రవంతి
2.10	ఉన్నతపాఠశాలలకు ఇంగ్లీషుకార్యక్రమాలు
2.30	ప్రాథమికపాఠశాలలకు తెలుగుకార్యక్రమాలు
రా. 8.00	వయోజనవిద్య
8.15	అమరవాణి
9.30	చిత్రసీమ
10.00	దక్షిణభారతసంగీత సమ్మేళనం
11.10	వాతావరణసూచన

హైదరాబాద్ 'బి'

ఉ. 6.30	వందేమాతరం, మంగళధ్వని, దేశభక్తి గేయం
7.45	యువవాణి-సంగీతం
8.00	రంజని
సా. 6.15	యువవాణి(ఇంగ్లీషు)
6.45	జయశ్రీశంకర్-వీణావాద్యం
7.45	కె.ఉమాదేవి-గాత్రసంగీతం
9.30	రైల్వేసమాచారం, సయోరంగ్-ఉర్దూ కార్యక్రమాలు
11.00	వాతావరణసూచన

దినఫలం

9-3-1990శుక్రవారం

గంటలపంచాంగం

శ్రీ శుక్లనామ సం. ఫాల్గున మాసం, శు. త్రయోదశి, శుక్రవారం.

1990వ సం. మార్చి 9, శుక్రవారం, శుక్ర: శు. త్రయోదశి: వ. 3-05, ఆశ్రేష: వ.1-32. వర్జ్యం: రా. 2-04 మొదలు 3-44 వరకు.

1990వ సం. మార్చి 10, శనివారం, శని: శు. చతుర్దశి: వ. 10-35, మఘ: వ.2-36. వర్జ్యం: రా. 11-05 మొదలు 12-47 వరకు.

మేషం: చిత్రరంగాన ప్రసిద్ధి ఏర్పడనున్నది. సాధుసజ్జన సాంగత్యం, విలువగల వస్తులకు ఆస్కారం, రాజకీయవాదుల వలన ఏదో మేలు జరుగుట గమనిస్తారు.

వృషభం : చలన చిత్రరంగానుకూలత యున్నది. పదిమందిలో మీమాటకు ప్రసిద్ధి ఏర్పడనున్నది. ఆదాయమందు లోపంలేదు.

మిథునం : ఉత్తమ దినఫలం. పదిమందిలో ప్రతిష్ఠ. రాజకీయంగా అనుకూలత, విదేశ ప్రయాణయత్నం, సభా మర్యాద, ఒక్కటేమిటి? పలు విషయాలమూలంగా అనుకూలం.

కర్కాటకం : అపూర్వ వస్తు సేకరణకు ఆస్కారం. శుభదాయక సమయం. మాటకు అధిక గౌరవం. రాజకీయవాదుల పరిచయమున్నది, గమనించండి.

సింహం : ఆదాయమున్నది, అపూర్వవస్తు సేకరణ యున్నది. రాజకీయంగా మేలు, మాటకు విలువ చేకూరట గమనిస్తారు.

కన్య: ప్రచారంగాన ప్రసిద్ధియున్నది, సభాగౌరవమున్నది. వ్యవహార విజయమున్నది, గ్రహించండి, నూతన వ్యక్తుల పరిచయమున్నది.

తుల: ధనలోపం లేదు, మీ మాటకు తిరుగులేదు. దూరప్రాంతాలనుండి బంధుమిత్రులు రానున్నారు. ఆస్తి విషయ చింతనయున్నది.

వృశ్చికం : కుటుంబమందు యిబ్బందులు లేకుండా చూచుకోండి. అయినవారి సంబంధం నిశ్చయింపబడటం గ్రహించండి. వృత్తియందు పెంపు.

ధనుస్సు: పదిమందిలో ప్రతిష్ఠయున్నది. మీ మాట తిరుగులేనిదవుతుంది. ఆదాయమందు ఏదో మార్పు రావచ్చు గ్రహించాలి.

మకరం: శుభ సమయం, దినఫలం ఉత్తమమే. అయినవారి సంబంధం నిశ్చయం కానున్నది. ఆరోగ్యతీత్యా అభివృద్ధి, ప్రతిష్ఠాకరమైన దినం.

కుంభం: రాజకీయరంగాన ప్రసిద్ధియున్నది. బంధుమిత్ర సహాయమున్నది. ధనలోపం లేదని గ్రహించండి.

మీనం: విద్యావేత్తల సహాయమున్నది. ధనవంతుల సహాయమున్నది, సభాగౌరవమున్నది. చిత్రశుద్ధితో పనిచేసి పేరు తెచ్చుకోండి.

-విద్వాన్ కోటసత్యరంగయ్యశాస్త్రి

మరో మన్వంతరం

30

జొల్లిముంత నాగేశ్వరరావు



ఆమె కూర్చుంది.

ఎదురుగా టేబుల్‌మీద ఉన్న ఆరోజు దినపత్రిక, సైన తిరిగే ఫానుగాలికి చిరునవ్వుడి చేస్తూంది. ఎక్కడివాళ్ళక్కడ అప్పటికే పనుల్లోకి చేరి పోయారు.

పేపరు తీసింది-

మొదటి పేజీలో అన్నీ రాజకీయాలు.

పార్టీల్ని మార్చిన ప్రబుద్ధులు! రాజీనామాల ప్రహసనాలు! విదేశాల్లో ప్రజల తిరుగుబాట్లు- సైనికచర్యలు- అణచివేతలు కాల్పులు- వేలాది మరణాలు....

బాక్స్ కట్టి వార్తలు, ఆసక్తి కలిగించే విశేషాలు.

ఆత్మహత్యలు-

మూకుమ్మడి ఆకలి చావులు-

హత్యలు- కొట్లాటలు- మరణాలు- మానభంగాలు...

- ఎక్కువగా స్త్రీ పరంగా వున్నాయి.

ఈ సమాజంలో స్త్రీ పురుషుడికి విలాసవస్తువు- అవసరాలకు ఇంటిలో బానిస, సినిమాల్లో- అడ్వర్టైజ్‌మెంట్లలో వ్యాపార దినుసు-

మగవాడి సైకోసిస్ వికృత చేష్టలకు అంగడిలో దొరికే మైనపు బొమ్మ!?

ఆకలయినప్పుడు ఆమె వండిందే అమృతమని తింటాడు. ఆమె కదలికల్లో, మాటల్లో సెక్స్‌ను చూసి ఆనందం పొందుతాడు.

ఆమెకు ఇష్టం ఉన్నా లేకున్నా తన నరాల అలజడికి ఆమెను నగ్నంగా కసిగా బలిమినయినా అనుభవించి చల్లారుతాడు. తన సరదాలకు, విలాసాలకు, స్వార్థానికి అడ్డంగా వుందనుకుంటే ఆమెను బలివనువుగా హతమార్చుతాడు.

వాటె హెల్!

ఒకవాడు నైజాము సర్కారులో ఆమె ఆడబాధ అయి మగ్గింది. అంతకు ముందు- ఇప్పటికీ కొన్ని తెగల్లో గౌరవనీయ అతిథులకు ఆమె ఆ రాత్రికి అపురూప కానుకగా వారిని సేద తీర్చడానికి అర్పితమవుతుంది

అలజడి ఊపిరిగా సాగిపోతున్న ప్రపంచం!

ఆందోళన అడుగులుగా పడిపడిగా పరిగెత్తుతున్న ప్రపంచం

ఆమె రెండో పేజీ తెరిచింది.

అప్పటికీ ఇప్పటికీ సమాజంలో అడదాని పరిస్థితి. హీనంగా, దయనీయంగానే వుంది!

అప్పటి కన్యాశుల్కంలోనూ-

ఇప్పటి వరకట్నంలోనూ-

ఆమెకు ఆర్థికపరమైన తూకమే తప్ప, వ్యక్తిపరమైన విలువల్నే ఈ సమాజం ఇవ్వలేదు.

ఆనాడు- స్త్రీని కొనుక్కున్నప్పుడూ ఆమె మెడకు మూడు ముళ్ళే వేశారు. స్త్రీ పురుషుడ్ని కొనుక్కునేప్పుడు కూడా మూడు ముళ్ళే వేస్తున్నారు!

ఆర్థిక సంబంధాల్ని పురుషుడు మార్చుకున్నాడుగాని బానిస బంధాలు మాత్రం ఆమెకు అలాగే వుంచారు.

ఇంటి బయటి కొయ్యకు కట్టేసిన ఆవుకూ- ఇంటిల్లోపల దూలం క్రింద మూడుముళ్ళతో పడి వుండేమ్మకు ఈ సంఘంలో ఏం తేడా వుంది కనుక!?

ఆవే నయం కొన్ని విషయాల్లో!

ఆవు ఎక్కువ పాలిస్తే అంతా సంతోషిస్తారు, ప్రేమగా చూస్తారు. అమ్మ ఎక్కువ పని చేసినా ఆనందించేవాళ్ళే వుండరు.

కట్టుకొయ్య ఆవుకూ-

కట్టుబానిస అమ్మకూ....

మరో తేడా కూడా వుంది.

ఆవుని సమాజం పూజిస్తుంది.

అమ్మను మాత్రం ... మాటల్లో దేవతగానూ చేతల్లో బడితెతోను పూజిస్తుంటాడు మగాడు!

ఈ పురుషాధిపత్యం ఎంత వికృత శక్తి!

తనలోనే రెండు భాగాలు- ఒకటి కుడి, ఒకటి ఎడమ! ఒకటి ఎక్కువ, రెండేది తక్కువ!

-పూర్ క్రీచర్!

పెళ్ళయ్యాక భార్యను ఎడమచేతా, ఆమె కట్నంగా అందించిన మూటను కుడిచేతా పట్టుకుని ఇంటికి తీసుకొచ్చుకునే,అనుభూతులు తెలియని కరకు కసాయి....

మనిషి పూజించే రాముడి దగ్గర నుండి ఈ మనిషి దాటి వచ్చిన ఇన్ని తరాలూ మన్వంతరాలూ చరిత్ర, ఇలాగే సాగుతూ వచ్చింది!

ఈ సీరియల్ సమర్పిస్తున్నవారు MINAR FANS

మరోమన్వంతరం మత్తుమందులా చదివిస్తున్నది

అంధ్రం అభిమాన తెలుగు దినపత్రికను రోజూ కొనకుండా చదివకుండా ఉండలేకపోతున్నాను. పత్రికలోని వార్తలకంటే సీరియల్‌కే ముందు ప్రాధాన్యతనిచ్చి చదవడం జరుగుతున్నది. ప్రాధ్యాతా చక్కని రచనలను ఎన్నికచేసే సీరియల్స్ ఒక దానిని మించి మరొకటి బాగుగా ఉండేటట్లుగా ప్రచురించడం చాలా సంతోషం. 'మరో మన్వంతరం' కథా కథనము సులభ శైలిలో ఉండి, పాఠకులందరినీ విడువకుండా చదివిస్తున్నది. పత్రికకు తెల్లవైన రోజు పాఠకుల అవస్థ వర్ణనాతీతం. మత్తుమందుల కలవాటుపడినవాడు ఎలా వేదన చెందుతాడో పత్రిక రాని రోజున పాఠకుని స్థితి కూడా అంతే! పూర్తిగా ఒక సీరియల్ కు శీర్షాయించుకొనవి మీ పాఠకునిగా నా మనవి.

శ్రీ శ్రీమాన్ ఆచార్య ఎన్.కె., పాలకొల్లు.



మినార్ ఫ్యాన్లు - ఎవరైతే మచ్చలేని పనితనమొక్కటే నిజమైన గ్యారంటిగా, నమ్మి కోరుకుంటారో-వారి కోసమే..!

MINAR

ఇంటిని మైమరపించేది

మినార్ మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్.
134, 1వ అంతస్తు, చంద్రలోక్ కాంప్లెక్స్, సరోజినీదేవి రోడ్,
సికింద్రాబాద్-500 003. ఫోన్: 844992, 841341.

క్రిందకు వంగి, జీన్‌పాంట్లు, రంగుల బనియన్లు, చేతులకు రాగి, ఇత్తడి తీగెలు, అంతా రఫ్ కారెక్టర్స్! ఖరీదైన మనుష్యులు అవసరాలకు వాడుకునే వికృతాల్తో విచిత్రంగా కనిపిస్తున్నారు.

ఒక్కళ్ళనొక్కళ్ళు చూసుకుంటూ త్రుళ్ళుతున్నారు. సాహసం చేసి జయించుకు వచ్చిన వీరుల్లా పొంగుతున్నారు.

పైనుండి దిగి వస్తున్న ఆనంద్‌ను చూసి నిటారుగా నిలబడి ముఖాలు గంభీరంగా మార్చుకున్నారు.

ఆనంద్ వాళ్లని చూసి మెచ్చుకోలుగా చిరునవ్వునవ్వాడు.

'సాధించాం బాస్!' అన్నట్లు వాళ్లంతా ఆనంద్‌కు చేతులెత్తి సెల్యూట్ కొట్టారు.

తలవంకించి ఆనంద్ పరామర్శించాడు.

"అరికిచ్చారా?"

"ఇచ్చాం బాస్"

"మీరెంతమందున్నారు?"

"పదిమందిమి బాస్"

"అందులో మీరు తలా రెండు పేలూ తీసుకోండి! మిగిలిన పదిపేలూ క్రొత్తగా వచ్చిన ఇన్స్‌పెక్టర్‌కి నేనుగా యిచ్చిరమ్మన్నానని యివ్వండి! తరువాత వచ్చి మాట్లాడతానని చెప్పండి"

"యస్ బాస్"

"వెళ్లండి"

ఆనంద్ ముఖంలో ఇప్పుడు తనకు ఎదురు లేదన్నట్లు ఆనందం ! తన తండ్రి మంత్రి అయ్యాడు! విజయకుమార్ బదిలీ అయ్యాడు. ఆ స్థానంలో తన మాట వినే ఇన్స్‌పెక్టర్!

అంతకంటే ముఖ్యమయిన విషయం-

సాగర్ దుఃఖసాగరంలో ఈదుతుంటాడు! వాడి కముందు ఈ పట్టణంలో నిలవలేడు. ఏ పాటల పోటీలోనూ పాల్గొనలేడు. ఇప్పుడు వాడి చేతులో ఒక్క సంగీత వాద్యం కూడాలేదు!

"అట్టడుగు అనాథగాడు- డస్టబిన్ సరకునంతా మట్టూ పేనుకుని- జానపద సంగీతమంటూ వెధవ పాటలు పాడతాడా! ప్రతిష్టాకరమైన ఇరవై వేల రూపాయల బహుమతిని కాజేస్తాడా!"

పిడికిలి బలంగా బిగించి, పళ్లు కొరుకుతూ శూన్యంలోకి చూశాడు ఆనంద్!

"షీలా!" వాడినభినందించింది!

అది తనకెంతో అవమానం! సంధ్య డయాస్ క్రింద నిలబడి వుంది! తనకా బహుమతి రాలేదని సంధ్యకు మనసులో విచారం... ఉండే వుంటుంది! లేకుంటే తనూ స్టేజీ ఎక్కి వాడిని అభినందించి వుండేదేగా!

సంధ్యతో తనూ, తనతో సంధ్యా సరిగా ఎప్పుడూ మాట్లాడుకోనేలేదు. అలా మాట్లాడుకోకపోవటమే మంచిది! పెళ్లయినాక క్రొత్తగా థ్రిల్‌గా వుంటుంది!

ఈలోగానే తన వంద పుట్టిన రోజులూ పూర్తవ్వాలి!

"అవును...ఇప్పుడు శైలజ వస్తుంది!"

అతని కళ్లు విచిత్రంగా మెరిచాయి...! ఆమె రువులో పైశాచిక ఆనందం··· (ఇంకా వుంది)

కేంద్రంపై మాన్ నిప్పులు

చండీఘర్, మార్చి 8: కేంద్రం "పిజాయితీ లేని"దని పంజాబ్‌లో పెచ్చరిల్లుతున్న నిర్బంధం వల్ల రాష్ట్రయంత్రాంగంలో ఉపేక్ష కనిపిస్తోందని అకాలీదళ్ (మాన్) అధ్యక్షుడు శ్రీ సిమ్రాన్‌జిత్ సింగ్ మాన్ నేడు ఆరోపించారు.

కేంద్రంలో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా పోలీసులు ప్రజలను చిత్రహింసలు పెట్టడం తగ్గలేదని ఆయన పేర్కొన్నారు.

ఇక్కడ జరిగిన విలేకరుల సమావేశంలో పాటియాలాలో పోలీసులు చిత్రహింసలకు గురిచేసిన ఒక యువకుడికి శ్రీ మాన్ చంకకర్రలు అందజేశారు.

ఇదిలా వుండగా అకాలీదళ్ (లోంగోవాల్) కార్యవర్గ, జిల్లా జతేదార్లు, మాజీ ఎం. ఎల్. ఏ. ల సమావేశం పంజాబ్ సమస్యను పరిష్కరించడంలో ప్రధాని శ్రీ వి. పి. సింగ్ చేసిన ప్రకటనల అమలులో జాప్యం జరగటం వల్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ ఒక తీర్మానం చేసింది. ఈ జాప్యం ప్రజల్లో అసంతృప్తి కలిగింది. కేంద్ర ప్రభుత్వం పై విశ్వాసం కోల్పోవడానికి దారితీస్తుందని కూడా ఆ తీర్మానం పేర్కొన్నది.

పంజాబ్ సమస్య తుది పరిష్కారానికి దారితీసేందుకు రాష్ట్రంలో సుహృద్భావ వాతావరణం నెలకొల్పడానికి కేంద్రం తక్షణ చర్యలు తీసుకోవాలని సమావేశం కోరింది.

పంజాబ్ ప్రజల కోర్కెలకు అనుగుణంగా పంజాబ్ సమస్య పరిష్కారం కావాలని, పంజాబీ ఎక్కువుగా మాట్లాడే ఢిల్లీ, హర్యానా, హిమాచల్ ప్రదేశ్ ప్రాంతాలలో ఆ భాషకు అధికార హోదా కల్పించాలని సమావేశం పునరుద్ఘాటించింది.



స్త్రీ కడుపున 12 కిలోల కణితి

తణుకు, మార్చి 8: (పవార్త) : ఇక్కడికి సమీప గ్రామం దువ్వకి చెందిన శ్రీమతి సావిత్రి అనే ఆమె గత రెండు సంవత్సరాల నుండి కడుపులో పెరుగుతున్న కణితివలన ఆయాసం, ఊపిరి అందకపోవడంతో బాధపడుతోంది. గత మూడు నెలల నుండి విపరీతంగా బాధపడుతోంది. అయితే ప్రమాద స్థితికి చేరుకున్న ఆమెకు స్థానిక వైద్యులు వనుంధర, పాండురంగారావు, అపరేషన్ చేసి కణితిని తొలగించారు.

ఈ కణితి గోర్నంచి ప్రక్కనే వుండి అండకోశాల నుండి పెరుగుతుందని దీనిని "డిసెరియన్ ట్యూమర్" అని అంటారని అదే వైద్య పరిభాషలో "సూడో మ్యూసినస్ సిస్టడీనేమా అంటారని డా. వనుందర తెలిపారు. దీన్ని సకాలంలో తొలగించకపోయినట్లయితే అది లోపల ప్రేగులతోకి చొచ్చుకొని పోయి కణితి లోపల రక్తస్రావం అయి రోగి ప్రాణం పోతుందని ఆమె అన్నారు.

మినహాయింపు సంతృప్తి ఉపఎన్నికల్ప్రక్రియ

న్యూఢిల్లీ, మార్చి 8: ఫిబ్రవరి 27న హర్యానాలోని మేహం నియోజకవర్గంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికను రద్దు చేసినట్లు డెప్యూటీ ఎన్నికల కమిషనర్ శ్రీ ఆర్.పి. భల్లా నేడు ప్రకటించారు.

ఆ నియోజకవర్గంలో ఎన్నికల్లో జరిగిన రిగ్గింగ్ తదితర అవకతవకలపై ప్రత్యక్ష దర్యాప్తు జరిపిన ఉన్నతాధికారాల కమిటీ సమర్పించిన నివేదిక ఆధారంగా ఎన్నికల ప్రధానాధికారి శ్రీ ఆర్.వి.ఎస్. పేరిశాస్త్రి, ఈ నిర్ణయం తీసుకున్నారని ఆయన తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఓంప్రకాష్ చౌతాలా ఈ నియోజకవర్గం నుండి పోటీ చేశారు. రాష్ట్ర ఎన్నికల అధికారిని, పోలీస్ డైరెక్టర్ జనరల్ తదితరులతో చర్చించిన అంతరం శ్రీ పేరిశాస్త్రి ఈ నిర్ణయం తీసుకున్నారని శ్రీ భల్లా తెలిపారు.

ఎన్నికల సందర్భంగా ఈ నియోజకవర్గంలో జరిగిన పెద్ద ఎత్తున హింసాకాండకు దేశవ్యాప్తంగా నిరసన వ్యక్తమైంది. జనతాదళ్‌తో సహా అన్ని ప్రధానపార్టీలు నియోజకవర్గం అంతటా తిరిగి ఎన్నికలు జరపాలని డిమాండ్ చేశాయి.

రాష్ట్ర ఎన్నికల అధికారి, రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్, రిటర్నింగ్ ఆఫీసర్ తదితర అధికారుల సాక్ష్యాలతోపాటు ఇరువర్గాల ప్రజల సాక్ష్యాలను కూడా ఉన్నతాధికారుల బృందం నమోదు చేసింది.

రిటర్నింగ్‌అధికారి లిఖితపూర్వక విజ్ఞాపన మేరకు ఎన్నికను రద్దు చేసే అధికారం ఎన్నికల సంఘానికి ఇచ్చిన సెక్షన్ 58(ఎ)ని ప్రజాప్రాతినిధ్య చట్టంలో చేర్చిన తర్వాత ఎన్నికల సంఘం ఎన్నికను రద్దు చేయటం ఇదే ప్రథమం.

స్వేచ్ఛగా ఎన్నికలు జరిపేందుకు ఆ నియోజకవర్గంలో వాతావరణం అనుకూలంగా లేదని శ్రీ పేరిశాస్త్రి చెప్పారు. రిగ్గింగు, బూత్‌ల స్వాధీనం ఎక్కడ జరిగిందో కచ్చితంగా బూత్‌ల సంఖ్య చెప్పడం సాధ్యంకాదన్నారు. ప్రత్యేకించి బలహీన వర్గాల ఓటర్లున్న చోట్ల పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాల్లో అవినీతి జరిగినట్లు ఎన్నికల సంఘం జరిపిన ప్రత్యక్ష పరిశీలనలో స్పష్టమయ్యిందన్నారు.

రాజ్యాంగంలోని 324 అధికరణం క్రింద ఉప ఎన్నిక రద్దుపై నిర్ణయం తీసుకున్నారు. చట్టంలోని ఉప అధికరణం (1) క్రింద ఈ మేరకు ఉప ఎన్నికల రిటర్నింగ్ అధికారి నివేదిక సంపర్పించవలసి ఉన్నదని శ్రీ పేరిశాస్త్రి చెప్పారు.

చౌతాలాపై తిరుగుబాటు

న్యూఢిల్లీ, మార్చి 8: హర్యానాలో వివిధ ప్రభుత్వ కమిటీలకు చెందిన మరో ఇద్దరు జనతాదళ్ నాయకులు బుధవారం రాజీనామా చేశారు. మేహమ్ ఉప ఎన్నికలో ముఖ్యమంత్రి శ్రీ ఓమ్ ప్రకాష్ చౌతాలా మద్దతుదార్లు అవకతవకలకు పాల్పడ్డారనే ఆరోపణలపై నిరసనగా వీరు రాజీనామా చేశారు.

శ్రీ సత్వర్ సింగ్ కుందు, శ్రీ రాజ్‌సింగ్ హూడాలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి రాసిన వేర్వేరు లేఖల్లో మేహమ్ సంఘటనను వారు ఖండించారు. ఉప ఎన్నికలో ముఖ్యమంత్రి గెలవడానికి ప్రభుత్వ యంత్రాంగం, పోలీసులను రంగంలో దింపారని వారారోపించారు. మొత్తం నియోజకవర్గంలో రీపోలింగ్ నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు.

శ్రీ కుందు 20 సూత్రాల కార్యక్రమాన్ని అమలుచేసే కమిటీ, హర్యానా కర్జా మాఫీ బోర్డు కర్నాల్‌జిల్లా ప్రజా సమస్యల కమిటీకి రాజీనామా చేశారు.

కాగా 20 సూత్రాల కార్యక్రమాన్ని అమలు చేసే కమిటీ, హర్యానా రాష్ట్ర ఎరువుల కమిటీ ఇతర విజిస్లీల నుండి శ్రీ హూడా తప్పుకున్నారు. రాష్ట్ర మాజీ యువనేత కూడా అయిన శ్రీ హూడా, శ్రీ చౌతాలా పై పోటీ చేస్తున్న ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ ఆనంద్ డాంగిలు విలేకరులతో మాట్లాడుతూ మేహంకు సంఘటన 'ప్రజాస్వామ్యానికి మచ్చ'గా పేర్కొన్నారు. న్యాయం కోసం జరిపే పోరాటంలో శ్రీ దేవీలాల్ చిన్నకొడుకు శ్రీ రంజిత్ సింగ్ తనతో ఉన్నారని ఒక ప్రశ్నకు సమాధానంగా శ్రీ డాంగి చెప్పారు. ఆయన తన మద్దతుదార్లతో అసెంబ్లీ నియోజకవర్గం అంతటా తిరిగి ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఎన్నికల సంఘం ముందు ధర్నా జరిపారు.

న్యాయవిచారణకు సంఘం

మేహమ్‌లో భారీ ఎత్తున జరిగిన హింసాకాండ, రిగ్గింగ్‌లపై విచారణ జరిపేందుకు పంజాబ్, హర్యానా హైకోర్టు జడ్జి శ్రీ ఎస్. ఎస్. అగర్వాల్‌ను హర్యానా ప్రభుత్వం నియమించింది. బుధవారం ఏర్పాటుచేసిన ఈ ఏక సభ్య కమిషన్ నెలలోపల తన నివేదిక సమర్పించాల్సి ఉంటుంది.

దేవరస్‌కు గుండెపోటు

కాన్పూర్, మార్చి 8: గుండెపోటు రావడంతో ఆర్.ఎస్.ఎస్. అధినేత శ్రీ బాలాసాహెబ్ దేవరస్‌ను స్థానిక ప్రాథమిక వైద్యశాల కేంద్రంలో చేర్చారు. ఆయనను ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో చేర్చారు.

కాశ్మీర్ పాపం కాంగ్రెస్‌దే!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 8: ప్రసారభారతి బిల్లు క్రింద ఆకాశవాణి, దూరదర్శన్‌లకు ఒకే కార్పొరేషన్ ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర సమాచార, ప్రసారశాఖ మంత్రి శ్రీ పి. ఉపేంద్ర తెలిపారు.

పంజాబ్, కాశ్మీర్ సమస్యల గురించి ఆయన ప్రస్తావిస్తూ అఖిలభారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మాజీ ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ ఈ సమస్యలపై లేనిపోని విమర్శలు చేస్తున్నారని అన్నారు.

కాశ్మీర్, పంజాబ్ సమస్యలు కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉన్నప్పుడే ఉత్పన్నమయ్యాయన్నారు. ఆ సమస్యలపై జాతీయఫ్రంట్ ప్రభుత్వం రాజీవ్‌పై విమర్శలు చేస్తున్నదని పలువురు విలేకరులు అడిగిన ప్రశ్నలకు శ్రీ ఉపేంద్ర సమాధానమిస్తూ శ్రీ రాజీవ్‌గాంధీ తమపై విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలు గురించిఆయన ప్రస్తావిస్తూ ఈ ఫలితాలవల్ల ప్రజలకు కాంగ్రెస్‌పార్టీపై ఉన్న నమ్మకం తెలిసిందని అన్నారు.

గతంలో దేశ ప్రజలు కాంగ్రెస్‌పార్టీపై ఎన్నో నమ్మకాలు పెట్టుకున్నారని, వాళ్ళ ఆశలు వమ్ము కావటంతో తగిన బుద్ధి చెప్పారని ఆయన స్పష్టం చేశారు.

పంజాబ్, కాశ్మీర్ సమస్యలపై ప్రధాని శ్రీ వి.పి. సింగ్ అధ్యక్షతన అన్ని రాజకీయ పార్టీల నాయకులతో ఒక విస్తృతస్థాయి సమావేశం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ రెండు సమస్యలపై తమ ప్రభుత్వం తీసుకోదల్చిన అన్ని చర్యలను తీసుకుంటుందని ఆయన చెప్పారు. కాశ్మీర్ సమస్యకు ప్రధాన కారణం జాతి విద్రోహశక్తులేనని, దేశాన్ని అస్థిరపరాలు చేయడానికి ఒక పథకం ప్రకారం అక్కడ కొన్ని శక్తులు సమ్మతున్న కుట్రలో ఒక భాగమని ఆయన అన్నారు.

కాశ్మీర్‌లో కొన్ని జాతి విద్రోహశక్తులు జాతీయ జెండాలను దగ్ధం చేస్తూ సమస్యను ఇంకొంత ఉత్పన్నం చేస్తున్నాయని ఆయన ఆరోపించారు.

కాశ్మీర్‌లో మన దేశానికిసంబంధించిన జర్నలిస్టులకు ఎలాంటిహాని జరగడం లేదని ఆయనఅన్నారు. కాశ్మీర్ సమస్య మరింత జటిలం కాకముందే దాన్ని తుడిచివేసేందుకు తమ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఆయన చెప్పారు. పంజాబ్ సమస్యపై కొన్ని దేశాలు వ్యతిరేకత తెలుపుతున్నాయని ఆయన అన్నారు.

నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం కార్యాచరణ పథకం క్రింద ప్రస్తావనలో ఉన్న కార్పొరేషన్ వచ్చే ఏడాది జనవరిలో ఏర్పాటు అవుతుందని ఆయన చెప్పారు. దూరదర్శన్ టెలీసులన్ నిర్మించిన చిత్రాన్ని కొన్ని పరిమితులతో త్వరలో ప్రారంభిస్తారని శ్రీ ఉపేంద్ర చెప్పారు. దీనికి సంబంధించిన నిర్ణయం త్వరలో తీసుకుంటున్నామని ఆయన చెప్పారు. ఈ చిత్రం ఎంతో చారిత్రాత్మకంగా నిర్మించారని, దీని నిర్మాణంలో అనేకమంది ప్రాణాలు కోల్పోయారని అన్నారు.

మహాశివరాత్రి సందర్భంగా ఈ సంవత్సరం దూరదర్శన్‌లో చూపించిన శ్రీశైలమహాత్మ్యం చిత్రం గతంలోలాగా లేదని, మధ్య మధ్యలో ఫ్రేంలో వలనచిత్రం ప్రదర్శించారని ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఈ విషయాన్ని త్వరలో సంబంధిత అధికారులతో చర్చించనున్నట్లు ఆయన తెలిపారు.

దూరదర్శన్‌లో చిన్నపిల్లల చిత్రాల వల్ల తగిన శ్రద్ధ వహించటం లేదని పలువురు విలేకరులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ, త్వరలో సంవత్సరానికి ఆరు బాలల చిత్రాలు దూరదర్శన్‌లో ప్రసారం చేస్తున్నట్లు చెప్పారు. బాలల చలనచిత్రాలకు సంబంధించిన స్టూడియో నిర్మాణం బెంగుళూరులో 4 వ్వర ఎకరాలలో నిర్మించనున్నట్లు ఆయన చెప్పారు.

రాష్ట్రంలోని నిజామాబాద్‌లో ఏప్రిల్ 17 న లో ట్రాన్సమిషన్ రేడియో స్టేషన్ ప్రారంభిస్తున్నట్లు ఆయన చెప్పారు.

ఘనస్వాగతం

కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి శ్రీ ఉపేంద్ర కొత్త ఢిల్లీ నుండి బేగంపేట విమానాశ్రయానికి చేరుకోగానే అధికారులు, అనధికారులు, తె. దే. నాయకులు వారికెత్తున స్వాగతం తెలిపారు.

పంజాబ్ హింసలో 22మంది బలి

చండీఘర్, మార్చి 8: ఫిరోజ్‌పూర్ జిల్లాలోని అబోహర్ పట్టణంలో ఉగ్రవాదులు నేటి సాయంత్రం మారణకాండ జరిపి 22 మందిని చంపివేశారు. మరో 33 మంది గాయపడ్డారు.

ఎ-కె- 47 రైఫిళ్ళు ధరించిన ఉగ్రవాదులు పట్టణంలోని 12వ నెంబర్ గల్లీలో ఉన్న గుంపుపై నలుదిక్కుల నుండి విచక్షణారహితంగా కాల్పులు జరిపి వారిపై ఒక శక్తివంతమైన బాంబు కూడా వేశారు. ఈ మారణకాండలో 23 మంది చనిపోగా 33 మంది గాయపడ్డారు.

రాష్ట్ర పోలీసు అధినేత శ్రీ కె.పి. ఎస్.గిల్, ఫిరోజ్‌పూర్ రేంజి డి.ఐ.జి. హఠాత్పాటిన ఈ సంఘటన జరిగిన ప్రదేశానికి చేరుకున్నారు.

ఇదిలా ఉండగా గత 24 గంటల్లో పంజాబ్‌లో కరుడుగట్టిన ఒక ఉగ్రవాదితో సహా నలుగురు ఉగ్రవాదులు చనిపోగా, ఒక దుకాణం నుండి 1 లక్ష 50 వేల రూపాయలను లూటీ చేశారు.

విద్యార్థులకోర్కెకు ఆమోదం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 8: విద్యార్థి సంఘాలు కోరుతున్న విధంగా మొదటి సంవత్సరం ఇంటర్మీడియేట్ పరీక్షాపత్రంలో 1990 మార్చి జరిగే పరీక్షల్లో "ఓవర్ ఆల్ ఆప్షన్" పద్ధతి ప్రవేశపెడుతున్నట్లు రాష్ట్ర ఇంటర్మీడియేట్ బోర్డు కార్యదర్శి శ్రీ బి.మాధవరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్నల్ ఆప్షన్ స్థానంలో ప్రవేశపెట్టే ఈ విధానం కేవలం 1990 మార్చి పరీక్షల్లో మాత్రమే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

పార్ట్‌టైం లెక్చరర్ల నిరాహారదీక్ష

అనంతపురం, మార్చి 8: ప్రభుత్వ కళాశాలల్లో పార్ట్‌టైమ్, టెంపరరీ లెక్చరర్ల సర్వీసులు క్రమబద్ధం చేయాలని కోరుతూ, రెగులర్ సర్వీసు కమిషన్ ద్వారా కాకుండా, కనీసం ఒక సంవత్సరం సర్వీసు ఉన్న వారి నందరిని నేరుగా రిక్రూట్ చేసుకోవాలని డిమాండ్‌చేస్తూ అనంతపురంలో పార్ట్‌టైం లెక్చరర్‌లు నిరాహారదీక్ష కొనసాగించారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఈ ఆందోళనను న్యాయబద్ధమైనదని , దానికి అన్ని రాజకీయపార్టీలు, వివిధ ప్రజాసంఘాలు మద్దతు నివ్వాలని, ప్రజలందరూ దానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా పార్ట్‌టైమ్ మరియు టెంపరరీ సర్వీసులపై పనిచేస్తున్న అధ్యాపకుల న్యాయబద్ధమైన కోర్కెలకు స్పందించి త్వరగా పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.

రద్దీ పెరిగిన శ్రీమాతాలయం

జమ్ము, మార్చి 8: ఫిబ్రవరి 16వ తేదీనుంచి 28వ తేదీలోపు ఇప్పటి వైష్ణవీదేవి (శ్రీమాత) 35,247 మంది యాత్రికులు సందర్శించారు. వీళ్ళలో ఈ రాష్ట్రంలోని యాత్రికులు 6701 మంది కాగా, ఇతర రాష్ట్రాలనుంచి, ప్రాంతాలనుంచి వచ్చిన యాత్రికులు 28,546 మంది వున్నారు.

ఆసుపత్రినుండి జయ 'డిశ్చార్జి'

మద్రాస్, మార్చి 8: అఖిలభారత అన్నా డి.ఎం.కె. ప్రధాన కార్యదర్శి కుమారి జయలలిత బుధవారం ఆసుపత్రి నుండి విడుదలయ్యారు. గతనెల 24వ తేదీన జరిగిన ఒక కోడ్డు ప్రమాదంలో కుమారి జయలలిత గాయపడిన విషయం పాఠకులకు విదితమే.

ఆమె స్థానిక ప్రైవేటు ఆసుపత్రిలో 11 రోజులపాటు చికిత్స పొందారు.

ఒకులేయవి యొనరించిన పశువర యజ్ఞయము తన మనంబునకును దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

శివలెంకశంభుప్రసాద్
సంపాదకుడు: 1938-1972

మరో శరసంధానం

బోఫోర్స్ వారి హోవిట్జర్ తుపాకుల కుంభకోణం, జర్మనీకి చెందిన హెచ్.డి.డబ్ల్యు జలాంతర్గాముల కుంభకోణం అక్కాచెల్లెళ్ళ వంటివి. దేశరక్షణ, ప్రజల భద్రత ప్రయోజనాలను కూడ బలిఇచ్చి వ్యక్తిగత లాభాలను పెంపొందించుకునే నీతిబాహ్య రాజకీయ విషసంస్కృతికి పుట్టిన కవల పిల్లలవంటివి ఈ రెండు కుంభకోణాలు. అందులో చేతులు తడువుకొన్నవాళ్లే ఇందులోనూ ముడువులందుకొన్నారు. అందులో తొక్కిన అడ్డదారులే ఇందులోనే తొక్కారు.

బోఫోర్స్ కుంభకోణంలో జర్మనీకి చెందిన సోప్మా తుపాకులు అమిత నాణ్యమైనవని తెలిసీ వాటిని వెనుకకు నెట్టివేసి స్వీడన్‌కు చెందిన బోఫోర్స్ తుపాకులను కొనుగోలు చేయడానికి నిర్ణయం తీసుకొన్నారు. జలాంతర్గాముల కుంభకోణంలో స్వీడన్‌కు చెందిన "కూకమ్" జలాంతర్గాములు నాణ్యమైనవని, తక్కువ ధరకు లభిస్తున్నాయని తెలిసికూడా వాటిని తొక్కిపెట్టి జర్మనీకి చెందిన హెచ్.డి.డబ్ల్యు. జలాంతర్గాముల కొనుగోలుకు నిర్ణయించారు. అందులోనూ ఇందులోకూడ మధ్యదళారులకు చెల్లించిన ముడువులే నిర్ణాయక పాత్ర వహించాయి. కాకపోతే బోఫోర్స్ తుపాకుల కొనుగోలు శ్రీ రాజీవ్‌గాంధీ హయాంలో జరిగింది. జలాంతర్గాముల కొనుగోలు శ్రీమతి ఇందిరాగాంధీ హయాంలో జరిగింది. రక్షణశాఖలో నిర్ణయాలు తీసుకొన్న అధికారులలో వెక్కువమంది రెండునందర్భాలలోనూ వారే కావడం గమనార్హం. అలాగే ముడువులందుకొన్న మధ్యదళారులుకూడా ఒకేముఠావారు అని అనుమానిస్తున్నారు. ముఖ్యంగా బోఫోర్స్ కుంభకోణం నిందితులలో ఒకరైన గోపీచంద్ హిందూజాయే జలాంతర్గాముల కుంభకోణంలోనూ ప్రధాననిందితుడు కావడం విశేషం. ఇన్ని సామ్యాలున్న ఈ రెండు కుంభకోణాలు మనదేశ పాలక రాజకీయాలు ఎంతగా పతనమయ్యాయో దేశ రక్షణ ప్రయోజనాలనుకూడా పణంగా పెట్టి డబ్బు చేసుకునే నైచ్యం ఎంతగా పరాకాష్ఠకు చేరుకున్నదో ఋజువు చేస్తున్నాయి.

జర్మనీ నుంచి హెచ్.డి.డబ్ల్యు జలాంతర్గాముల కొనుగోలు ఒప్పందం 1981 డిసెంబర్‌లో కుదిరింది. ఆ ఒప్పందం ప్రకారం రెండు జలాంతర్గాములతోబాటు మరిరెండు జలాంతర్గాముల నిర్మాణానికి అవసరమైన సకల విడిభాగాలను కొనుగోలు చేయడానికి ఇండియా అంగీకరించింది. వాటి సరఫరాకూడా జరిగిపోయింది. 1987లో మరి రెండు జలాంతర్గాములను కొనుగోలు చేయడానికి రాజీవ్‌గాంధీ ప్రభుత్వం మంతనాలు జరుపుతున్న సమయంలో పూర్వపు రెండు జలాంతర్గాముల కొనుగోలు సమయంలో చెల్లించినట్టే ముడువులు చెల్లించవలసి వుంది. కాబట్టి ధర తగ్గించడం సాధ్యంకాదని జర్మనీ అధికారులు తెలియచేశారు. ఆ విధంగా ముడువుల రహస్యం అవి చేతులు మారిన ఆరేళ్ళతర్వాత బయటపడింది. అప్పటి రక్షణశాఖ మంత్రి శ్రీ విశ్వనాథ్‌ప్రతాప్‌సింగ్ స్వతంత్రించి వెంటనే ఆ ముడువులవై దర్యాప్తునకు ఆదేశించారు. ఆయన అలా దర్యాప్తును ఆదేశించడం అప్పటి ప్రధానమంత్రి శ్రీ రాజీవ్‌గాంధీకి నచ్చకపోవడంతో ఆ తర్వాత మూడు రోజులలోనే మంత్రివర్గంనుంచి శ్రీ విశ్వనాథ్‌ప్రతాప్‌సింగ్ వైదొలగడం జరిగిపోయింది. అప్పటినుంచి ఇప్పటివరకు దర్యాప్తు ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉండిపోయింది. దర్యాప్తు ముందుకు సాగకపోగా జర్మనీ జలాంతర్గాములు మంచివేనని, వాటి కొనుగోలులో అవకతవకలు జరగలేదని, మసిపూసి మారేడుకాయచేయడానికి గత ప్రభుత్వం ప్రయత్నించింది. అయితే వి.పి. సింగ్ దర్యాప్తు ఆదేశంవల్ల గుట్టురట్టుకావడంతో అదనంగా కొనదలచిన రెండు జలాంతర్గాముల కొనుగోలు సంకల్పాన్ని శ్రీ రాజీవగాంధీ ప్రభుత్వం విరమించుకొన్నది. ఆ మేరకు మేలే జరిగింది. శ్రీ విశ్వనాథ్‌ప్రతాప్‌సింగ్ ప్రభుత్వం బోఫోర్స్ భోక్తలను బయటపెట్టడంకోసం చేస్తున్న కృషితోబాటే జలాంతర్గాముల కుంభకోణంలో దొంగలవివరాలు తెలుసుకొనే కృషినికూడా ఆరంభించింది.

ఇందుకు నాందిగా మొన్న సోమవారంనాడు జలాంతర్గాముల కుంభకోణంలో నిందితులను పేర్కొంటూ సి.బి.ఐ. ప్రాథమిక అభియోగపత్రం దాఖలుచేసింది. బోఫోర్స్ ముడువుల మాదిరిగానే జలాంతర్గాముల ముడువులు నైతం గోపీచంద్ హిందూజా ద్వారానే చేతులు మారాయని, ఈ ముడువుల విత్తంకూడా స్విట్జర్లాండ్‌లోని అవే రహస్య ఖాతాలలో జమఅయివుంటాయని సి.బి.ఐ భావిస్తున్నందున బోఫోర్స్ దర్యాప్తులో ఉపయోగపడే పద్ధతులే జలాంతర్గాముల కుంభకోణం ఆరాల్లోకూడా ఉపయోగపడతాయి.

జలాంతర్గాముల కుంభకోణంపై దాఖలుచేసిన అభియోగపత్రంలో రాజకీయవాదులెవ్వరి పేర్లు లేవు. అయితే ఇప్పుడే తీగలాగడం ప్రారంభించారు. కాబట్టి ముందుముందు డొంకలు కదిలి ఊహించని రహస్యాలేమైనా బయటపడవచ్చు. జలాంతర్గాముల కుంభకోణంలో ముప్పై కోట్ల రూపాయల మేరకు ముడువులు చేతులు మారాయంటున్నారు. బోఫోర్స్ భోక్తలతోపాటు జలాంతర్గాముల ముడువుల మూలవురువులనుకూడా బయటపెట్టగలిగితే ప్రధాని శ్రీ విశ్వనాథ్‌ప్రతాప్‌సింగ్ ప్రభుత్వం దేశానికి నీతివంతమైన పాలన అందించిన అవురూప, అపూర్వగౌరవాన్ని పొందుతుంది. దేశరక్షణ ప్రయోజనాలను దళారుల, అవినీతి అధికారుల, వారి రాజకీయప్రభువుల ఉచ్చులనుంచి కాపాడటానికి దోహదపడే పటిష్టమైన నిధానం అప్రమత్తతను దేశరక్షణ దుర్గానికి అమర్చిన ఖ్యాతి దానికి దక్కుతుంది.

అఫ్గానిస్తాన్‌లో పాకిస్తాన్ గూఢచారి చర్యలు

అఫ్గానిస్తాన్ వ్యవహారాలకు సంబంధించి పాకిస్తాన్ గూఢచారి కార్యకలాపాలు సాగించినట్లు రుజువు చేయగల కథనాలు కొన్ని యిటీవల వెలువడ్డాయి. పాకిస్తాన్ మాజీ అధినేత - ప్రెసిడెంటు జెనరల్ జియా ఉల్ హాక్‌కు పాక్ సైనిక గూఢచారి విభాగం-ఐ. ఎస్. ఐ. - డైరెక్టరు సమర్పించుకున్న ఒకానొక నివేదికను ఇటీవలే కాబూల్ టైమ్స్ పత్రిక ప్రచురించింది. ఆఫ్గాన్ అధికారులు యీ రహస్య పత్రాన్ని 1988లోనే సంపాదించినప్పటికీ అది బహిరంగం కావడం మాత్రమే యిప్పుడే.

అఫ్గానిస్తాన్‌లోని కొన్ని ప్రాంతాల్లో- జెనీవా ఒప్పందాల మేరకు - సోవియట్ దళాల ఉపసంహరణ జరిగిన మీదట, అక్కడ ఏర్పడిన పరిస్థితిని పాకిస్తాన్ తక్షణమే సద్వినియోగం చేసుకోవాలని ఆయా ప్రాంతాల్లో పాక్ సైన్యాలను నింపాలనే పాక్ గూఢచార విభాగం డైరెక్టర్ తన నివేదికలో పేర్కొన్నారు.

అంతేగాక, పాకిస్తాన్‌కు అనుకూలంగా వుండే ఇస్లామిక్ ప్రభుత్వ స్థాపనకు పటిష్టమైన పాయిలను ఏర్పర్చాలనే పాకిస్తాన్- అఫ్గాన్ సమాఖ్య రాజ్యాన్ని పాక్ నేతృత్వంలో స్థాపించేందుకు కంకణం కట్టుకోవాలని కూడా యీ నివేదిక లక్ష్య నిర్దేశన చేస్తోంది. అంతేకాదు- అతి కీలకమయిన ఈ ప్రాంతంలో పాక్-అఫ్గాన్ రాజ్య స్థాపన ద్వారా మాత్రమే "వ్యూహాత్మక పటిష్టీకరణ" సాధ్యమవుతుందని జనరల్ జియా ఉల్ హాక్, ఆయన సహచరులు భావించినట్లు ఈ నివేదిక స్పష్టంగా పేర్కొంది. కానీ పాక్ ప్రభుత్వం యిలాంటి సమాఖ్య రాజ్యం గురించి తామెన్నడూ ఆలోచించను కూడా ఆలోచించలేదంటూ కబుర్లు చెబుతోందినాడు. ఇలా అబద్ధాలాడడం ఇస్లామాబాద్ దొరతనానికి అలవాటే!

ఈ రహస్య నివేదిక ప్రకారం "వ్యూహాత్మక పటిష్టీకరణ" అంటే ఏమిటో చూద్దాం. పాకిస్తాన్ అఫ్గానిస్తాన్ మధ్య సరిహద్దులు చెరిపేసి రెండు దేశాలకూ ఒకే ఆర్థిక వ్యవస్థను ప్రవేశపెట్టడం-తద్వారా అఫ్గాన్ రహస్యేవియం నిల్వలను తమ పాక్కు భుక్తం చేసుకోవడం- అవిధంగా తమ అణ్వస్త్ర కార్యక్రమాన్ని విదేశీ వనరుల నుంచి విముక్తం చేసుకోవడం-ఇదే పాకిస్తాన్ తలపెట్టిన వ్యూహాత్మక పటిష్టీకరణ కార్యక్రమం.

ఈ పత్రం అఫ్గానిస్తాన్‌కు సంబంధించిన పాక్ విస్తరణవాద దురాశలను వెల్లడిస్తోంది. అఫ్గాన్ ఆంతరంగిక వ్యవహారాల్లో పాక్ జోక్యానికి సంబంధించిన వాస్తవాలను కూడా వెల్లడిస్తోంది గూఢచారి నివేదిక. అంతేకాక దక్షిణాసియా-ఆగ్నేయాసియా ప్రాంతాల్లో శాంతికి భంగం కలిగిస్తున్న పాకిస్తాన్ అణ్వస్త్ర కార్యక్రమానికిగాను అఫ్గాన్ సహజ వనరులను సయితం దుర్వినియోగ పర్చడం గురించి కూడా బహిరంగం చేస్తోందా రహస్య పత్రం.

ఇవన్నీ వాస్తవాలేనని తర్వాత్తర్వాత రుజువయింది కూడా. పాక్ గూఢచారులు యీనివేదిక ద్వారా అందించిన నిర్దేశాలను అక్షరాలా అమల్లో పెట్టారు. పాక్ గూఢచారులు అఫ్గాన్ ప్రతిక్షణాల ప్రధాన కేంద్రానికి వత్తాసు యివ్వడమే కాకుండా వాళ్ల కార్యకలాపాలను నిదుంత్రించారు. ముజేహిదీన్ గెరిల్లాలకు ఎదురుదాడి శిక్షణా శిబిరాలు నిర్వహించారు. పాక్ భూభాగంలోని ముజాహిదీన్‌లకు ఆయుధాల నిల్వలనూ, మందుగుండు గిడ్డంగులనూ ఏర్పాటు చేసిపెట్టారు పాక్ గూఢచారులు. అమెరికా నుంచి తదితర పాశ్చాత్య దేశాల నుంచి వచ్చిన ఆయుధాలను ఆఫ్గాన్ సాయుధ ప్రతిక్షణాల దళాలకు అందచెయ్యడంలో పాక్ గూఢచార దళాలు సహాయపడ్డాయి. అంతేకాదు - పాక్ భూభాగంలో పెషావర్‌లో ఆఫ్గాన్ ప్రతిక్షణాల "తాత్కాలిక ప్రభుత్వం" ఏర్పడ్డానికి సయితం పాక్ గూఢచార దళాలు దోహదమందించాయి.

ఆఫ్గాన్ ప్రభుత్వ సేనలకు వ్యతిరేకంగా ప్రతిక్షణాలు - ప్రత్యేకించి ముజాహిదీన్‌లు- సాగించిన ఎదురుదాడి కార్యకలాపాలను పాక్ గూఢచార విభాగం అధికారులు ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. పోయిన ఏడాది వేసంగుల్లో జరిగిన జలాలాబాద్ ముట్టడి కార్యక్రమాన్ని పాక్ సైనిక గూఢచార విభాగం మాజీ అధినేత జనరల్ హామీద్‌గుల్ ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ఆఫ్గానిస్తాన్‌లో ఏప్రిల్ విప్లవం విజయం సాధించడానికి ముందే పాకిస్తాన్‌లో ఏర్పడిన ఆఫ్గాన్ ప్రతిక్షణ బృందాలను కలుసుకునేందుకుగాను అమెరికా గూఢచార విభాగం సి.ఐ.ఏ ప్రతినిధి ఒకరు 1979 లోనే పెషావర్‌కు వచ్చారు. 1973-1977 సంవత్సరాల మధ్య కాలంలో దావూద్ ప్రభుత్వాన్ని వ్యతిరేకించిన అయిదువేల మంది ఆఫ్గాన్‌లకు పాకిస్తాన్‌లోని రహస్య శిబిరాల్లో శిక్షణ యివ్వడం జరిగిందని పాకిస్తానీ పత్రిక "న్యూస్ లైన్" పేర్కొంది. ఇలా రహస్య శిక్షణ పొందిన వారిలో ఆఫ్గాన్ ముజాహిదీన్ నేత గుల్‌బుద్దీన్ హెక్‌మత్యార్ కూడా వున్నారని, "న్యూస్ లైన్" వెల్లడి చేసింది. ఈ విధంగా సి. ఐ.ఏ. నీ, ఆఫ్గాన్ ప్రతిక్షణాన్ని ఒక గోట చేర్చడంలో పాకిస్తాన్ ప్రధాన విభాగం ఐ. ఎస్. ఐ క్రియాశీల పాత్ర వహించింది.

అటు తర్వాత సి.ఐ.ఏ. ఆఫ్గాన్ ముజాహిదీన్‌లతో రహస్యంగా ఐ. ఎస్.ఐ. సహకారంతో-సహకార సంబంధాలు కొనసాగిస్తోంది. ఫలితంగా పాక్ గూఢచార విభాగం పొదార్థికంగానూ యితర ప్రమాణాల రీత్యానూ కూడా ఎంతో "మెరుగుదల" సాధించగలిగింది. ఏనాడూ పది లక్షల డాలర్లకు మించని ఐ .ఎస్.ఐ. బడ్జెట్ యీ పరిణామం తర్వాత విపరీతంగా పెరిగిపోయింది. 200 కోట్ల డాలర్లకు మించిన ద్రవ్యం-ఆయుధాల సరఫరాలు ఐ. ఎస్. ఐ. చేతిమీదుగా ముజాహిదీన్‌లకు చేరుతూ వుండేవి.

అయినప్పటికీ-ముజాహిదీన్‌లకు నిధులు చేరవేసినప్పటికీ, అత్యాధునిక ఆయుధాలు అందించినప్పటికీ సైనిక పర్యల్లో ప్రత్యక్షంగా జోక్యం కల్పించుకున్నప్పటికీ - ఆఫ్గానిస్తాన్‌ల పాక్ సైనిక గూఢచారి విభాగం తలపెట్టిన లక్ష్యాలేమీ సాధ్యం కాకుండాపోయాయి.

-కిరీల్ గియోర్గియేవ్

వినూమన్కడ్ X శ్రీకాంత్

పూర్వపు క్రికెట్ ఆటగాడు వినూమన్కడ్‌కు, ప్రస్తుత క్రికెటర్ కె. శ్రీకాంత్‌కు కొన్ని విషయాల్లో కారణాలు ఏమైనా కానీయండి పాకిస్తాన్ క్రికెట్ జట్టును పాకిస్తాన్‌లో ఓడించడం సంగతి అటుంచి, టెస్ట్ సిరీస్ డ్రా చెయ్యడమే మన విజయంగా ఇతర దేశాల క్రికెట్ జట్లు భావిస్తాయి.

1954-55లో వినూమన్కడ్ కెప్టెన్‌గా పాకిస్తాన్‌లో పర్యటించిన భారత్ జట్టు ఆ టెస్ట్ సిరీస్‌ను డ్రా చేసింది. ఈ పర్యటన తరువాత ఆయనను కెప్టెన్‌గా తొలగించారు. అలాగే శ్రీకాంత్ సారధ్యంలో 1989-90లో పాకిస్తాన్‌లో పర్యటించిన భారత్ జట్టు కూడా అన్ని టెస్ట్‌లను డ్రా చేసింది. ఈ పర్యటన తరువాత శ్రీకాంత్‌ను కూడా కెప్టెన్‌గా తొలగించారు. తరువాత న్యూజిలాండ్ పర్యటించే జట్టులోనే ఆయనకు స్థానం లభించలేదనుకోండి. వినూ మన్కడ్, శ్రీకాంత్ ఇద్దరూ కూడా ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్ కావడం విశేషం.

అలాగే వినూమన్కడ్‌ను కెప్టెన్‌గా తొలగించిన తరువాత, హైదరాబాద్‌కు చెందిన గులాం అహ్మద్ భారత్ జట్టు కెప్టెన్‌గా ఎంపికయ్యారు. శ్రీకాంత్‌ను కెప్టెన్‌గా తొలగించిన తరువాత భారత జట్టు కెప్టెన్‌గా హైదరాబాద్‌కే చెందిన అజరుద్దీన్ ఎంపిక కావడం విశేషం.

శరవేగంతో అర్ధశతకం

భారత క్రికెట్ ఆటగాళ్లలో టెస్ట్ పోటీలో అతివేగంగా హాఫ్ సెంచరీ చేసిన ఘనత సలీం దురానీకి చెందుతుంది. 1964లో భారత్-ఇంగ్లాండ్ దేశాల మధ్య కాన్పూర్‌లో జరిగిన క్రికెట్ టెస్ట్‌లో దురానీ కేవలం ఇరవై తొమ్మిది నిమిషాల్లో హాఫ్ సెంచరీ చేశాడు.

అంటే యాభై పరుగులు చేయటానికి దురానీకి పట్టుమని అరగంట కూడా పట్టలేదన్నమాట! దటీజ్ దురాని.

ప్రత్తి - చేనేత పరిశ్రమ

అవసరాలకు మించి ప్రత్తి అదనంగా పండిందని, రైతులకు లాభసాటి ధరలు రాబట్టడానికి ప్రత్తిని విదేశాలకు ఎగుమతి చేయాలన్న ప్రతిపాదనకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది.

ప్రత్తి ఎగుమతికి ప్రభుత్వం అంగీకారాన్ని ప్రకటించిన తర్వాత ప్రత్తి ధరలు పెరుగుదల వలన రైతులెంతగా లాభించారో తెలియరాలేదు. కాని ప్రత్తి ఎగుమతిని చేపట్టిన సంస్థలు, లేదా దళారులు లాభించటం జరుగుతున్నది.

ప్రత్తి ఎగుమతులను ప్రోత్సహించుటకై ఎగుమతిదారులకు ఎగుమతి ధరపై 8 శాతం ఎగుమతి ప్రోత్సాహక ద్రవ్యం ఇవ్వబడుతున్నది. ప్రత్తి చేలు ధర రు. 8000 లుగా అంచనా వేసిన యెడల ఎగుమతి దారులకు ముట్టే "క్యాషు కాంపెన్సేటరీ అలవెన్సు" 64 కోట్ల రూపాయలకు పైగా ఉంటుంది.

ప్రత్తి పంట ప్రతి సీజనులో ఒకే రకంగా ఉండదు. ఒక సీజన్‌లో పంట దిగుబడి అధికంగా ఉండవచ్చును. మరొక సీజనులో పంట దిగుబడి బాగా పడిపోవచ్చును. అందుకు అనేక కారణాలున్నాయి. ప్రత్యేకించి ప్రకృతి తోడ్పాటు అన్నివేళలా అనుకొన్నట్లు, లేదా ఆశించినట్లు ఉండదు. ఒక సీజనులో అభించగలదన్న పంట దిగుబడి అంచనాను ఆధారం చేసుకొని, ప్రత్తియొక్క ఎగుమతి దిగుమతి విధానాన్ని ప్రవేశపెట్టడం సరికాదు. అందులోను ప్రత్తి తయారు వస్తువు కాదు. ముడి వస్తువు మాత్రమే. అందువల్ల దాని వినియోగాన్ని గూర్చిన విధానం అతి జాగ్రత్తగా రూపొందించాల్సిన అవసరం వుంది.

ప్రభుత్వం రూపొందించే విధానం ప్రత్తిని పండించే రైతులకు లాభసాటిగా ఉండాలన్న ప్రతిపాదనను అందరూ అంగీకరిస్తున్నారు. అదే విధంగా వినియోగదారుని క్షేమాన్ని కూడా కాపాడవలసిన ధర్మం ప్రభుత్వంపై ఉంది. అటు ఉత్పత్తిదారులు, ఇటు వినియోగదారులు అసంతృప్తి జెందని పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టాలి.

నూలు ఉత్పత్తికి ప్రత్తి ముడి వస్తువు కాగా, ఆ నూలు చేనేత పరిశ్రమకు ప్రధానమైన ముడివస్తువు. ప్రత్తి పరిశ్రమ లాభసాటిగా ఏని చేయటానికి, ప్రధానమైన ముడివస్తువు, చాలినంతగా, సమయంలో న్యాయమైన ధరకు అందుబాటు కావల్సి ఉంటుంది. ఈ ప్రధానమైన అంశాన్ని గుర్తించి, అందుకు అనువైన అర్థవంతమైన కార్యక్రమాన్ని పరిపాలకులు చేపట్టాలి. ఈనాడు మన ప్రభుత్వం పలుచోట్ల ఎదుర్కొనుచుండిన విపత్కర పరిస్థితులకు మూలం అమలులో వున్న అనేక పథకాల వల్ల, లేదా నిర్వహించబడుచున్న కార్యక్రమాల వల్ల ఆర్థిక అసమానతలు తొలగిపోవటానికి బదులు, కొట్టొచ్చినట్లు అవి పెచ్చుపెరిగిపోతున్నాయి. మన ఈనాటి చాలా చిక్కులకు దారితీస్తున్న ఈ ఆర్థిక అసమానతలను అదుపులో పెట్టాలి. కొందరికి కొంత కష్టం కలుగవచ్చును.

దురదృష్టవశాత్తు మన ప్రణాళికలు అందుకు తోడ్పడటం లేదు. మనం అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు అందుకు భిన్నంగా వున్నాయి. మనం అమలుచేస్తున్న ఎగుమతి దిగుమతి విధానాల ఫలితాలు విడ్డూరంగా ఉన్నాయి. నోరులేనివారు నలిగిపోతున్నారు

సాలుకు నాలుగుకోట్ల కేజీల ప్రత్తి నూలును, 10 లక్షల ప్రత్తి - పొడవు పింజగల ప్రత్తి - బేళ్లను ఎగుమతి చేయటానికి ప్రభుత్వం అంగీకరించింది. జవుళి మిల్లుల రైతుల సమిష్టి ప్రయోజనం కోసం ప్రవేశపెట్టబడిన ఈ పథకం - ఆ వర్గాలు రెండు ఎంతవరకు ప్రయోజనం పొందుచున్నాయో ! అంకెల ఆధారంతో నిరూపించటం అంత తేలిక కాదు. కాని ఎగుమతి దారులు మాత్రం ప్రభుత్వ బొక్కసం నుండి సరాసరి కోట్ల రూపాయల "క్యాషు కాంపెన్సేటరీ అలవెన్సు" పేరుతో పొందకలుగుచున్నారు.

ప్రభుత్వం అనుసరిస్తున్న అనాలోచితమైన పద్ధతి వల్ల - ఈ రెండు మాసాల్లో ప్రత్యేకించి సన్నం, అతి సన్నం నూళ్ల ధరలు పెరిగిన తీరును గమనిస్తే - చేనేత పారిశ్రామికులకు జరుగుచున్న అన్యాయం విదితమవుతున్నది.

వదిపొనులనూలు (4.54 కేజీలు)	జనవరి	ఫిబ్రవరి
నెం. 40రు	రు.215	రు.250
నెం. 60రు	రు.400	రు.435
నెం. 80రు	రు.530	రు.600
నెం.100రు	రు.675	రు.775

చేనేత పారిశ్రామికులను సంతృప్తి పరచాలన్న ఆలోచనతో అయివుంటుంది. నెం. 1 రు నుండి నెం. 60రు వరకు చిలపల నూలు (ప్యాంక్ యూరన్) ఎగుమతిని నిషేధించామని కేంద్రం ప్రకటించింది.

ఎగుమతి కోసం నిర్ణయించబడిన 40 మిలియన్ల కేజీల నూలు కోటా తగ్గించబడలేదు. అనగా నెం.1రు నుడి నెం.60రు వరకు మరమగ్గాలు వినియోగించే కండెల నూలు ఎగుమతిపై నిషేధం లేదు.

చేనేత పరిశ్రమ వినియోగానికి మిల్లులు మార్కెట్లకు విడుదల చేసే నూలులో 50 శాతం "చిలపల నూలు" అయివుండాలి చట్టప్రకారం మిల్లులపై ఈ షరతును విధించడమే జరిగింది తప్ప, అమలు జరగటం లేదు. ప్రభుత్వం విధించిన షరతును ఉల్లంఘిస్తున్న మిల్లులను ప్రాసిక్యూట్ చేసిన సందర్భం ఒకటి కూడా లేదు. ఈ కారణంగా "చిలపల నూలు" ఉత్పత్తి సాలు సాలుకు పడిపోతున్న చిదరాలు షెక్ స్టయిల్ కమీషనర్ ప్రకటిస్తూనే ఉన్నారు.

మన దేశంలో వున్న 11 లక్షల చిల్లర మరమగ్గాల వినియోగమునకు సాలుకు 2 వేల మిలియనుల కేజీల కండెలు నూలు కావాలి. అంతమేరకు "కండెలు నూలు" సరఫరా అయ్యే అవకాశం లేదు సరికదా, కండెల నూలు ఎగుమతి యగుచున్నదని ప్రభుత్వం ప్రకటిస్తూ ఉన్నది. అందువల్ల చేనేత పరిశ్రమ వినియోగానికి మార్కెట్టులోకి వస్తున్న చిలపల నూలు హెచ్చుభాగాన్ని మరమగ్గాలు చట్టబద్ధమైనా, స్వేచ్ఛగా వినియోగిస్తున్నాయని ప్రణాళికా సంఘమే ఇటీవల అంగీకరించింది. ఆ కారణముగా నెం.1రు నుండి నెం.60రు వరకు గల చిలపల నూళ్ల ధరలు విపరీతంగా పెరుగుచున్నాయి. ఇక నెం.61 రు నుండి పైబడిన అన్ని నెంబర్ల చిలపల నూలును 40 మిలియన్ల కేజీల మేరకు ఎగుమతి చేసుకొనే అవకాశం ఉంది కదా - ఆ ప్రకారం సన్నం, అతి సన్నని చిలపల నూళ్ల ఎగుమతులు అంతులేకుండా సాగిపోతున్నందున, వాటి ధరలు మన దేశంలో చుక్కలు చూస్తున్నాయి. ఇంకెంత వరకు వాటి ధరలు పెరుగుతాయో ఎలా ఊహించడం ?

రెట్టింపుగా పెరిగిన నూళ్ల ధరలు తగ్గకపోగా వాటిపై జనవరి, ఫిబ్రవరి నెలలో పది పౌనుల (4.54 కేజీలు) కట్టకు రు. 25ల నుండి రు. 100 ల వరకు ధరలు పెరిగినాయి. ఇంత ఘోరం ఇంతకు ముందెన్నడూ జరగలేదు. దేశంలో వాడకం అయ్యే బట్టలలో అధిక భాగం రంగు బట్టలు - ఎగుమతి అయ్యేవి - దేశంలో వినియోగం అయ్యేవి - అవన్నీ సన్నని, అతి సన్నని నూళ్లతో తయారగుచున్నవి.

నూళ్ల ధరలు అందుబాటులో లేకుండాపోయాయి. ఇక రంగుల ధరలు మరీ మండిపోతున్నాయి.

నూలు మాత్రమే కాదు. మన రంగులు విదేశాలకు, ప్రత్యేకించి జర్మనీ, జపాన్‌కు మరియు ఇతర దేశాలకు స్వేచ్ఛగా ఎగుమతి కాబడుచున్నాయి. మనకు రంగులు జర్మనీ, జపానుల నుండి బాగా దిగుమతి అయ్యేవి. ఇప్పుడు ఆ దేశాలు వాతావరణ కాలుష్యం కారణంగా రంగుల ఉత్పత్తిని తగ్గించటంతో, మన దేశం నుండి ఆ దేశాలకు రంగులు, రసాయనాలు ఎగుమతి అవుతున్నాయి.

వివిధములైన చేనేత బట్టల ఉత్పత్తిని మరమగ్గాలు స్వేచ్ఛగా ఆక్రమించ కలిగినప్పటికీ, ఇప్పటికీ కొన్ని ఎగుమతి రకాల బట్టలను, రంగు చీరెలు (అంచులు, కమ్ములు, చీరమధ్య భాగాలలో డిజైనులు కలవి) మరమగ్గాలు పూర్తిగా ఆక్రమించలేకుండా ఉన్నాయి. మరమగ్గాలు నాలుగు రకాల నాడులను మాత్రమే ఉపయోగించగలుగుతున్నాయి. అంతకు మించి "నాడులను" మరమగ్గాలు ఉపయోగించగల స్థితిలో ప్రస్తుతం లేవు. అట్టి రకాలు రంగు బట్టలు ఉత్పత్తి చేతిమగ్గాల స్వాధీనంలో ఉంది. నూళ్ల ధరలు చుక్కలు చూస్తూ, రంగుల ధరలు అందుబాటులో లేకపోవటం, కావలసిన కొన్ని రంగులు అసలు లభించకపోవటంతో, వాటి వినియోగంపై ఆధారపడిన చేనేత పారిశ్రామికుల బ్రతుకు బండలై పోతున్నది.

నూళ్లను, ప్రత్తిని ఎగుమతి చేస్తూ దళారుల జేబులు నింపడం మానేసి, ఆ నూళ్లను ప్రభుత్వం కొని, చేనేత పరిశ్రమకు సరఫరా చేసి, ప్రభుత్వానికి కావలసిన బట్టలు ఉత్పత్తి చేయించుకోవచ్చును. అలానే మిగులు ప్రత్తి ఉంటే రైతుల నుండి గిట్టుబాటు ధరలకు కొని, ప్రభుత్వ ఆర్థిక సహాయంతో నడుస్తున్న సహకార నూలు మిల్లులకు, జాతీయం చేయబడిన జవుళి మిల్లులకు (ఎన్. టి. సి.) అందజేసి, నూలును, బట్టలను ఉత్పత్తి చేయించవచ్చును. ముడి వస్తువులైన ప్రత్తిని, నూలును ఉద్యోగ కల్పనకు వినియోగించి, బట్టలను ఎగుమతి చేయటానికి వసతులు కల్పించాలి. అందువల్ల అందరూ లాభిస్తారు.

-పి.వి.ఆర్. అప్పారావు

పిరమిడ్ల ద్వారా రోగనివారణ

తమ రాజుల శరీరాలను, నిధి నిక్షేపాలను పిరమిడ్లలో భద్రపరచిన ప్రాచీన ఈజిప్టు దేశస్తుల పద్ధతిని ఆధారంగా తీసుకొని ఒక సీనియర్ ఐ.పి.ఎస్. అధికారి ఒక కొత్త ఉపాయాన్ని కనిపెట్టాడు. తాను రూపొందించిన పిరమిడ్, హైపర్ టెన్షన్ ఇన్‌సోమ్నియా (నిద్రపట్టకపోవడం) వంటి రుగ్మతలను నయం చేయడమే కాక మొక్కల పెరుగుదలకు కూడా దోహదం చేస్తుందని, పౌర విమానయాన మంత్రిత్వ శాఖలో అదనపు కమిషనర్ (క్షణ)గా పని చేస్తున్న ఆ అధికారి చంద్రలాను సత్పథి చెప్పారు.

ఈ పిరమిడ్‌లో తయారయ్యే 'కాస్మిక్ ఎనర్జీ' (విశ్వశక్తి) వల్ల శారీరక, మానసిక రుగ్మతలతో బాధపడుతున్న రోగులను బాగు చెయ్యవచ్చని ఆయన అన్నారు.

సత్పథి రెండు దశాబ్దాలుగా జ్యోతిష్య శాస్త్రాన్ని, అతీంద్రియ శాస్త్రాలను అధ్యయనం చేస్తున్నారు. ఒక నమూనా పిరమిడ్‌ను రూపొందించి పరీక్షించి చూడగా మానసిక, శారీరక రుగ్మతలను నయం చేయడంలో అది అద్భుతమైన ఫలితాలను ఇచ్చినట్టు తెలిందట!

ఈ పిరమిడ్‌ను తగిన కొలతలతో నికెల్ రాడ్‌తో తయారు చేశారు. దీని ఎత్తు 1.8 మీటర్లు. ఈ పిరమిడ్ కొన కొంత ఎత్తులో శక్తి క్షేత్రాన్ని సృష్టిస్తుంది.

ఈ నమూనా పిరమిడ్‌ను యాభై అరు డిగ్రీల కోణంతో ఉత్తర దక్షిణ ధృవాల వైపు నిర్మించారు. రోగులు దీని వెనుక వున్న తలుపు ద్వారా లోపలికి ప్రవేశిస్తారు.

రోజుకు ఇరవై నిమిషాల చొప్పున వారం రోజుల పాటు ఈ పిరమిడ్‌లో గడిపిన రోగులకు సత్ఫలితాలు కనిపించాయని సత్పథి తెలిపారు.

యోగానికి పిరమిడ్లకు సానుకూలమైన పరస్పర సంబంధం వున్నట్టు తన ప్రయోగాల క్రమంలో తేలినట్టు అయన చెప్పారు. మనిషి యోగ స్థితి (వేలపై కూర్చొని మోచేతులను మోకాళ్లపై పెట్టడం)లో వున్నప్పుడు త్రిభుజాకారంలో వుంటాడని, ఈ రూపానికి పిరమిడ్ల పార్శ్వ భాగాల రూపానికి కొంత పోలిక వుందని అయన అన్నారు.

విలేజ్ అసిస్టెంట్ల సంఖ్య పెంచాలి

గ్రామీణ ప్రజలకు, రైతాంగానికి గ్రామాధికారుల కబంధ, కర్కశ, ముష్కర హస్తాలనుంచి విముక్తి కల్పిస్తున్నామనే, నినాదంతో 1984 జనవరిలో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం, గ్రామాధికారుల వ్యవస్థను రద్దుచేసింది. గ్రామాలలో పెత్తందారులుగా పలామణీ అయ్యే గ్రామాధికారుల, తోకలు కత్తిరించినందుకు, రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో ముఖ్యంగా తెలంగాణాలో ప్రజలు ఆనందోత్సాహాలతో పండుగలు చేసుకున్న సందర్భా

కడుపులో హెరాయిన్

ఫ్రాంక్‌ఫర్ట్, మార్చి 8: మత్తుపదార్థాలను పశ్చిమజర్మనీలోనికి స్మగ్లింగ్ చేయటానికి ప్రయత్నించి 17 మంది నైజీరియా దేశస్థులు 860/ కండోమ్స్, చిన్నరబ్బరు తిత్తులలో హెరాయిన్‌ను నింపి, కడుపులో దాచుకున్న వీరు పట్టుకున్నట్టు ఫ్రాంక్‌ఫర్ట్ కస్టమ్స్ అధికారులు చెప్పారు.

వారు మొత్తం 10కిలోల హెరాయిన్ మింగినట్టు ఎక్స్‌రే లద్వారా దానిని కనుగొన్నట్టు అధికారులు తెలియజేశారు. మార్చి 1నుండి నైజీరియా దేశస్థులను ఒక్కొక్కరిని అదుపులోకి తీసుకుంటున్నారు.

వీరు లాగోస్ బ్యాంకాక్ కేంద్రంగా ఉన్న అంతర్జాతీయ మాదకద్రవ్యాల స్మగ్లింగ్ ముఠాకు చెందినవారని అధికారులు చెప్పారు.

దక్షిణమధ్యరైల్వే
టెండరునోటీసు

నం.3/90 తేది:21-2-1990

సీనియర్ డివిజనల్ ఇంజనీర్/డబ్లింగ్ /తాండూరు

ఈ దిగువ తెలిపిన పనికి సంబంధించిన సీలువేసిన టెండర్లు సీనియర్ డివిజనల్ ఇంజనీర్ (డబ్లింగ్) తాండూరు వారికి 6-4-1990 నాడు మ. 3.0 0 గం. వరకు కోరబడుచున్నవి.

వరుస సంఖ్య	పనిపేరు	అంచనా విలువ రూ.	చెల్లించవలసిన ధరవత్తుసొమ్ము రూ.
	వికారాబాద్-వాడిసెక్షన్‌లమీద తాండూర్ మాల్కెడ్ రోడ్ జంట మార్గం పేయుట		
1.	Supply and stacking of 50mm size hard stone ballast other than lime stone alongside the proposed track between Tandur-Mantathi Stations between Ch. 3768M to Ch. 4520M	16,89,800/-	20,000/-
2.	Supplying and Stacking of 50mm size hard stone ballast other than lime stone alongside the proposed track between Kurukunta - Nawandgi Stations between Ch. 20824M to Ch. 27375M	16,43,200/-	20,000/-

NOTE:Chainages for the above two works reckon from C. L. of Malkhaid Road Station

టెండర్లు సీనియర్ డివిజనల్ ఇంజనీర్(డబ్లింగ్), ఎన్.సి. రైల్వే, తాండూరువారి కార్యాలయంనుండి పొందిన నిర్ణీతఫారములందే వుండవలెను. టెండరు పేపరు సెట్టు ఒక్కంటికి స్వయంగా రూ. 31.85లను చెల్లించి 4-4-90 సా. 5.00 గం.ల వరకు లేదా పోస్టుద్వారా రూ. 41.85లను చెల్లించి 26-3-1990 వరకు పొందవచ్చును. ఈసొమ్మును డివిషనల్ క్యాషియర్(పే)/సికింద్రాబాద్, గుంతకల్, హుబ్లీ, మరియు విజయవాడ లేదా దక్షిణమధ్యరైల్వేకి చెందిన ఏ స్టేషన్ మాస్టర్‌కైనా చెల్లించి పొందిన నగదురసీదును టెండరుఫారం జారీకై పంపు అభ్యర్థనతో జతచేయవలెను. ఈ కార్యాలయంనకు నేరుగా చేయు చెల్లింపులు అంగీకరించబడవు. ఈ సొమ్ము తిరిగి ఇవ్వబడదు.

(ఎ)టెండర్లు 6-4-1990 నాడు 3. గం. వరకు అందుకోబడును.
(బి)6-4-1990నాడు మ. 3.30 గం.లకు తెరువబడును.

(సం) సీనియర్ డివిజనల్ ఇంజనీర్(డబ్లింగ్)
దక్షిణమధ్యరైల్వే, తాండూరు.

PUB No. 775/89-90

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

కమీషనర్ ఆఫ్ ఇండస్ట్రీస్ కార్యాలయం
ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్

No.709/Desk.26(2)/88 తేది:26-2-1990

బహిరంగ వేలం నోటీసు

పనికిరాని సుమేగా మోపెడ్లను (9 నంబర్లు) కమిషనర్ ఆఫ్ ఇండస్ట్రీస్, ఆంధ్రప్రదేశ్ చిరాగ్ అలీలేన్, హైదరాబాద్, వారి ఆవరణలో ఘోరా క్రింద తెల్పిన నిబంధనలకులోబడి, 12-3-90నాడు మ. 2 గంటలకు బహిరంగ వేలములో అమ్మబడును.

(1) ఈ వేలంలో పాల్గొనదలచిన ఆసక్తిగల పాటదారులు, దరావత్తుసొమ్ము క్రింద రూ.100/-లను అసిస్టెంట్ డైరెక్టర్ వారివద్ద 12-3-1990 (సోమవారం) నాడు మ. 2 గం.లకు నగదుగా చెల్లించి, తమ పేరును నమోదు చేయించుకోవలెను. దరావత్తు సొమ్ము చెల్లించనివారికి వేలంలో పాల్గొనేందుకు వీలుండదు.
(2) విజయంపొందని పాటదార్లకు వేలం ముగిసిన వెంటనే దరావత్తుసొమ్ము వాపసు చేయబడును.
(3) హెచ్చుపాటదారుని పేర్న వేలం ఖరారు చేయబడును.
(4) కమిషనర్ ఆఫ్ ఇండస్ట్రీస్ మరియు లేదా వేలంను నిర్వహించే అధికారి ఏ కారణం తెలియజేయనవసరం లేకుండా హెచ్చుపాటను పూర్తిగా గాని, లేదా పాక్షికంగాగాని అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు అధికారం కల్గివున్నారు. వీరినిర్ణయాన్ని న్యాయస్థానంలో సవాలుచేసేందుకు వీలులేదు.
(5) ఈ సుమేగా మోపెడ్లు 3 విడివిడి లాట్లుగా, (ఒక్కొక్కలాటులో 3 మోపెడ్లు వుంటాయి) వేలం వేయబడును.
(6) హెచ్చుపాటదారుడు వేలం ముగిసిన వెంటనే పాటమొత్తంలో 25% సొమ్మును అక్కడికక్కడే చెల్లించి, మిగిలిన సొమ్మును పాటను అంగీకరించినట్లు సమాచారం అందిన సమయం నుండి 24 గంటలలోగా చెల్లించవలెను. పాట మొత్తాన్ని పూర్తిగా చెల్లించినప్పుడు మాత్రమే వాహనములు అందజేయబడును.
(7) హెచ్చుపాటదారుడు పూర్తి మొత్తాన్ని 24 గంటలలోగా చెల్లించకపోయిన పక్షంలో అతడు చెల్లించిన పాట మొత్తంలోని 25% సొమ్ము మరియు దరావత్తుసొమ్ము ప్రభుత్వపరం చేయబడును.
(8) ఈ వాహనములు **"ఉన్నచోటనే ఉన్న విధంగానే"** అనువద్దతిమీద అమ్మబడుమ.
(9) పాటమొత్తంమీద అమలునందున్న నిబంధనలమేరకు ఆ తేదీనాటికి వర్తించే ఏ.పి.డి.ఎస్. టాక్సు, సర్చార్జి, టర్నోవర్ టాక్స్ మరియు యితర పన్నులు విధించబడును.
(10) ఈ అమ్మకం హైదరాబాద్ మరియు సికింద్రాబాద్ జంటనగరాల పరిధిలో జరిగినట్లు పరిగణించబడును.
(11) సుమేగా మోపెడ్లను ఏ పనిరోజుననైనా ఉ. 10.30 గం. మరియు సా. 5 గం.ల మధ్య తనిఖీ చేసికొనవచ్చును.
(12) పై నిబంధనలో దేనికైనా పాటించనిపక్షంలో వేలంలో పాల్గొనకుండా అనర్హులుగా చేయబడును.

కమీషనర్ అఫ్ ఇండస్ట్రీస్

తెలుగుసమాచారం Ro.No.250/Ad1/C2/90

Printed and Published for Nageswara Rao, Estates Ltd., by S. Nageswara Rao, at the Andhra Patrika Press, 1-2-365/5, Gaganmahal, Domalguda, Hyderabad-29. Editorial Adviser: S. Radhakrishna, Editor: C.V. Rajagopal Rao [Hyderabad], Phones: Business: 68092, Editorial: 68037

భారతరైల్వేస్థాయీపత్రంపై జరిగిన సదస్సులో దక్షిణమధ్యరైల్వేజనరల్ మేనేజర్ శ్రీ ఆర్. నరసింహన్ ప్రసంగిస్తున్న దృశ్యం.

ఆందోళనలతోరైల్వేఆస్తులనష్టం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 8: ఆందోళనకారుల చేతుల్లో ప్రతీఏటా కొట్లాది రూపాయల రైల్వే ఆస్తులు ధ్వంసం అవుతున్నాయని దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజరు శ్రీ నర్సింహం అన్నారు.

ఆయన బుధవారంనాడిక్కడ రైల్ నిలయంలో భారత రైల్వే బోర్డు విడుదల చేసిన భారతరైల్వే ప్రతిపత్తితెలిపే పత్రం (స్టేటస్‌పేపర్) పై చర్చాగోష్ఠిని ప్రారంభిస్తూ ప్రసంగించారు.

విద్యుత్ సరఫరాలో కోత విధించిన మున్సిపాల్టీలు, నీటిసరఫరాలో జాప్యంచేసిన ఆందోళనకారులు రైల్వే ఆస్తులు ధ్వంసం చేస్తున్నారని, రైల్వేను ప్రజలు ఆస్థిగా గుర్తించి ఆస్థిని రక్షించాలని ఆయన కోరారు. వివిధ సమస్యలపై ఆందోళనలు చేస్తున్న ఆందోళనకారులు కొన్ని సందర్భాలలో రైల్వే పట్టాలను సైతం ధ్వంసం చేస్తున్నారని, ఇలాంటిసమయాల్లో సమాచారం తెల్పుకోవడములో అధికారులు ఏమాత్రం విఫలమైన వేలాది మంది రైల్వే ప్రయాణికుల ప్రాణాలకు అపాయం జరిగే అవకాశం కూడా ఉందని శ్రీ నర్సింహం అన్నారు.

రైల్వే ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించడంలో రైల్వే బోర్డు ఎప్పటికప్పుడు కొత్తకొత్త పథకాలు రూపొందిస్తున్నదని ఆయన తెలిపారు.

రైల్వే మార్గం విద్యుదీకరణ, ఓవర్ బ్రిడ్జిలు, లెవల్‌క్రాసింగ్‌లు తదితర సౌకర్యాలు కల్పించడం కోసం రైల్వే 35 వేల కొట్ల రూపాయలు ఖర్చు చేసిందనికూడా ఆయన తెలిపారు.

ఇదిలావుండగా భారతరైల్వే ప్రతిపత్తిని తెలిపేందుకు భారతరైల్వే మంత్రిత్వ శాఖ రైల్వేబోర్డు రూపొందించినపత్రంపై శ్రీ నర్సింహం చర్చాగోష్ఠిని ప్రారంభించారు. ఈ గోష్ఠికి దక్షిణమధ్యరైల్వే అసిస్టంట్ జనరల్ మేనేజరు శ్రీ ఎన్.హెచ్.బాబు అధ్యక్షతవహించారు. ఈ చర్చాగోష్ఠిలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

ఎ.పి. ఎక్స్‌ప్రెస్‌ను నాంపల్లికి పొడగించాలి

సికింద్రాబాద్‌నుంచి న్యూఢిల్లీకి నడుపుతున్న ఆంధ్రప్రదేశ్ ఎక్స్‌ప్రెస్ రైలును సికింద్రాబాద్, తిరుపతిల మధ్యనడుస్తున్న కృష్ణాఎక్స్‌ప్రెస్‌రైలును హైదరాబాదునుంచి నడుపాలని పలువురు వక్తలుకోరారు.

భద్రాచలం నుంచి కొవ్వూరుల మధ్య రైల్వేలైను వేయడానికి గతంలో సర్వే జరిగినా ఇంతవరకు లైను వేయలేదని, సర్వేజరిపి భద్రాచలం,కొవ్వూరుల మధ్య వెంటనే లైను వేయాలని రైల్వే బోర్డును కోరారు.

సికింద్రాబాద్,బొంబాయిలమధ్య నడిచేరైళ్లలో ఎ.సి. స్లీపర్‌కోచ్‌లను పెంచవల్సిన అవసరంకూడా ఉందని, ప్రస్తుతం ఉన్న ఎ.సి స్లీపర్‌కోచ్‌లు పెరుగుతున్నర ద్దికి సరిపోవడంలేదని వక్తలు అభిప్రాయపడ్డారు. రైల్వేస్టేషన్లలోని ఫరపోరశాలల్లో సిబ్బందిని కమిషన్ పద్ధతిపై నియమించడంవల్ల ఫరపోరశాలల నిర్వహణలో ఎన్నో అవకతవకలు జరుగుతున్నాయని, అవకతవకలు నిరోధించడానికి క్యాంటిన్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తే బాగుంటుందని వక్తలు అభిప్రాయపడ్డారు.

పలు స్టేషన్లలోని ప్లాట్ ఫారంలుకూడా సరిగాలేవని, ప్లాట్‌ఫారంలు వేయడంలో కూడా రైల్వేలు విఫలమవుతున్నాయని వక్తలు అన్నారు.

ప్రతిపత్తిపత్రం విప్లవాత్మకమైనచర్య

భారతరైల్వేచరిత్రలో మొట్టమొదటిసారిగా రైల్వేబోర్డు, రైల్వేమంత్రిత్వ శాఖ ప్రతిపత్తి పత్రం ప్రచురించడం ఒక గొప్పవిప్లవాత్మకమైనమార్పు అని కాంగ్రెస్ పార్టీకి చెందిన లోక్‌సభ సభ్యుడు శ్రీ పి.నర్సారెడ్డి అన్నారు. ఆయన ప్రతిపత్తి పత్రంపైజరిగిన చర్చాగోష్ఠిలో పాల్గొంటూ రైల్వే మంత్రిగా ప్రముఖ కార్మిక నాయకుడు శ్రీ జార్జ్ ఫెర్నాండేజ్ ఆశాఖకు న్యాయం చేకూరుస్తారని ఆయన అభిప్రాయపడ్డారు.

ఈ గోష్ఠిలో రైల్వేల సాంకేతికాభివృద్ధి నెట్‌వర్క్‌విస్తరణ, ఆర్థికాభివృద్ధి పెట్టుబడుల మార్గాలు , ట్రాఫిక్ పాలసీ ప్రయాణికుల సౌకర్యాలు, తదితర అంశాలపై చర్చజరిగింది. ఒక్కో అంశంపై ఆ శాఖాధికారులు చర్చను శాఖలవారిగా ప్రారంభించారు. ఈ చర్చల్లో ప్రముఖ సంఘసేవకులు, పార్లమెంటు సభ్యులు, ప్రోఫెసర్లు పాల్గొన్నారు.

తాడిపత్రిబంద్

తాడిపత్రి, మార్చి 8: గత ఆదివారంనాడు శ్రీ దివాకర రెడ్డి అనుచరుడు శ్రీ వైకుంఠప్రసాదునాయుడుపై జరిగిన బాంబుదాడికి నిరసనగా తాడిపత్రి పట్టణంలో మంగళవారంనాడు పట్టణ ప్రజలు బంద్ పాటించారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాలయాలు, బాంకులు, దుకాణాలను మూయించారు. వాహనాల రాకపోకలు స్తంభించాయి. బంద్‌లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని డి.ఎస్.పి. శ్రీ టి.కృష్ణారెడ్డి తెలియచేశారు.

మంత్రి పరామర్శ

తన అనుచరుడు శ్రీ ప్రసాదు తీవ్రంగా గాయపడి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న తన అనుచరుడు శ్రీ ప్రసాదును మంత్రి శ్రీ జె.సి.దివాకరరెడ్డి ఆసుపత్రి కెళ్లి పరామర్శించారు. ఆయన వెంట పార్లమెంట్ సభ్యుడు, శాసనసభ్యుడు, మునిసిపల్ చైర్మన్ తదితర నాయకులు కూడా ఉన్నారు.

బాలికల సమస్యలపై బుధవారం వర్క్‌షాపును ప్రారంభించిన శ్రీమతి కృష్ణకాంత్, . ప్రక్కనే శ్రీమతి ఊర్మిళా చంద్రశేఖర్‌రెడ్డి

87నుండి 'రామడుగు' మండలాభివృద్ధితీరు

గంగాధర, మార్చి 8: బడుగు, బలహీన, నిరుపేద ప్రజానీకానికి ఉపాధి కల్పించడానికి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సహకారంతో 1987-88 సంవత్సరంలో 300 మందికి వివిధ వృత్తుల కొరకు రుణాలు ఇప్పించానని, కరీంనగర్ జిల్లా రామడుగు మండలాధ్యక్షులు శ్రీ దుర్గం రాజేశం తెలియజేశారు. 1988-89 సంవత్సరంలో డి.ఆర్.డి.ఎ., పాస్సా పథకం క్రింద 227 మందికి 2.50లక్షల రూపాయలు సబ్సిడీ రుణాలను ఇప్పించామని, 1989-90 సంవత్సరంలో తిర్మలాపూర్, దత్తోజపేట, గుండి, గోపాలరావుపేట, శ్రీరాములపల్లి గ్రామాలలో 3.50 లక్షల రూపాయల సబ్సిడీ రుణాలు ఇప్పించామని శ్రీ రాజేశం చెప్పారు. పలుగ్రామాల రైతులకు సహకారంగా 45 ఎకరాలలో మామిడితోటలు పెంపకానికి రుణాలు మంజూరు చేయించామని దేశాయిపేట రోడ్‌పై 'రోడ్యాం' నిర్మింపచేశామని, మండలంలో వివిధ గ్రామాలలో రోడ్లు నిర్మించడం, పాఠశాల భవనాల నిర్మాణం పూర్తి చేశామని శ్రీ రాజేశం తెలిపారు. జీవనధార పథకంలో 88-89 సంవత్సరంలో 35మంది షెడ్యూల్డ్ తరగతుల వారికి సామూహిక సేద్యపుబావులు త్రవ్వించామని, ప్రతి హరిజనకాలనీలో విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నామని, మండలంలో వివిధ గ్రామాలలో వృద్ధులకు, వితంతువులకు జోగినులకు పింఛన్‌లు మంజూరు చేయిస్తున్నామని, కరెంట్ కోత వల్ల అనేకమంది రైతులు నష్టపోతున్నారని ప్రస్తుతం ఉన్న మండలవ్యవస్థ సరైనదేనని, మండలాధ్యక్షుడు శ్రీ దుర్గం రాజేశం తెలియజేశారు.

సూపర్ స్పెషాలిటీఆస్పత్రి ప్రారంభం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 8: ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డా.సి.వి. రత్నం, హైదరాబాద్ హిమాయత్‌నగర్‌లో నెలకొల్పిన సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి "శ్రీ పద్మావతి ఆర్థోపెడిక్ అండ్ సర్జికల్ నర్సింగ్ హోమ్"ను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖామాత్యులు శ్రీ ఎన్.శ్రీనివాసులురెడ్డి బుధవారంనాడు ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రముఖ నేత్ర వైద్యనిపుణుడు డా.పి.శివారెడ్డి అధ్యక్షత వహించారు. సభలో పాల్గొన్న క్రీడలు, యువజన సర్వీసులశాఖామంత్రి శ్రీ వి.హనుమంతరావు మాట్లాడుతూ, డాక్టర్లు ధన సంపాదనే తమ ధ్యేయం కాకుండా బీద ప్రజలకు సాధ్యమైనంత వరకు ఉచితంగా తమ వైద్య సేవలను అందించాలని కోరారు.

ఆస్పత్రి అధిపతి డా.సి.వి.రత్నం అతిథులకు స్వాగతం పలుకుతూ ఒకరోజు పేదప్రజలకు ఉచిత వైద్యసౌకర్యాలు కల్పిస్తామని ప్రకటించారు. ఈ ఆస్పత్రి నిర్మాణంలో తమకు సహకరించినవారికి కృతజ్ఞతలు తెలిపారు.

సభకు అధ్యక్షత వహించిన డా.పి.శివారెడ్డి మాట్లాడుతూ డాక్టర్లు ప్రజాసేవకు అంకితం కావాలని, రోగుల నుండి డాక్టర్లు ధనం మాత్రమే ఆశించకుండా, వారి కృతజ్ఞతాభావాలను, అభిమానాన్ని పొందడానికి కృషిచేయాలని అన్నారు. ఉచిత ఆరోగ్య శిబిరాలు ఏర్పాటుచేయడంతోపాటు గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు ఆధునిక వైద్య సౌకర్యాలు అందుబాటులోనికి తేవడానికి మొబైల్ క్లినిక్‌లను నిర్వహించాలని డా.సి.వి.రత్నం దంపతులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

మంత్రి శ్రీ ఎన్.శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ ఆస్పత్రులు విస్తృతమైన వైద్యసౌకర్యాలను సామాన్యప్రజలకు అందించడానికి ఎంత కృషిచేస్తున్నా, పెరుగుతున్న అవసరాల దృష్ట్యా ఆ సౌకర్యాలు ప్రజలకు సరిపోవడం లేదని, ఈ బాధ్యతను ప్రైవేట్ ఆస్పత్రులు పంచుకొని ప్రైవేట్ రంగంలో తక్కువఖర్చుతో ప్రజలు ఆధునిక వైద్య సౌకర్యాలు పొందే అవకాశం కల్పించాలని కోరారు. ఆధునిక వైద్యసౌకర్యాలు ధనవంతులతోపాటు పేదప్రజలకు కూడా అందాలని ఆయన కోరారు.

కోటీన్నర రూపాయల వ్యయంతో విదేశాలనుండి దిగుమతి చేసుకొన్న ఆధునాతన వైద్యపరికరాలతో ప్రజలకు సేవ చేసే కార్యక్రమంతో ఈ ఆస్పత్రిని నెలకొల్పిన డా.సి.వి.రత్నం దంపతులు చేస్తున్న కృషిని శ్రీ శ్రీనివాసులురెడ్డి కొనియాడారు. వారి ప్రయత్నాలు సఫలం కావాలని ఆశీర్వదించారు.

ఈ సందర్భంగా ప్రముఖవైద్యులైన డా.చలపతిరావునాయుడు, డా.పి.శివారెడ్డి, ప్రొఫెసర్ వి.కె.నాయుడు, ప్రొఫెసర్ ఎన్.రామచంద్రరావులను సన్మానించి వారికి మెమొరిటోలను బహూకరించారు.

ప్రారంభోత్సవానికి విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అతిథులకు, ఆహ్వానితులకు డా.శ్రీమతి పద్మావతి రత్నం ధన్యవాదాలు తెలిపారు.

రైల్వే టికెట్ ఏజెంట్లకు కుంరాగారం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 8: దక్షిణమధ్యరైల్వేకు చెందిన ప్రత్యేక విజిలెన్స్ స్క్వాడ్ ఈ నెల రెండున కాచిగూడా, హైదరాబాద్ స్టేషన్లపై ఆకస్మిక దాడులు జరిపి రిజర్వేషన్ కౌంట్లెక్స్‌ల్లో ఆరుగురు చట్టవ్యతిరేక టిక్కెట్ ఏజంట్లను పట్టుకున్నారు. వీరిని 13వ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపర్చగా ఒక్కొక్కరికి 250 రూపాయల జరిమానాతోపాటు 15 రోజుల కఠినకారాగారశిక్ష విధించారు.

రసూల్‌పురాలో దౌర్జన్యం లేదు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 8: మహిళా అర్బనైజింగ్ కమిటీ రాష్ట్ర శాఖ కన్వీనర్ జె.రత్నకుమారి ఆరోపించినట్లు నగరంలోని రసూల్‌పురాలో గూండాలు స్వైరవిహారం చేయడం లేదని ఇందిరమ్మనగర్ బస్తీకమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రాంతంలో రాజకీయ దురుద్దేశ్యంతో, స్వార్థబుద్ధితో కొంతమంది నాయకులు మోసపూరిత ప్రకటనలు చేస్తున్నారని నిరాధారమైన ప్రకటనలను ప్రజలు నమ్మవద్దని వారు కోరారు.

"కమ్యూనిస్టు" కొరియాలో తండ్రికివారసుడు కొడుకే

సియోల్, మార్చి 8: ఉత్తరకొరియా అధ్యక్షుడు శ్రీ కిమ్ ఇల్ జంగ్ తన కుమారుడు శ్రీ కిమ్ జంగ్‌ఇల్‌కు అధ్యక్ష పదవిని వారసత్వంగా కట్టబెట్టగలడని దక్షిణకొరియా వార్తా సంస్థ రిపోర్ట్ ద్వారా తెలుస్తున్నది.

దక్షిణకొరియా వార్తా సంస్థ "యోనప్" ప్రభుత్వవర్గాలను ఉటంకిస్తూ, అత్యున్నత ప్రజాశాసనసభకు ఏప్రిల్‌లో జరిగే ఎన్నికల తర్వాత ఉత్తరకొరియాలో అధికార మార్పిడి జరుగుతుందని తెలియజేసింది.

గడువు కరిటే 6 నెలలముందే ఎన్నికలు నిర్వహించాలనే ఇటీవల తాజా నిర్ణయం నాయకత్వమార్పు చేందుతుందనే దానికి సూచన అని "యోనప్" తెలిపింది. 40 సంవత్సరాలుగా ఉత్తర కొరియాలో అధికారం చలాయించిన 77 సంవత్సరాల శ్రీ కిమ్, అధ్యక్షపదవిని కొడుకు వారసత్వంగా ఇచ్చిన పార్టీ ప్రధానకార్యదర్శి పదవిలో కొనసాగగలడని భావిస్తున్నారు.

తెలుగుమహాసభల కార్యక్రమం

బెంగుళూరు, మార్చి 8: తెలుగు విశ్వవిద్యాలయం అధ్వర్యాన మార్చి 10, 11, 12 తేదీలలో బెంగుళూరులో జరగనున్న మూడవ అఖిల భారత తెలుగు మహాసభలకు మరుకుగా సన్నాహాలు జరుగుతున్నాయి. భారతదేశంలోని వివిధ ప్రాంతాలలో నివశిస్తున్న తెలుగు ప్రజల విద్యా, సాంస్కృతిక, కళాసంస్థల ప్రతినిధులు దాదాపు మూడువేలమంది ప్రతినిధులుగా ఈ సమావేశంలో పాల్గొంటున్నారు. వారికి వసతి ఇతర సౌకర్యాలు సమకూర్చుటంలో ఆహ్వానసంఘం ఇతర సంఘాలు రేయింబవళ్లు పనిచేస్తున్నాయి. ఈ మహాసభలు బెంగుళూరులోని బెంగుళూరు ప్యాలెస్‌లో జరుగుతాయి. 10వ తేదీ ఉదయం 10.45 గంటలకు భారత ఉపరాష్ట్రపతి శ్రీ శంకర్‌దయాళ్‌శర్మ ముఖ్య అతిథిగా విచ్చేసి మహాసభలను ప్రారంభిస్తారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ మర్రి చెన్నారెడ్డి సభకు అధ్యక్షత వహిస్తారు. కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ ప్రదర్శనను ప్రారంభిస్తారు. కేంద్ర సమాచార, ప్రసారశాఖామంత్రి శ్రీ పి.ఉపేంద్ర సభల సందర్భంగా వెలువరించే 'తెలుగువాణి' ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తారు. ఆంధ్రప్రదేశ్ ఆర్థికశాఖ మంత్రి శ్రీ కె.రోశయ్య, ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖమంత్రి శ్రీ ఈశ్వరకుమార్, కర్ణాటక విద్యాశాఖమంత్రి శ్రీ రంగనాథ్ సభలలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేస్తారు.

ఆఫ్ఘన్‌కుట్ర పాక్‌నిర్వాకమే

న్యూఢిల్లీ, మార్చి 8: ఆఫ్ఘనిస్తాన్‌లో నజీబుల్లా ప్రభుత్వంపై జరిగిన సైనిక తిరుగుబాటు పాకిస్తాన్ గూఢచారి వర్గాల నిర్వాకమేనని కాబూల్ బుధవారం ఆరోపించింది. భారత్‌లో ఆఫ్ఘన్ రాయబారి అహ్మద్ సర్వార్ ఈ ఆరోపణ చేశారు.

పాకిస్తాన్ ఇంటర్ సర్వీస్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ హజ్బి-ఇస్లామీ వర్గానికి చెందిన గుల్బదన్ పాకిముత్యార్‌లు రక్షణమంత్రి షా నవాజ్ తవాయ్‌తో చేతులు కలిపి ప్రభుత్వం కూల్చివేతకు కుట్రపన్నాయని ఆయన విమర్శించారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులోవుందని, తవాయ్ నగర పాలిమేర్లలో సురక్షిత ప్రాంతాలలో తలదాచుకున్నాడని ఆయన వివరించారు.

రాష్ట్రవ్యాప్త పద్యకవితలపోటీ

తణుకు, మార్చి 8: తణుకు పట్టణంలోని శ్రీ నన్నయ భట్టారకపీఠం 60వ వార్షికోత్సవ సందర్భంగా 'ప్రమోద' ఉగాదికి రాష్ట్రస్థాయిలో 'పద్యకవితల'పోటీ నిర్వహిస్తున్నారు. ఈ పోటీలో గెలుపొందినవారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతోబాటు ప్రశంసాపత్రాలు అందచేస్తారు. పోటీలో పాల్గొనేందుకు ప్రవేశరుసుము లేదు. మత సామరస్యంపై సాంప్రదాయఛందస్సులో ఐదు పద్యాలను మాత్రమే పఠనీయ పద్య కవితలు పంపేందుకు చివరితేది మార్చి 17. కవితలు పంపవలసిన చిరునామా దసరాజు, కార్యదర్శి, శ్రీ నన్నయ్యభట్టారకపీఠం, తణుకు, పశ్చిమగోదావరిజిల్లా.

బి.ఎస్.ఎఫ్. రిక్రూట్మెంట్

బెంగుళూరు, మార్చి 8: నిరుద్యోగ రక్షకదళానికి రిక్రూట్మెంట్ బెంగుళూరుకు సమీపాన ఎలహంక వద్ద 12, 19 తేదీలలో జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్, కేరళ, కర్నాటక, గోవా, తమిళనాడులకు చెందినవారు అర్హులు.

ఎ.సి.బి. వలలో వెహికల్ ఇన్‌స్పెక్టర్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 8: సికింద్రాబాద్‌లోని రవాణాశాఖకు అనుబంధంగా ఉన్న ఫిట్‌నెస్ పరీక్షా కేంద్రానికి చెందిన వెహికల్ ఇన్‌స్పెక్టర్‌పై అనుమానంతో ఈనెల 5న అవినీతి నిరోధకశాఖ అధికారులు ఫిట్‌నెస్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేశారు. అక్కడ పనిచేసే ఆరుగురు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు లంచాలు తీసుకుంటున్నట్లు వెల్లడైయింది. చిన్న మోటార్లకి లైసెన్స్‌కీగాను రూ.100, మిడిల్ వెహికల్స్‌కి రూ.150, హెవీ వెహికల్స్‌కి రూ. 200నుండి 300 దాకా లంచం తీసుకుంటున్నట్లు దర్యాప్తులో తెలిసింది.

IN THE COURT OF THE PRINCIPAL DISTRICT MUNSIFF, CUDDAPAH
O.S.No.834/89

Rayalaseema Grameena Bank, Chintakommadenne
VS —Plaintiff
Shaik Shafi, S/o. Mohiddin Saheb Muslim, aged about 38 years, Tea & Meals Hotel, Kagithalapenta, Cuddapahl 1st Defendant.

NOTICE

Please take the notice that the plaintiff filed the suit against you for recovery of loan dues. The same stands posted to 20-3-90. Please attend the court on that day at 10.30 A.M. without fail. If you fail to appear, the suit will be decided as exparte.

K. NIRANJAN KUMAR,,
B.A.LLM. Advocate for Plaintiff

భారతప్రభుత్వము
డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పేస్,
సివిల్ ఇంజనీరింగ్ డివిజన్

టెండరునోటీసు

నంCED/CNE/(B)/71/1989-90

కర్ణాటక రాష్ట్రంలోని హన్సన్ సమీపంలోని హారలహళ్లివద్దనున్న ఎం.సి.ఎఫ్ కోసం అదనంగా 67 నంబర్లు సిబ్బంది క్వార్టర్లను (సివిల్ మరియు పి. హెచ్ పనులు) దశ-IIనిర్మించుటకై ఇటువంటి స్థాయిమరియు స్వభావంగల పనులను నిర్వహించుటలో అనుభవంగల ముఖ్యంగా సిపిడబ్ల్యుడి, ఎంఇఎస్, రైల్వేలు మరియు రాష్ట్ర పిడబ్ల్యుడినకు చెందిన తరగతి -I మరియు ఆపై కంట్రాక్టర్లనుండి సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. సుమారు ఖరీదు రూ. 63.28 లక్షలు.

మొత్తంపనిని 18 నెలలకాలంలో పూర్తి చేయవలెను.

నిబంధనలు మరియు టెండరు డాక్యుమెంట్లను సెట్టుఒకటికి రూ. 184/-మరియు ఎస్.సి.,ఎస్.టి./రూ.10/- చెల్లించి డూప్లికేటులో దరఖాస్తుతో పాటు తగిన తరగతిలో రిజిస్ట్రేషన్ నిదర్శనం అందజేసి కన్‌స్ట్రక్షన్ ఇంజనీర్ సివిల్ ఇంజనీరింగ్ డివిజన్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పేస్, 80 ఫీట్‌రోడ్, హెచ్ ఏ ఎల్ IIIస్టేజ్, బెంగుళూరు-560038 నుండి 28-2-90 నుండి 23-3-1990 వరకు ఉ. 10 గం. మరియు మ. 3.30 గం. మధ్య పొందవచ్చును.

టెండరుపత్రాలను పోస్టుద్వారా పంపవలసిందిగాకోరే అభ్యర్థనలతోపాటు అకౌంట్సు ఆఫీసర్-II సివిల్ ఇంజనీరింగ్ డివిజన్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పేస్, బెంగుళూరు-560038 పేర్న తీసికొన్న డిమాండ్ డ్రాఫ్టును జతపర్చి పంపవలెను. టెండ

400 ఏళ్లనాటి అరుదైన ముత్యం

మనామా, మార్చి 7: 'ఈ దశాబ్దంలోనే అత్యద్భుతాన్ని కనుగొన్నాం' అంటూ సంబరపడిపోతున్నారు లండన్-బ్రహైన్ పురాతత్వ శాస్త్రవేత్తలు. బ్రహైన్‌లో 4,000 ఏళ్లనాటి ముత్యం బయటపడటమే ఈ అద్భుతం. ఒకప్పుడు ముత్యాల దీవిగా పేరు తెచ్చుకున్న బ్రహైన్, ఆయిల్ సంపదతో ఆ పేరు పోగొట్టుకుంది. ఇప్పుడు ఏళ్లనాటి ముత్యం దొరకడంతో అక్కడ వారంతా ఆశ్చర్యంతో ఉక్కిరిబిక్కిరవుతున్నారు. దొరికిన ముత్యం గులాబిరంగులో ఉందని, నాలుగు మిల్లీమీటర్ల చుట్టుకొలతతో ఉందని శాస్త్రవేత్త రాబర్ట్ కిల్లిక్ చెప్పారు. ఒక కన్నీటి బిందువంత పరిమాణంలో ఉందంటూ ఆయన పోల్చి మరీ వివరించారు. ఏళ్ల నాటి ముత్యం ఉండడమే అరుదు. బంగారం, వెండి లాగా కాకుండా ముత్యాలు త్వరగా పాడయిపోతాయి.

వరకట్నహతురాలు శారద అత్తమామలు అరెస్ట్

మహబూబ్‌నగర్, మార్చి 8: మహబూబ్‌నగర్ జిల్లా ఆత్మకూరు పట్టణంలో గత సంవత్సరం మే నెలలో వరకట్నపు చావుకు గురైన శ్రీమతి శారద కేసు స్థానిక పోలీసులు నిందితులతో కుమ్మక్కైనందున సి.బి.సి.ఐ.డి. విభాగానికి అప్పగించబడిన విషయం జిల్లాలో సంచలనం రేకెత్తించింది. సి.బి.సి.ఐ.డి. అధికారులు కేసును క్షుణ్ణంగా దర్యాప్తు జరిపి గత సంవత్సరం డిసెంబర్ నెలలో శ్రీమతి శారద భర్త కె. రఘునాథరావును అరెస్ట్‌చేసి మహబూబ్‌నగర్ కోర్టులో దాఖలుచేశారు. కేసులో నిందితులుగా పేర్కొన్న శారద అత్తమామలు కె.నర్సింగరావు, లక్ష్మమ్మ అప్పటినుండి వరంగల్‌లో వున్నారు. ఇటీవల సి.బి.సి.ఐ.డి. అధికారులు వారి స్వగ్రామం లింగన్నపల్లి (మహబూబ్‌నగర్ జిల్లా)లోను, ఆ తర్వాత మహబూబ్‌నగర్ పట్టణంలో వారి జాడ తెలుసుకొని అరెస్ట్ చేశారు. నిందితులను ఈనెల 16వ తేదీవరకు రిమాండ్‌లో ఉంచాలని ఆత్మకూరు మేజిస్ట్రేట్ ఆదేశించారు.

కేసును సమగ్రంగా దర్యాప్తు జరిపి నిందితులను అరెస్ట్ చేసినందుకు రంగారెడ్డి జిల్లా పరిగి పట్టణ వాస్తవ్యులు శ్రీమతి శారద తల్లిదండ్రులు శ్రీ ఇమ్మీ కాంతారావు, శ్రీమతి అనసూయాదేవి కృతజ్ఞతలు తెలియజేశారు.

నిందితులతో కుమ్మక్కై కేసును పెడత్రోవ పట్టించిన ఆత్మకూరు సబ్ ఇన్‌స్పెక్టర్ టి.సత్యంను తక్షణమే సస్పెండ్ చేయాలని మృతురాలి అన్న శ్రీ ఎం.పాలగోపాలరావు డిమాండ్ చేశారు.

వయోజనవిద్య శిక్షణాతరగతులు

జమ్మలమడుగు, మార్చి 8: విద్యవలన మానవుడు అన్ని రంగాలలోనూ రాణించగలడు. ఒకసారి వచ్చిన విద్య జీవితాంతం ఎక్కడికీ పోదు. విద్యాధనాన్ని ఎవరూ దోచుకోలేరు అని మార్చి3న ప్రారంభమైన వయోజన విద్య శిక్షణాతరగతులలో కార్యకర్తలను ఉద్బోధించి సిరిసిల్ల ప్రభుత్వ వైద్యులు డా.ఎ.రామసుబ్బయ్య పేర్కొన్నారు.

మనదేశంలో 1981 సంవత్సరాంతానికి 36శాతం అక్షరాస్యులని ఇప్పుడు దేశంలో 437 మిలియన్లు నిరక్షరాస్యులు వున్నారని వయోజనవిద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ ఎస్.రంగారెడ్డి తెలిపారు.

వయోజనవిద్యాశాఖ ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీ శంకర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యావంతులు తాము చదువుకున్నవారమని విర్రవీగక ప్రతి విద్యావంతుడూ తన వంతు బాధ్యతగా ఒక నిరక్షరాస్యుణ్ణి అక్షరాస్యునిగా చేయవలసినదిగా కోరారు. ఇది మానవతా దృక్పథంతో చేయవలసిన పవిత్ర బాధ్యత అని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమాలకు జమ్మలమడుగు పౌరసంబంధాలశాఖాధికారి శ్రీ శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. శ్రీ ఎస్.సాయిబాబా పర్యవేక్షణ క్రింద ఈ శిబిరం నిర్వహించబడుతున్నది.

మిర్యాలగూడ, మార్చి 8: విద్యుత్ పరికరాల కొనుగోలులో అనేక అవకతవకలు జరిగాయని మొదటిసారి పిలిచిన ఎనిమిది లక్షల టెండర్‌ను రద్దు చేసి ఆ తరువాత నియమనిబంధనలను మార్చి శ్రీదేవి ఎలక్ట్రికల్‌వారికి అనుకూలంగా రెండవసారి టెండరు పిలవడం జరిగిందని మిర్యాలగూడ మున్సిపల్ సమావేశంలో పలువురు కౌన్సిలర్‌లు ఆరోపించారు. ఈ టెండర్ స్వీకరణలో కమీషనర్‌తో కుమ్మక్కు జరిగి తక్కువ టెండరు వేయడం జరిగిందని, ఈ టెండరు కంట్రాక్టు అనుభవం వున్న కంట్రాక్టర్లకు ఇవ్వవలసి వుండగా, దీన్ని అక్రమంగా శ్రీదేవి ఎలక్ట్రికల్‌వారికి ఇవ్వడం జరిగిందని, ఈ టెండర్ రద్దుపరచాలని ప్రత్యేక సమావేశం నిర్వహించి, చర్చించాలని కౌన్సిలర్ శ్రీ నిమ్మల రాజు డిమాండ్ చేశారు.

మున్సిపల్ చైర్మన్ అధికారులతో లాలూచిపడుతూ, పట్టణంలో పలుచోట్ల వీధిదీపాలులేక చీకటిగా వుంటే చైర్మన్ మాత్రం అనధికారికంగా తన యింటి దగ్గర వీధి దీపాలు వేయించుకొన్నారని, పట్టణ సమస్యలు పట్టించుకోకుండా అవి

మున్సిపల్ టెండర్లలో అవకతవకలు

నీతికి పాలుపడుతున్నారని కౌన్సిలర్ శ్రీ వీరారెడ్డి ఆరోపించారు. జవహర్‌రోజ్‌గార్ పథకం క్రింద ఐదు లక్షల రూపాయలు మంజూరు అయినట్లు ఇప్పటివరకు కౌన్సిలర్లకు తెలపకపోవడం విచారకరమని ఫిబ్రవరి 5న చెక్కువచ్చినా ఇప్పటివరకు బ్యాంకులో వేయకపోవడాన్ని ఆయన చైర్మన్ ప్రశ్నించారు.

తనపై వచ్చిన ఆరోపణలను చైర్మన్ ఖండిస్తూ తాను ఎలాంటి అవినీతికి పాలుపడలేదని పట్టణంలో అభివృద్ధి పనులు చేపట్టామని ఈ విషయం కౌన్సిలర్లందరికి తెలుసునని, జవహర్ రోజ్‌గార్ పథకం క్రింద వచ్చిన చెక్కును బ్యాంకులో వేయమని కమీషనర్‌కు చెప్పామని చైర్మన్ వివరించారు.

పాలకవర్గానికి సిబ్బందిపై అధిపత్యం లేకపోవడంవల్ల పారిశుద్ధ్యంపని వీధి దీపాల నిర్వహణ సరిగాలేవని పట్టణంలో ఏ వీధిలో మాసినా మురికి చెత్తకుప్పలు వున్నాయని దీనికి కమీషనర్, అధికారులే కారణమని కౌన్సిలర్లు శ్రీ సి.హెచ్. చంద్రమౌళి, శ్రీ ఎన్.రాజులు ఆరోపించారు. యు.బి.ఎస్ స్కీమ్ క్రింద గత సంవత్సరం వేసిన బోరింగ్‌లకు ఇప్పటివరకు పాండ్ పంపులు బిగించలేదని వేసవి కాలం దగ్గరపడుతున్నా అధికారులు పట్టించుకోకపోవడాన్ని కౌన్సిలర్ శ్రీ సోములు విమర్శించారు. పట్టణ మౌళిక సేవాపథకం క్రింద వ్యాధి నిరోధక టీకాలు వేసే కార్యక్రమం గురించి తమకు తెలపలేదని కౌన్సిలర్ శ్రీ రోశయ్య విమర్శించారు.

గత రెండు సంవత్సరాల క్రితం ముప్పయివేల రూపాయల విలువగల మోటారును రిపేరుకిచ్చి ఇంతవరకు తేలేదని మోటారు గల్లంతు అయిందని ఎన్నడూలేని విధంగా ఇటీవల మోటార్లు రిపేర్లు ఎక్కువయినాయని వీటిపై చేసే ఖర్చులలో అవకతవకలు జరుగుతున్నాయని పలువురు కౌన్సిలర్లు ఆరోపించారు. ఈ విషయంపై అధికారులిచ్చిన వివరణ సమాధానం కౌన్సిలర్లను సంతృప్తిపరచలేదు.

గత డిసెంబర్ నెలలో తీసివేసిన ఎన్.ఎం.ఆర్‌లలో తమకు అనుకూలంగా వుండే కొందరిని మాత్రమే మళ్ళీ నియమించడం సబబుకాదని, పనిలోకి తీసుకుంటే అందరిని తీసుకోవాలని కౌన్సిలర్లు కోరారు.

పట్టణంలో అనేక చోట్ల అక్రమంగా నల్లా కనెక్షన్లు ఇస్తున్నారని, ఈ విషయంపై కొన్ని నెలలుగా సమావేశంలో అడుగుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదని, విద్యుత్ పరికరాల టెండర్లలో అవకతవకలు జరిగాయని, వీటి కోసం ప్రత్యేక సమావేశం జరిపించాలని కౌన్సిలర్లు కోరారు. కౌన్సిలర్లు ఈ విషయాలపై పదేపదే పట్టుబట్టడంతో ఎలక్ట్రిక్ టెండర్ వ్యవహారం అక్రమనల్లాలగురించి చర్చించడానికి త్వరలోనే ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు చైర్మన్ హామీ ఇచ్చారు.

ఎజెండాలోని అంశాలపై సుమారు రెండుగంటలపాటు కౌన్సిలర్లు తీవ్ర వాగ్వివాదాలమధ్య చర్చించారు. (కం)

రు.5 బాకీ గొడవలో ఇద్దరు హారీ

బల్లారి, మార్చి 7: పైసా అప్పున్నా చాలు గొడవపడి చంపుకోవడాలి కన్నుట్లు విపరీత సంఘటనలు జరగడం సామాన్యమయింది. అదిగో అలాగే బల్లారికి దగ్గర్లో ఓక్కలోకోట్‌లో తిమ్మప్పకు పకీరప్పకు అయిదు రూపాయలు బాకీ ఉన్నాడు. గొడవ పెట్టుకోవడానికి ఈ బాకీ కారణమయితే, కోతిలా చిందులేయించగల కల్లోకటి తోడయింది. తాగిన తిమ్మప్ప బాకీ ఇమ్మంటే కల్లు నిషాలో ఉన్న పకీరప్ప దాడిచేయడంతో, తిమ్మప్ప అక్కడకక్కడే పనిపోయాడు. ఈ విషయం తెలిసి తిమ్మప్ప బంధువులు పకీరప్పను కూడా పైకి పంపేసి కక్ష తీర్చుకున్నారు. మరి పోలీసులు ఊరుకుంటారా కేసు పెట్టి పకీరప్ప హత్య కేసులో అయిదుగురిని అరెస్టు చేశారు.

ఉద్యోగుల నాటకపోటీలు ముగింపు

హైదరాబాద్, మార్చి 8: ఆంధ్రప్రదేశ్ సచివాలయ సాంస్కృతిక సంఘం, రాష్ట్ర సాంస్కృతిక వ్యవహారాల శాఖ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో 5 రోజులుగా జరుగుతున్న అంతర్విభాగ రాష్ట్రస్థాయి ఉద్యోగస్థుల నాటక పోటీలు ముగింపు ఉత్సవం 4న జరిగింది. మధ్యాహ్నం శ్రీ జి.గోపాలరావు రచించిన 'బలిదానం' నాటికను నెల్లూరు జిల్లా రెవెన్యూ ఉద్యోగుల సాంస్కృతిక సంఘం, నెల్లూరు, శ్రీ యండమూరి రవీంద్రనాథ్ రచించిన 'రుద్రవీణ' నాటికను మైత్రేయి కళాసమితి, సంగారెడ్డి, శ్రీ ఎస్.కాశీ విశ్వనాథం రచించిన 'అడ్రస్‌లేని మనుషులు' రాష్ట్ర ఉద్యోగుల సాంస్కృతిక విభాగం, చిత్తూరు, 'బోలో స్వతంత్ర భారత్‌కి జై' నాటికను, పశ్చిమ గోదావరి జిల్లా రాష్ట్ర ఉద్యోగుల సాంస్కృతిక సంస్థ, ఏలూరు ప్రదర్శించారు. సాయంత్రం బి.వి.ఎస్.ఎస్. కుమార్‌చే (అంతరంగిక శాఖ) ఇంద్రజాల ప్రదర్శన జరిగింది. ముగింపు సమావేశంలో శ్రీ ఎస్.ఎమ్.హెచ్.బజాన్ అతిథులను వేదికపైకి ఆహ్వానించగా శ్రీమతి హెచ్.హేమవతి ప్రార్థనాగీతం పాడారు. సంస్థ అధ్యక్షుడు శ్రీ కె.ఎస్.ఆర్.మూర్తి స్వాగతం పలికారు. సంస్థ అధ్యక్షులు శ్రీ కె.ఎస్.ఆర్.మూర్తి స్వాగతంపలికారు. సంస్థ కార్యదర్శి తన నివేదికలో సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనే కళాకారులకు ప్రత్యేక సెలవు మంజూరు చేయాలని, సచివాలయంలో బహిరంగ ఆడిటోరియం సంస్థ కార్యక్రమాల గురించి నిర్మించాలని, దైనందిన కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి ప్రత్యేక గదులు కేటాయించాలని, ప్రతి ఏటా ఇటువంటి పోటీలను నిర్వహించడానికి వార్షిక గ్రాంటును రు.30,000 నుండి రు.50,000 రూపాయలకు పెంచాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. శ్రీ జి.వెంకటరెడ్డి నెల కొల్పిన ప్రతియేటా సచివాలయ గాయకులకు ఇచ్చే మంటపాల స్మారక లలిత సంగీత అవార్డు 1989ను శ్రీమతి హెచ్.హేమవతికి రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ కె.రోశయ్య ప్రదానం చేశారు. ముఖ్యమంత్రి తమ ఉపన్యాసంలో సంస్థ కోరిన కోరికలన్ని పార్టధ్యానాల మధ్య ఆమోదించారు. తరువాత మాట్లాడుతూ త్వరలో తమ ప్రభుత్వం అన్ని బకాయిలను తీరుస్తుందన్నారు. ప్రతి రోజు రాత్రి 10 గంటలనుండి రవీంద్ర భారతిలోగాని, ఇందిరాప్రియదర్శిని ఆడిటోరియంలోగాని, పౌరహిత భవన్‌లోగాని నాటిక ప్రదర్శనలు వుండాలన్నారు. ఇది వరకటిలాగానే వారానికి ఐదురోజులు పని ఉదయం 7 గంటలనుండి మధ్యాహ్నం 2 గంటలవరకు ఆఫీసులు పనిచేస్తే బాగుంటుందన్నారు. తరువాత బహుమతులు గెలుచుకున్న వారికి ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి, సినీ నిర్మాత శ్రీ డి.రామానాయుడు షీల్డులు బహూకరించారు. సంస్థ అధ్యక్షులు శ్రీ కె.ఎస్.ఆర్.మూర్తి ముఖ్యమంత్రికి, ఆర్థిక మంత్రికి జ్ఞాపికలను అందజేశారు. శ్రీ కె.ఎస్.ఆర్.ప్రసాద్ ధన్యవాదాలర్పించారు.

వయోజన విద్యా కార్యకర్తలకు ఉపాధి

ఉప్పల్, మార్చి 8: ఉప్పల్ మండలంలోని వివిధ గ్రామాలలోని నిరక్షరాస్యులైన స్త్రీ, పురుషులకు విద్యాబోధన చేయటానికి నిరుద్యోగులైన యువతీయువకులు ముందుకు రావాలని, వారు వయోజనవిద్యాబోధన చేసినందుకు ప్రభుత్వం వారికి కొంత ఉపాధి ఏర్పాటు చేస్తుందని ఉప్పల్ మండల వయోజన విద్యాపర్యవేక్షక అధికారి శ్రీ వి. రాందాస్‌నాయక్ తెలియజేశారు.

ఉప్పల్ మండలంలో ఇంతకుముందు పనిచేస్తున్న కేంద్రాలతోపాటు మరో 30 కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని ఆయన వివరించారు. ఆయా కేంద్రాలలో పనిచేయటానికి వయోజన విద్యా బోధనపట్ల ఆసక్తి కలిగిన యువతీయువకులు మార్చి 15లోగా మండల రెవెన్యూ అధికారికి లేదా మున్సిపల్ కమీషనర్‌కు లేదా వయోజనవిద్యా సూపర్‌వైజర్‌కు దరఖాస్తులు చేసుకోవచ్చని శ్రీ రాందాస్ తెలియజేశారు. (కం)

'కలియుగ దుర్గ'లో నీరోషా, రాధిక

అక్కాచెల్లెళ్లు కలిసి నటించిన తొలి చిత్రం "కలియుగ దుర్గ"

సినిమా

అక్కాచెల్లెళ్లు రాధిక-నీరోషా తొలిసారిగా కలిసి నటించిన శ్రీ గణేష్ పిక్చర్స్ వారి "కలియుగ దుర్గ" మార్చి నెలాఖరులో విడుదలవుతుంది. ఈ చిత్రంలో రాధిక-నీరోషా అక్కా చెల్లెళ్లుగానే నటించడం ఒక విశేషం.

తమిళ్‌లో "కయ్‌లీన్ అమ్మ కయ్‌లీను" పేరుతో విడుదలయి విజయవంతమైన చిత్రానికి తెలుగు రూపం కలియుగ దుర్గ. ప్రముఖ దర్శకుడు మణిరత్నం దగ్గర కో-డైరెక్టర్‌గా పని చేసిన యువకుడు వినోద్ తొలి సారిగా ఈ 'కలియుగ దుర్గ'కు దర్శకత్వం వహించారు. ఇళయరాజా సంగీతం ఈ చిత్రానికి ప్రత్యేక ఆకర్షణ. రాధిక, నీరోషా, రాజ్యలక్ష్మి, శుభ, డిస్కోశాంతి, మురళి, రవిబాబు, నాజర్ నటించిన ఈ చిత్రానికి రచన : రాజశ్రీ, సంగీతం : ఇళయరాజా, కూర్పు : రంగారావు, కెమెరా : మురళి, సమర్పణ : ఉప్పలపాటి శ్రీనివాస్, నిర్మాణ నిర్వహణ : నాగేష్-కృష్ణారెడ్డి, సహనిర్మాతలు : లక్ష్మి, హేమలత.

నిర్మాత : పి.ఆర్. విఠల్ బాబు.

దర్శకత్వం : వినోద్.

-బి.ఎ. రాజు

దరిదాపులలో అగ్నిమాపకకేంద్రంలేక అవస్థలు

మిర్యాలగూడ, మార్చి 8: మిర్యాలగూడ రెవెన్యూ డివిజన్‌లోని త్రిపురారం, నిడమనూరు, పెద్దవూర, అనుముల మండలాల్లోను, నాగార్జునసాగర్ ప్రాంతాలలోను అగ్నిమాపకకేంద్రాలు లేకపోవడంతో ఎన్ని అగ్నిప్రమాదాలు సంభవించినా సమయానికి అదుకునే అవకాశంలేదని, ఈ సంవత్సరం వేసవికాలం ప్రవేశించకముందే అనుముల, త్రిపురారం మండలాల్లో అనేకపోట్ల అగ్నిప్రమాదాలు ఆరంభమయ్యాయని, డివిజన్‌లో ఏ ప్రాంతంలోనైనా అగ్నిప్రమాదం సంభవిస్తే మిర్యాలగూడ అగ్నిమాపకకేంద్రంవారికి ప్రమాదం సంభవించిన ప్రాంతంనుండి ఫోన్ చేయడానికైనా, మనిషిని పంపించడానికైనా గంటకుపైగా సమయం పడుతుందని అగ్నిమాపకకేంద్రంవారికి సమాచారం అంది వారు వచ్చేటప్పటికే అగ్నికి ఆహుతి అయిపోతుందని ఆ ప్రాంత ప్రజానీకం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. (కం)

ముస్లింమహిళలకు మనోవర్తి లేదు

హైదరాబాద్, మార్చి 7: విడాకులు పొందిన - ముస్లిం మహిళలు 1986 ముస్లిం మహిళ (విడాకుల హక్కుల పరిరక్షణ) చట్టం అమలులోని వచ్చిన తర్వాత సి.ఆర్.పి.సి. లోని 125వ సెక్షన్ ప్రకారం మనోవర్తికి అర్హులుకారని ముగ్గురు న్యాయమూర్తులతో కూడిన హైకోర్టు ఫుల్‌బెంచ్ రూలింగ్ ఇచ్చింది. న్యాయమూర్తులు శ్రీ జి. రామానుజులునాయుడు, శ్రీ నర్దార్ అలీఖాన్, శ్రీ భాస్కరరావులతో కూడిన ఫుల్‌బెంచ్ ఈ తీర్పు చెప్పింది.

సి.ఆర్.పి.సిలోని 125 సెక్షన్ ప్రకారం తగిన ఆధారంలేని భార్య, విడాకులు పొందిన భార్యకు మనోవర్తి చెల్లించేందుకు తగిన సంపాదనగల భర్త తిరస్కరిస్తే, లేదా నిర్లక్ష్యంచేస్తే దీనిపై మనోవర్తికి కోర్టు ఆదేశాలు జారీ చేయవచ్చు. వివాదాస్పదమైన షాబానో కేసులో సుప్రీంకోర్టు ఈ మనోవర్తిని "ఇద్దత్" కాలానికే పరిమితం చేసింది. ముస్లిం మహిళలు ఏయే పరిస్థితులలో మనోవర్తి పొందవచ్చునోనిర్వచిస్తూ పార్లమెంటు 1986 ముస్లిం మహిళల (విడాకులహక్కుల పరిరక్షణ) చట్టాన్ని ఆమోదించింది.

సిఆర్‌పిసిలో భార్య పిల్లలకు సంబంధించిన మనోవర్తి ముస్లిం మహిళలకు వర్తించదని మెజారిటీ అభిప్రాయాన్ని జస్టిస్ నర్దార్ అలీఖాన్ వెల్లడించారు. జస్టిస్ జి.రామానుజులునాయుడు ఈ అభిప్రాయంతో ఏకీభవించగా, భర్త మనోవర్తి బాధ్యత 'ఇద్దత్' కాలానికే పరిమితం అవుతుందని బెంచ్ మెజారిటీ అభిప్రాయంతో జస్టిస్ వై. భాస్కరరావు విభేదించారు. కొత్తచట్టంలోని 'కేటాయింపు', 'మనోవర్తి' అనే పదాలు వేరువేరని కేటాయింపు అంటే నిర్దిష్టం కాని మొత్తాన్ని మనోవర్తికోసం ప్రత్యేకంగా ఉంచడమని, ఇది ఇద్దత్ కాలానికే పరిమితమైనట్లు భావించడానికి వీల్లేదని అన్నారు.

అగ్నిబాధితులకు ఎక్స్‌గ్రేషియా

హైదరాబాద్, మార్చి 7: శ్రీకాకుళం జిల్లా బిజ్జిపురం గ్రామంలో ఇటీవల అగ్ని ప్రమాదంకు గురై ఇండ్లు కోల్పోయిన 124 మందికి ఒక్కొక్కరికి 500 రూపాయలు చొప్పున ముఖ్యమంత్రి డాక్టర్ ఎం.చెన్నారెడ్డి ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు.

ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి విడుదలైన ఒక అధికార ప్రకటనలో ఈ విషయం పేర్కొన్నారు.

అగ్నిప్రమాదంలో పాక్షికంగా ఇండ్లు నష్టపోయిన మరో 116 మందికి రెండు వందల రూపాయల చొప్పున కూడా మంజూరు చేసినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

మంటాడలో శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి ప్రతిష్ఠ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, మార్చి 8: కృష్ణా జిల్లా మంటాడ గ్రామంలో శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి వారి ప్రతిష్ఠా మహోత్సవం బుధవారం మహా వైభవంగా జరిగింది.

శ్రీ త్రిదండి చిన్న శ్రీ మన్నారాయణ రామానుజ జియ్యర్ స్వామి వారు శ్రీ వేంకటేశ్వరుల ప్రతిష్ఠా కార్యక్రమాన్ని నిర్వహించారు.

శ్రీ కళ్యాణ వేంకటేశ్వర భక్త మండలి (విజయవాడ) ఆధ్వర్యన రు. 18 లక్షల వ్యయంతో ఈ ఆలయం నిర్మింపబడింది.

దాదాపు దశాబ్దకాలంగా మంటాడలోని శ్రీ వేంకటేశ్వరుడు వేలాది మంది భక్తులకు ఇలవేల్పుగా ఉన్నాడు.

ఆలయ నిర్మాణం కొంతకాలం క్రితమే పూర్తి అయినా, ఏదో కొన్ని తగాదాలు ఏర్పడి, న్యాయస్థానాలకు వ్యవహారం చెళ్లడంతో ప్రతిష్ఠ మహోత్సవం ఆలస్యం అయిందని సంఘ అధ్యక్షుడు శ్రీ పొట్టి సత్యనారాయణ తెలియజేశారు.

ఆలయాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం వారిని నిర్వహణకు తీసుకొనవలసిందిగా కోరనున్నట్లు ఆయన చెప్పారు.

1971 ప్రాంతంలో కె.సి.పి. ఇంజనీరు ఎ. రాఘవరామ్ ఆధ్వర్యాన మొదట ఆలయానికి అంకురార్పణ జరిగింది.

83లో భక్తమండలి వారు ఇప్పటి ఆలయ నిర్మాణాన్ని ప్రారంభించి 86లోనే పూర్తి చేసారు. అయితే న్యాయపరమైన వివాదంతో ప్రతిష్ఠ జాప్యం అయింది.

భక్తమండలి వ్యవస్థాపకుడు శ్రీ పి. బసవయ్య, అధ్యక్షుడు శ్రీ పొట్టి సత్యనారాయణ, కార్యదర్శి శ్రీ సి.హెచ్. అప్పారావు ఆధ్వర్యాన ఉత్సవాలు వైభవంగా జరిగాయి. మార్చి 1 నుంచి ప్రతిష్ఠ మహోత్సవాలు ప్రారంభమై ఆ వారం రోజులు వైభవంగా జరిగాయి.

బుధవారం ఉదయం 9-39 గం.కి. శ్రీ ఆనంద నిలయ దివ్యాలయంలో శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి వారి ప్రతిష్ఠ, ధ్వజస్తంభ, విమాన, ఆల్వారాచార్యాది ప్రతిష్ఠలు, కుంభాభిషేకాలను శ్రీ రామానుజ జియ్యర్ స్వామి వారు నిర్వహించారు. దాదాపు ముప్పయి మంది ప్రముఖ పండితులు, సితానగరం వేద విశ్వవిద్యాలయం విద్యార్థులు ఆచార్యులు శ్రీ స్వామి వారికి ఈ కార్యక్రమంలో సహకరించారు.

ప్రతిష్ఠానంతరం శ్రీ స్వామివారు తమ సందేశంలో 'నేను' అనే అహంకారం అసురలక్షణమని, దైవంపై భారం వేసే వారు దేవజాతి వారవుతారని, ఏ జాతిలో చేరాలో నిర్ణయించుకొనవలసింది మనమేనని ఉద్బోధించారు.

సోమ,మంగళవారాల్లో ఆ ప్రాంతంలో శాంతిభద్రతలకు భంగం వాటిల్లడం, మంగళవారం 'బంద్' జరగడంతో ఉద్రిక్త పూరితమైన వాతావరణం కొనసాగినప్పటికీ బుధవారం ఉదయం జరిగిన స్వామి వారి ప్రతిష్ఠా మహోత్సవాలకు వేలాది సంఖ్యలో భక్తులు, ముఖ్యంగా అధిక సంఖ్యలో మహిళలు హాజరయ్యారు.

స్థానిక శాసనసభ్యుడు శ్రీ వంగవీటి చలపతిరావు కూడా వచ్చి స్వామి వారి దర్శనం చేసుకొని వెళ్ళారు.



మంటాడలో శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి వారి ప్రతిష్ఠా మహోత్సవాన్ని అసంఖ్యాక భక్తుల సమక్షాన శ్రీ త్రిదండి చిన్న రామానుజ జియ్యర్ స్వామీజీ నిర్వహించారు.

త్వరలో "సర్జికల్ లేజర్"

ఇండోర్, మార్చి 8: రక్తం వృధాకాకుండా డాక్టర్లు శస్త్ర చికిత్స జరిపేందుకు వీలు కల్పించే సర్జికల్ లేజర్స్ ను బాబా అణుపరిశోధనా కేంద్రం వారి ఆధునిక సాంకేతిక కేంద్రం (సిఎటి) త్వరలో ఉత్పత్తి చేస్తుంది.

ఈ పరిశోధన అంతానికి ప్రయోగపూర్వకంగా ఉపయోగించేందుకు ఈ లేజర్‌ను కొన్ని ఆసుపత్రులకు సరఫరా చేస్తామని సిఎటిటి డైరెక్టర్ డా. టి.డి. భవల్కర్ మంగళవారం తెలిపారు.

శస్త్ర చికిత్స చేయవలసివున్న రోగి శరీరభాగంలోకి లేజర్ వెళ్లి రక్తస్రావాన్ని ఆపి, గాయాలను పెరగకుండా నశింపచేస్తుంది.

సర్జికల్-లేజర్‌వల్ల రక్తాన్ని సంపాదించే బాధ రోగులకు తగ్గుతుంది. దీనితో రక్తానికి రోజురోజుకూ పెరుగుతున్న డిమాండ్ తగ్గుతుందని డా. బావల్కర్ చెప్పారు.

లేజర్‌వల్ల మిగతా శరీరభాగాలు వేటికీ నష్టం కలుగదని ఆయన చెప్పారు.

50 నుండి 70 లక్షల రూపాయల విలువచేసే సర్జికల్-లేజర్‌ను ప్రస్తుతం దిగుమతి చేసుకుంటున్నామని సిఎటిటివద్ద దీనిని ఉత్పత్తి చేయడంవల్ల ఖర్చు 25 శాతం తగ్గుతుంది. సిఎటిటివద్ద ఉత్పత్తి చేసే లేజర్‌లో కార్బన్-డై- ఆక్సైడ్, హీలియం, నైట్రోజన్ వాయు మిశ్రమం వుంటుంది. హీలియం వాయు మిశ్రమాన్ని కాస్త మార్చి దీనితో పరిశ్రమలలోకూడా ఉపయోగించవచ్చని మెటాలిక్స్‌ను కాట్ చేసేందుకు, ఒకలోహంపై మరొకలోహం పూతవేసేందుకు ప్లాస్టిక్స్, కొయ్యలను కోసేందుకు దీనిని ఉపయోగించవచ్చు. వస్త్ర పరిశ్రమలలో వస్త్రాలను చింపేందుకుకూడా దీనిని ఉపయోగించవచ్చు.

పారిశ్రామిక-లేజర్ ఉత్పత్తికి సిఎటిటివద్ద ప్రయోగాలు జరుగుతున్నాయి.

యాగ్-లేజర్ అనే మరొక లేజర్ అభివృద్ధికికూడా కృషిచేస్తున్నట్లు డాక్టర్ భవల్కర్ చెప్పారు. వైద్య శస్త్ర చికిత్సలో, ముఖ్యంగా కంటి శస్త్ర చికిత్సలో, రెటీనాను సరయిన స్థానంలో ఉంచే చికిత్సలో ఇది అధికంగా ఉపయోగపడుతుంది. కంటిపై ఒత్తిడినికూడా ఇది తగ్గిస్తుందని ఆయన చెప్పారు.

'గోల్డ్ వేపర్ రేజర్'నుకూడా సిఎటిటి వద్ద తయారుచేసినట్లు ఆయన వెల్లడించారు.

వచ్చే సంవత్సరానికి ఇది తయారవుతుంది కాన్సర్ చికిత్సకు ఇది ఉపయోగపడుతుంది. శరీరంలో కాన్సర్ కణాలను, ఇతరకణాలకు నష్టం కలుగకుండా తొలగిస్తుంది. వజ్రాలలోపల ఉన్న మచ్చలనుకూడా ఎటువంటి నష్టం కలుగకుండా కార్బన్-డై-ఆక్సైడ్ లేజర్ ద్వారా తొలగించవచ్చని, దీనిపై సిఎటిటివద్ద అభివృద్ధి చేసినట్లు ఆయన చెప్పారు.

ఆసియాదేశాలు నిలవాలంటే మానవవనరులే శరణ్యం

న్యూఢిల్లి, మార్చి 8: ఆసియా దేశాలు తమ ఆర్థిక సామర్థ్యాన్ని నిలుపుకోవాలంటే దానికి కావలసిన నిపుణులైన, విద్యవంతులైన శ్రామిక శక్తి సామర్థ్యాలను పెంపొందించుకోవాలి. పూర్వం మాదిరిగా తక్కువ భత్యంతో పనిచేయించుకొనే తత్వానికి స్వస్తి చెప్పాలి.

19వ శతాబ్దపు విధాన నిర్ణయాలలో అనుసరించిన ఆర్థికాభివృద్ధి, ఉద్యోగావకాశాలు సమకూర్చుకోవటం వంటి వాటి నుండి మానవశక్తి వనరుల అభివృద్ధిదిశగా విధానాలుమారాలని అంతర్జాతీయ కార్మికసంస్థకుచెందిన ఆసియాప్రాంతీయ బృందం అభిప్రాయపడింది. సామర్థ్యంపై దృష్టిని కేంద్రీకరించినవారికి, పరిశోధనాత్మకంగా పనిచేసే దేశాలకు మాత్రమే రాబోయే దశాబ్దంలో ఆర్థికస్థితిలో అన్ని దేశాలకంటే ఉన్నత శిఖరాలని అధిష్టించగలవని బృందం పేర్కొంది.

ప్రాథమికదశలోనే ఉన్నత ప్రమాణాలు కలిగిన విద్యావ్యవస్థ ఉన్నప్పుడే అటువంటి క్లిష్టమైన లక్ష్యాలను సాధించగలరని ఈ నివేదికలో పేర్కొన్నారు.

ఇప్పటికే ఇటువంటి మార్పులు దక్షిణకొరియా, సింగపూర్, హాంగ్‌కాంగ్, తైవాన్ దేశాలలో పనివారిపై అధారపడకుండా, సాంకేతికపరమైన సామర్థ్యానికే ప్రాధ్యన్యత యిస్తున్నారు. అదనపు శ్రామికశక్తి అందుబాటులో వున్న యితర ఆసియా దేశాలుకూడా ఇదే విధానాన్ని అనుసరించాలని ఆ బృందం సూచించింది. గత దశాబ్దం నుంచి ఆసియా ఆర్థికస్థితి జపాన్ నేతృత్వంలో చాలా ఉన్నత శిఖరాలని చేరుకొ

ఆర్థికవ్యత్యాసాలే అణచివేతకు మూలం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, మార్చి 8:

మహిళలపై జరిగే అత్యాచారాలు, అణచివేతలకు వ్యవస్థలోని సాంఘిక, ఆర్థిక, రాజకీయ కారణాలే మూలమని మహిళా ఆర్థనైజింగ్ కమిటీ జంటనగరాలశాఖ కన్వీనర్ శ్రీమతి బి.అంబిక అన్నారు.

అంతర్జాతీయ మహిళా దినం సందర్భంగా శ్రీమతి అంబిక మహిళా సమస్యలపై కొన్ని ప్రశ్నలకు యిలా సమాధానాలిచ్చారు.

ప్ర: స్త్రీలపై అత్యాచారాలు ఇటీవలి కాలంలో తీవ్రమయ్యాయి. ఇందుకు గల కారణాలు ఏమిటి?

జ: వరకట్నాల హత్యలు, స్త్రీలను రేప్‌చేయడం ఇటీవల తీవ్రమైన మాట వాస్తవమే. గత మూడు నెలల కాలంలో బడాయిగడ్డ తండా, ఎల్లారెడ్డిపేట, బతుకమ్మకుంట, భీమనపల్లి, వేములవాడల్లో సామూహిక మానభంగాలు జరిగాయి.

వరకట్నం హత్యలు కరీంనగర్ జిల్లాలోనే 11 నెలల్లో 46 జరిగాయి. ఇవి పోలీస్ రికార్డుల్లో నమోదు అయినవి మాత్రమే.

దీనికి కారణాలు సమాజంలో వున్న ఆర్థిక వ్యత్యాసాలు, రాజకీయ స్వార్థం, సాంఘిక, సాంస్కృతి విలువలు కారణమని మేము భావిస్తున్నాం.

ప్ర: వీటి ఎడల ప్రభుత్వాలు ఏ విధంగా వ్యవహరిస్తున్నాయి?

జ: అత్యాచారాలు ముఖ్యంగా బలహీనవర్గాల స్త్రీలపై జరుగుతుండడం మనం గమనించాలి. స్త్రీలను పోలీసులు, భూస్వాములు, గూండాలు మానభంగాలకు గురిచేసినప్పుడు వారిపై చర్యలు తీసుకోవల్సిందిపోయి పైగా వారిని వెనుకేసుకొస్తున్నారు రావడం జరుగుతోంది.

దీనికి ఉదాహరణగా ఈ మధ్య జరిగిన బడాయిగడ్డతండా, ఎల్లారెడ్డిపేట, బతుకమ్మకుంట ఘటనలలో బాధితులైన వారిపై చర్య తీసుకోకపోవడం దీనికి ప్రత్యక్షసాక్ష్యం. అంతేకాకుండా ప్రజలు తమ సమస్యలు, హక్కులకోసం పోరాడినప్పుడు వాటిని అణచివేయడానికి, ప్రజలను భయభ్రాంతులను చేయడానికి పోలీసులచేత "రేప్‌లు" చేయించిన ఘటనలు మనకు కనబడుతూనే వున్నాయి. సిరిసిల్లా తాలూకాలో సత్యమ్మ అనే స్త్రీని ఆమె భర్త జాడ చెప్పమని ఎస్.ఐతో సహా కొంతమంది పోలీసులు సామూహికమానభంగానికి గురిచేశారు. ఈ కేసు సుప్రీంకోర్టు వరకు కూడా వెళ్ళింది. అయినా ఆ ఎస్.ఐపై ఎటువంటి చర్య తీసుకోలేదు.

ప్ర: అత్యాచారాల నివారణకు చట్టాలలో ఉన్న రక్షణ ఏమిటి?

జ: చట్టాల ద్వారా స్త్రీలకు రక్షణ లభిస్తుందనడం అత్యాశ అవుతుంది. కారణం ఏమిటంటే 1947లో వచ్చిన స్వాతంత్ర్యం తరువాత 1983 వరకు స్త్రీపైన అత్యాచారం జరిగితే అది నిరూపించుకోవల్సిన బాధ్యత ఆమెపైన ఆ విధంగా స్త్రీలపైన జరిగిన అత్యాచారాలను రుజువుకాలేకపోయినాయి. దాంతో ఎన్నో మహిళా సంఘాలు ఆందోళన జరపడంవల్ల 1983లో "రేప్ లా" సవరణ చేశారు. ఇది కొంతవరకు గతంలో కంటే మెరుగే అయినా అమలు చేసే పోలీసులే రేప్‌లు చేస్తుండడంతో, ప్రభుత్వాల పెద్దలే అత్యాచారాలకు పాల్పడుతున్నప్పుడూ, గ్రామాలలో ఆర్థిక, రాజకీయ, సాంఘిక పెత్తనాలు చేస్తున్న భూస్వాములే మానభంగాలకు పాల్పడుతున్నప్పుడు ఏ చట్టం స్త్రీని రక్షించింది? రక్షిస్తుంది?? అందుకే చట్టాలలో కొంతమంచి వున్నా, అవి అమలు కానప్పుడు నేతిబీరలో నెయ్యి చందంగానే వుంటుంది.

ప్ర: అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా మీరు స్త్రీలోకానికి ఇస్తున్న పిలుపు ఏమిటి?

జ: మహిళల అణచివేత శతాబ్దాల నుండి నేటి వరకు శ్రమజీవులు, ధనికులు ఉన్నప్పటినుండే ప్రారంభం అయింది, ఈ అణచివేత, అత్యాచారాలు నశించాలన్నా, అంతంకావాలన్నా, ఈ వ్యవస్థలో మార్పురాకుండా సాధ్యం కాదు. ఆర్థిక పెత్తనంతోపాటు భూస్వాముల సంస్కృతిని ప్రతిబింబించే మతం, పాత్యపుస్తకాలు, నవలలు, సినిమాలు, టి.వి మొదలైన సాధనాలు స్త్రీని బలి పశువును చేస్తున్నాయి.

అబలగా మార్చి, తేతక్కులుగా తయారుచేసి, మగపెత్తనాన్ని స్త్రీలపై బలవంతంగా రుద్దుతున్నాయి. అందుకే ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అత్యాచారాలు, దోపిడీ, అణిచివేతలకు వ్యతిరేకంగా స్త్రీలోకమంతా ఉద్యమించాలని పిలుపు ఇస్తున్నాం.

"మార్చి 8" అటువంటి ఒక పోరాటసంకేతం.

1910 సంవత్సరంలో ఇదేరోజున బట్టలమిల్లులలో పనిచేసే వేలాది మహిళా కార్మికులు వీధుల్లోకి వచ్చి సమానతనికి సమానవేతనాన్ని డిమాండ్ చేస్తూ మొట్టమొదటిసారిగా ప్రదర్శన జరిపారు. అప్పటినుండి మార్చి 8 "అంతర్జాతీయ మహిళాదినం"గా ప్రపంచంలోని స్త్రీలంతా ప్రతి సంవత్సరం జరుగుకుంటున్నారు.

ప్ర: స్త్రీల హక్కులకోసం పోరాడుతున్న మీరు భవిష్యత్తులో ఎటువంటి కార్యక్రమాలు తీసుకుంటున్నారు?

జ: స్త్రీలకు వ్యతిరేకంగా ఉన్న భావజాలానికి స్త్రీని కించపరిచే అడ్వర్టైజ్‌మెంట్ల వ్యాపార విలువలకు వ్యతిరేకంగా స్త్రీలను సంఘటిత పరుస్తాం.

వరకట్నం, అత్యాచారాలు ఎక్కడ జరిగినా వాటికి వ్యతిరేకంగా స్త్రీలను ఐక్యపరిచి ఉద్యమాలు నిర్వహిస్తాం కుటారత్వం, అసమానత్వాలు లేనటువంటి సమానత్వం ప్రాతిపదికగా మరో నూతన వ్యవస్థ నిర్మాణంకోసం జరిగే పోరాటంలో స్త్రీ లోకాన్ని భాగస్వాములు చేస్తాం.

జాతీయత ఊపిరిగా

గళంవిప్పి, కలంపట్టి.....

(ఈ నెల 9, 10 తేదీలలో ఎమ్మిగనూరులో జాతీయ సాహిత్య పరిషత్ రాష్ట్రస్థాయి మహాసభలు నిర్వహిస్తున్నారు. ఆ సందర్భంగా యీ ప్రత్యేక వ్యాసాన్ని అందిస్తున్నాం).

"దేవుడన మాతృదేశము
దేవతలన ప్రజలు యజ్ఞదీక్షయనంగా
సేవావ్రతనిష్ఠయ యివి
జీవన మాత్రములును ప్రసిద్ధింగనుమా!"

శ్రీ తుమ్మల యీ పద్యాన్ని ఏ సందర్భంలో అన్నా జాతీయ సాహిత్య పరిషత్ ఆశయాదర్శాలకు యిది సరిగ్గా అతుకుతుంది. దైవనిష్ఠ, దేశనిష్ఠ, సేవావ్రతం యివే జీవన మాత్రాలుగా భావించాలని స్వామి వివేకానంద, రామతీర్థ, అరవిందాది మనీషులెందరో ప్రబోధించారు.

1974 జూలై 14వ తేదీన ఆచార్య డాక్టర్ బిరుదురాజు రామరాజు అధ్యక్షతన ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ జాతీయ సాహిత్య పరిషత్తు కూడా సరిగ్గా యీ భావాలనే స్వీకరించి రంగంలోకి దిగింది. 1989నాటికి రాష్ట్రమంతటా 52 శాఖలతో విస్తరించింది.

పరిషత్ ఆవిర్భావానికి కొంత పూర్వరంగం వుంది. స్వాతంత్ర్యం వచ్చింది. అయినా పైదేశిక భావజాలంపోలేదు. దేశీయతను కొంతమంది నిష్కారణంగా తిడుతూనే వున్నారు. భారతీయుడు తన దేశాన్నీ, తన సంస్కృతినీ, తన జాతినీ ఎందుకు తిట్టుకుంటున్నాడో! ఇది జాతీయ భావుకులైన మేధావులకు నచ్చలేదు. ఈ పద్ధతి మారాలి. దేశభక్తి నిర్మాణంకావాలి. తన సంస్కృతిని "పాజిటివ్"గా చూసే ధోరణి పెరగాలి. తిరస్కరిస్తూ తిట్టిపోసే "నెగిటివ్" దృష్టి పోవాలి. ప్రజాస్వామ్య ఫలితాలు అందరికీ అందాలి. ప్రతివ్యక్తికీ సమాజంలో సమానగౌరవ ప్రతిపత్తులు లభించాలి. రెచ్చగొట్టే హింస, అశ్లీలం, సెక్సు సమాజంనుండి తొలగిపోవాలి. "విశ్వశ్రేయః కావ్యమ్" అన్న సూక్తి నిజంకావాలి.

ఈ ధ్యేయంతో 1950లో విశాఖ, గుంటూరు, సిద్ధిపేట కేంద్రాలుగా భారతీయ రచయితల సమితి ఆవిర్భవించింది. ఆనాడు యీ సమితికి కర్లపాలెం విశాఖలో శ్రీ భండారు సదాశివరావు, గుంటూరులో శ్రీ మన్నవ గిరిధరరావు, సిద్ధిపేటలో శ్రీ వరాశరం గోపాలకృష్ణమూర్తి వ్యవహరించారు. సిద్ధిపేట రచయితల సమితి మూడు పుస్తకాలను ప్రచురించింది. రాష్ట్రంలో పలువభల సమితి ఆధ్వర్యంలో జరిగాయి. వీటిలో శ్రీయుతులు విశ్వనాథ, కె.వి.ఆర్.వరసింహం, రాయప్రోలు, నాయని వంటి ప్రముఖులు పాల్గొన్నారు. "సాధన" మానవత్రికను శ్రీ మన్నవ గిరిధరరావు ఒక్కచేతిమీదుగా ప్రారంభించారు. అవతరికాలంలో దీనిని జాతీయ సాహిత్య పరిషత్తు నిర్వహించడం ప్రారంభించింది.

భారతీయ రచయితల సమితి 1950నుండి 1970వరకూ రాష్ట్రంలో అక్కడక్కడా కార్యక్రమాలు నిర్వహించింది. అయితే కార్యక్రమాలవేగం తెరగలేదు. రచయితల సమితిలో ఒకరకమైన స్తబ్దత ఆవరించింది.

1970 నుండి కొంతమంది జాతీయ భావుకులైన రచయితలలో తపన ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్‌లో జాతీయ భావాలతో ముందుకు దూసుకొనివెళ్లే ఒక సాహిత్య సంస్థ ప్రారంభించాలని వారనుకొన్నారు.

"ఇది నాదేశము వీరు సోదరులు నా
కిందే యిపాలుంచరం
బిది నాకోరికలల్లుకొన్నదివి, ఇం
దే పుట్టిజీవించి చెం
దుదుచిత్సంగతి, యీధరారజమ్ములో
దొర్లాడి, ఈ గాలులన్
హృదయాశావదినిల్పి, యీజననిన
ర్చింతున్ వరాదేవిగా"

శ్రీ భండారు సదాశివరావు తానే వ్రాసిన యీ పద్యాన్ని ఎలుగెత్తి గానం చేశారు.

"లేదురా యిటువంటి భూదేవి యెందు, లేరురా మన వంటి దీరులింకెందు" అన్న రాయప్రోలు వారిగీతం స్ఫూర్తినందించింది: శ్రీయుతులు సదాశివరావు, ప్రసాదరావుకులపతి, మనస్యామల, విలుకూరి సుబ్రహ్మణ్యశాస్త్రి, కందర్ప, బి.రామరాజు, వరాశరం, జానకీజాని తదితరులెందరో ప్రయత్నాలు ప్రారంభించారు. రాష్ట్రంలోని ప్రధాన నగరాలన్నీ తిరిగారు. మహాకవుల ఆశీస్సులు లభించాయి. సర్వశ్రీ తుమ్మలపల్లి రామలింగేశ్వరరావు, కోవెల సుప్రసన్నాచార్య, కోవెల సంపత్కుమారాచార్య, తుమ్మపూడి కోటేశ్వరరావు, ముళ్లపూడి సచ్చిదానందమూర్తి, గుంటూరు శేషేంద్రశర్మ యీ ప్రయత్నాన్ని అభినందించారు. "మేమూ మీతోపాటే వుంటా"మన్నారు.

1974లో యీ ప్రయత్నాల ఫలితంగా ఆచార్య బి.రామరాజు అధ్యక్షునిగా, శ్రీ భండారు సదాశివరావు ఉపాధ్యక్షునిగా, శ్రీ మనస్యామల ప్రసాదరావు కార్యదర్శిగా జాతీయ సాహిత్య పరిషత్ ఆవిర్భవించింది. 1975లో భాగ్యనగరంలో, 1980లో వరంగల్లులో, 1981లో గుంటూరులో, 1987లో తాండూరులో, 1988లో పాలమూరులో, 1989లో నల్లగొండలో రాష్ట్రస్థాయి మహాసభలను నిర్వహించింది. ఇప్పుడు యీ నెల 9, 10 తేదీలలో ఎమ్మిగనూరులో మహాసభలు జరుగుతున్నాయి.

జాతీయ స్థాయిలో ఏకమాత్రతా నిర్మాణానికి 1989 జూన్‌లో ఏర్పడిన అఖిలభారతీయ సాహిత్య పరిషత్తుకు ఆంధ్రప్రదేశ్ జాతీయ సాహిత్య పరిషత్తు అనుబంధంగా మారింది.

రంగారెడ్డి జిల్లాలోని సాహితీసమితి, కామారెడ్డిలోని హితసాహితీ, వరంగల్లులోని కులపతి సమితి, మెట్టుపల్లిలోని సాధన సాహితీ, ఇందూరులోని సాహితీ స్రవంతి, నల్గొండలోని అభినవసాహితీ సాంస్కృతిక సంస్థ, భాగ్యనగరంలోని భారతీయ సాహిత్య పరిషత్ అనుబంధ సంస్థలూగా ఏర్పడి జాతీయ సాహిత్య పరిషత్ స్వీకరించిన "విశ్వశ్రేయః కావ్యమ్" అనే ధ్యేయాన్ని ప్రచారం చేస్తున్నాయి. పరిషత్తు, అనుబంధ సంస్థలు, శాఖలు కలిసి ఎన్నో పుస్తకాలను ప్రచురించాయి.

జాతీయ సాహిత్యపరిషత్ గత 15 సంవత్సరాలుగా ఉద్యమస్ఫూర్తితో పనిచేస్తోంది. సమాజంలో ఏకాత్మ మానవతా భావానికి పెద్దపీట వేస్తున్నది. ఆవేశకావేషాలను సృష్టించి రక్తపాతమే ధ్యేయంపెట్టుకొని వ్యక్తిలో, దేశంలో, సమాజంలో అశాంతినీ, అలజడినీ సృష్టించే తీవ్రవాద, హింసాయుత సాహిత్యాన్ని వ్యతిరేకిస్తోంది. స్వదేశీయమైన నిజాలకు కట్టుబడి సమాజహితాన్ని, దేశహితాన్ని ఆకాంక్షించే సాహిత్యాన్ని సృష్టించాలని, ప్రచారం చేయాలని రచయితలకు విజ్ఞప్తి చేస్తున్నది. "మనిషిని చంపడంకాదు-మనిషిని ప్రేమించడంనేర్చుకో" అని పిలుపునిస్తున్నది. సమభావుకులను భుజంభుజం కలుపరండని ఆహ్వానిస్తున్నది.

-డాక్టర్ కసిరెడ్డి

యూరోపు సమాజంలో చర్చకు కొత్త వేదిక

బ్రస్సెల్స్, మార్చి 8:

యూరప్ వివిధదేశాలలో, తూర్పు యూరప్‌లో జరుగుతున్న మార్పులపై ఇందులో తలెత్తే నూతన అవకాశాలపై ప్రభుత్వం, వాణిజ్య వ్యవస్థలు చర్చలు జరిపేందుకు కొత్త వేదికను ఏర్పాటు చేయాలని యూరప్ వాణిజ్య దేశాలు, భారత్ అంగీకారానికి వచ్చాయి. పేర్పేరు రంగాలలో ఇరుపక్షాలూ పరస్పర సహకారం పెంపొందించుకోవాలని, వేదిక ఏర్పాటు ఇందుకు తోడ్పడుతుందని రెండు పక్షాలు అంగీకరించాయి. కొత్త వ్యవస్థ రూపురేఖలపై రెండుపక్షాల అధికారులు సంప్రదింపులు జరపాల్సివుంది.

ఇక్కడ జరిగిన భారత్-యూరప్ వాణిజ్యదేశాల కమ్యూనిటీ వార్షిక రాజకీయ సమావేశంలో భారత్, కమ్యూనిటీ దేశాల సంబంధాలు ప్రధానపాత్ర వహించాయి. పారిశ్రామిక అభివృద్ధి చెందుతున్న దేశాలతో యూరప్ కమ్యూనిటీ 'ట్రోయికా' పరిధిలో చర్చలు జరిగాయి.

విదేశాంగమంత్రి శ్రీ ఐ.కె.గుజ్రాల్ భారత్ ప్రతినిధి బృందానికి నాయకత్వం వహించారు. ఐరిష్ విదేశాంగమంత్రి గెరాల్డ్‌కొల్‌స్, ఇసి ప్రతినిధి బృందానికి నాయకత్వం వహించారు. భారత్-ఇసి సంబంధాలు, ఆసియా ప్రాంత పరిస్థితి ఇందులో చర్చకు వచ్చాయి. భారత్ పరిస్థితి అభివృద్ధి చెందుతోందని, పారిశ్రామిక సహకారానికి, వాణిజ్యానికి భారత్‌లో అవకాశాలు పెరిగాయని ఐరిష్ విదేశాంగమంత్రి చెప్పారు.

భారతదేశంలో శిక్షణగల మానవవనరులు ద్వైపాక్షిక సహకారానికి, కమ్యూనిటీ భవిష్యత్తు పెట్టుబడికి దోహదపడతాయని యూరోపియన్ కమ్యూనిటీ పేర్కొంది.

తూర్పు యూరప్‌తో యూరోపియన్ కమ్యూనిటీ సంబంధాలు భారతదేశంకు నష్టం కలిగించేవిగా ఏమాత్రం వుండవని ఇసి హామీ ఇచ్చింది. భారత్‌తో సంబంధానికి తాము అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు పేర్కొన్నారు.

1992కల్లా ఒకే మార్కెట్ ఏర్పడ్డాక భారత్‌తో మంచి సంబంధాలుంటాయని ఇసి స్పష్టం చేసింది. భారత్ వాణిజ్య భాగస్వాములలో కమ్యూనిటీ ప్రధానమయింది.

చర్చలలో దక్షిణాసియా, దక్షిణాఫ్రికా, కంబోడియా, పశ్చిమాసియా, ఉరుగ్వే జిఎటిటి చర్చలు నిరాయుధీకరణ ప్రస్తావనకు వచ్చాయి.

భారత్ నూతన ప్రభుత్వం పొరుగుదేశాలతో సంబంధాలు మెరుగుపరచేందుకు చేస్తున్న కృషిని యూరోపియన్ కమ్యూనిటీ ప్రశంసించింది. పాకిస్తాన్‌తో భారత్‌సంబంధాలు మెరుగుపడతాయని వారు ఆశించారు. జమ్మూ-కాశ్మీర్‌పై సిమ్లా ఒప్పందం ప్రకారం చర్చల్ద్వారా పరిష్కారం జరగాలని వారు అభిప్రాయపడ్డారు. ఇది ద్వైపాక్షిక అంశమని వారు అభిప్రాయపడ్డారు.

భారత్‌దేశంలో ఉగ్రవాదం అణచివేతకు సహకారం అందించేందుకు కమ్యూనిటీ సంసిద్ధత తెలిపింది. ఈ ప్రాంతంలో మాదకద్రవ్యాలు అరికట్టేందుకు, ఉగ్రవాదం అణచేందుకు ఇసి స్వంతంగా పరిశీన జరుపుతున్నదని కమ్యూనిటీ అధికారులు చెప్పారు.

జర్మన్ ఏకీకరణ ప్రయత్నంతోసహా తూర్పు యూరప్ పరిణామాలను, ప్రాచ్య, పాశ్చాత్య దేశాల సంబంధాలను మేడమ్‌అవిస్ వివరించారు. తూర్పు యూరప్‌కు ఆర్థిక సహకారంకు కమ్యూనిటీ తీసుకునే చర్యలను ఆయన వివరించారు.

జర్మనీ ఏకీకరణ త్వరితగతిన జరగాలని ఇందుకు శ్రీ గుజ్రాల్ పూర్తం ప్రకటించారు. భారత్‌దేశం ఎల్లప్పుడూ మద్దతునిచ్చే ప్రజాస్వామ్యమే ఇది అని ఆయన అన్నారు. శాంతి, ఆర్థికాభివృద్ధికి జర్మనీ ఏకీకరణ దోహదకారి అవుతుందని ఆయన అన్నారు.

మిర్చి, ప్రత్తి రైతుల గోడు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, మార్చి 8:

గుంటూరు, ప్రకాశం జిల్లాలలో మిర్చి, ప్రత్తి రైతులు సరైన గిట్టుబాటుధర లభించక నానా ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర రైతు కార్యాచరణ సమితి నాయకుడు, శాసనసభ్యులు శ్రీ ఎం. రఘుమారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

గురువారం ఉదయం తెలుగుదేశం లెజిస్లేచర్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో శ్రీ రఘుమారెడ్డి మాట్లాడుతూ గత మంగళవారం రాష్ట్ర రైతు కార్యాచరణ సమితి నాయకులు సర్వశ్రీ వెంకయ్యనాయుడు, పి.హెచ్. విద్యాసాగర్‌రావు, కొరటాల సత్యనారాయణ, తాను గుంటూరు, ప్రకాశం జిల్లాలోని వివిధ మార్కెట్ యార్డులలో పర్యటించి రైతులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను స్వయంగా తెలుసుకున్నామని ఆయన చెప్పారు. గుంటూరు జిల్లాలో మిర్చి రైతులు గిట్టుబాటు ధర లభించకపోవడంతో అనేక అవస్థలకు గురికావలసి వస్తున్నదని ఆయన చెప్పారు. ముఖ్యంగా గుంటూరు జిల్లాలోని వివిధ మార్కెట్ యార్డులలో రైతులు మధ్యదళారుల బెడద ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలో ఉన్నప్పుడు క్వింటాలు మిర్చి ధర రెండువేల రూపాయలు ఉండేదని, అయితే ప్రస్తుతం క్వింటాలు ఏడువందలేనని ఆయన అన్నారు. అయితే దీంతో రైతుకు కనీసం తాను పెట్టిన పెట్టుబడి కూడా రావడంలేదని ఆయన చెప్పారు. రైతులు కనీసం తాము అమ్ముకున్న మిర్చి డబ్బులుకూడా సకాలానికి చెల్లించడం లేదని ఆయన ఆరోపించారు. దేశంలో అనేక మిర్చి మార్కెట్‌లు ఉన్నప్పటికీ రైతులు మిర్చిని అక్కడికి సరఫరా చేయడంలేదని ఆయన అన్నారు. మార్కెట్ సిబ్బంది రైతులకు సరైన సూచనలు ఇవ్వడంలేదని, వారు మధ్యదళారులను ప్రోత్సహిస్తూ రైతుల కడుపు కొడ్తున్నారని ఆయన ఆరోపించారు. రైతులు ఖాళీ గోతాము బయట మార్కెట్‌లో ఎనిమిది రూపాయలు పెట్టి కొనుగోలు చేస్తుంటే మార్కెట్‌లో ఒక్కరూపాయకే కొంటున్నారని ఆయన ఆరోపించారు. రైతుకు అడుగడుగునా నష్టాలే తప్ప లాభాలులేవని ఆయన అన్నారు.

ఇటీవల మార్కెట్ యార్డులలో మూడు శాతం మార్కెట్ ఫీజు పెంచి రైతులను అనేక ఇబ్బందులపాలు చేస్తున్నారని ఆయన అన్నారు. రైతులకోసం మార్కెట్ యార్డులలో నిర్మించే గిడ్డంగులు రైతులకు ఏ మాత్రం ఉపయోగపడడంలేదని, ఈ గిడ్డంగులను మధ్యదళారులు స్వాధీనం చేసుకొని అనేక అక్రమ వ్యాపారాలు కొనసాగిస్తున్నారని ఆయన అన్నారు.

గుంటూరు జిల్లా మార్కెట్ యార్డులో ఎనిమిది కోట్ల రూపాయలదాకా నిధులున్న రైతులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో ఘోరంగా విఫలమయ్యిందని ఆయన అన్నారు. ఇటీవల రాష్ట్ర మార్కెటింగ్ శాఖ మంత్రి గుంటూరులోని మార్కెట్ యార్డును సందర్శించి మధ్యదళారులతో సన్మానం చేయించుకొన్నారే తప్ప రైతుల సమస్యలను వినలేదని ఆయన అన్నారు. దీంతో కాంగ్రెస్‌పార్టీకి మంత్రికి, రైతులపై ఎంత ప్రేమఉందో అర్థం అవుతోందని ఆయన అన్నారు.

ప్రకాశం జిల్లాలో ఎం.సి. 5 రకానికి చెందిన ప్రత్తిని ఎవ్వరూ కొనకపోవడంతో రైతులు అనేక ఇక్కట్లపాలవుతున్నారని ఆయన అన్నారు. ప్రత్తిని విరివిగా కొనడానికి రాష్ట్రంలో ప్రత్తి కొనుగోలుకేంద్రాలను ఏర్పాటుచేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

'ఇంద్రారెడ్డిని' ఇంకా వేధిస్తున్నారు.

మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ నాయకుడు శ్రీ పి. ఇంద్రారెడ్డి సుప్రీంకోర్టునుండి స్టే తెచ్చుకున్నప్పటికీ రాజకీయకక్షతో ఇంకా వేధిస్తున్నారని శ్రీ రఘుమారెడ్డి ఆరోపించారు. రాష్ట్రంలో వివిధ పార్టీలపై ఉన్న కేసులను రాష్ట్రప్రభుత్వం ఎత్తివేసిందని కాని ఇంద్రారెడ్డిని ఇంకా వేధిస్తుండడంలో అర్థం లేదని ఆయన అన్నారు.

12న 'దేశం' ఎం.ఎల్.ఏ.ల సమావేశం

ఈ నెల 12వ తేదీ ఉదయం 10 గంటలకు అబిడ్స్‌లోని తెలుగుదేశం అధినేత శ్రీ ఎన్.టి. రామారావు గృహంలో తెలుగుదేశం శాసనసభ్యుల సమావేశం జరుగుతుందని శ్రీ రఘుమారెడ్డి చెప్పారు.

ఆత్మకూరుకు 'అన్న'

గతనెల గుంటూరు జిల్లా మాచెర్ల మండలంలోని ఆత్మకూరు గ్రామంలో తెలుగుదేశంపార్టీకి చెందిన వందమంది హరిజన, గిరిజన, బలహీనవర్గాలపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడిచేసిన సంఘటనలో గాయపడ్డ కుటుంబీకులను పరామర్శించడానికి శుక్రవారం ఉదయం శ్రీ ఎన్.టి. రామారావు కారులో ఆత్మకూరు వెళుతున్నారని ఆయన చెప్పారు.

పైలట్ పొరపాటే ప్రమాదానికి కారణం

పారిస్, మార్చి 8:

గత నెలలో బెంగుళూరులో 90 మంది మరణించిన విమాన ప్రమాదానికి కారణం పైలట్ పొరపాటేనని, బ్లాక్ బాక్స్ ఫ్లైట్ రికార్డర్లను పరిశీలించటం వలన తేలిసిందని ఫ్రెంచి పరిశీలకులు తెలియజేశారు.

అత్యంత అధునికమైన ఎ-320 ఎయిర్‌బస్‌లో ఎటువంటి సాంకేతిక లోపం లేదని వారు తెలిపారు.

విమానాన్ని లాండ్ చేస్తున్నట్టు, పైలట్-కో పైలట్‌కు సూచనలిచ్చినట్టు బ్లాక్‌బాక్స్ టేప్ ద్వారా తెలిసినట్టు వారు చెప్పారు.

విమానం క్రిందికి దిగుతున్న సమయంలో సరియైన వేగాన్ని పైలట్ పాటించలేదని వారు అన్నారు.

భారతవిదేశాంగవిధానంమారదు

వాషింగ్‌టన్, మార్చి 8: పంజాబ్‌లో పరిస్థితిమీద భారత ప్రధానమంత్రి శ్రీ విశ్వనాథ్‌ప్రతాప్‌సింగ్ వ్యవహరించిన సామభూతివైఖరిని సరిపరి, బుష్ ప్రభుత్వం ప్రశంసించింది. పంజాబ్‌లో మానవ హక్కుల ఉల్లంఘనలు ఏవయినా జరిగివుంటేమో దర్యాప్తు జరగటానికి, లండన్‌లో ప్రాంతవికాగా నెలకొని ఉన్న 'ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్' సంస్థ వారిని, పంజాబ్‌లో పర్యటించటానికి, భారత ప్రభుత్వం అనుమతించగలదనే ఆశాభావాన్ని కూడా బుష్ ప్రభుత్వం వ్యక్తం చేసింది.

దక్షిణ ఆసియా పసిఫిక్ వ్యవహారాల గూర్చిన అమెరికన్ కాంగ్రెస్ (అనగా అమెరికన్ పార్లమెంట్) ఉపసంఘ సమావేశంలో, అమెరికా విదేశాంగ సహాయమంత్రి శ్రీ జాన్ కెల్లి మంగళవారంనాడు సాక్ష్య రూపమైన ప్రకటనలో తమ ప్రభుత్వం న్యూఢిల్లీలో ఈ విషయం ముచ్చటించిందనీ, అమ్నెస్టీసంస్థ ప్రతిపాదనమ భారత ప్రభుత్వం పరిశీలిస్తున్నదనీ, చెప్పారు.

కాశ్మీర్ మంచివిదేశీ జర్నలిస్టులను విశేషించటం అమ్నెస్టీసంస్థ చూపించే వైఖరి గురించి, ప్రభుత్వం ఎందుకు నిరసన వ్యక్తం చేయలేదని ఒక సభ్యుడు అడగ్గా, శ్రీ కెల్లి 'ఇతర దేశాల అంతరంగిక వ్యవహారాలను మదింపు చేసి, వ్యాఖ్యా చేయమని ఆదేశిస్తూ అమెరికాను ఎవరూ, ప్రపంచ జడ్జిగా నియమించలేదు' అని పేర్కొన్నారు.

భారత్‌లో, కొత్త ప్రభుత్వం వరుసగా తీసుకున్న చర్యలు 'అయిన విశేషాలు పెట్టి, పరజాబ్‌లో పరిస్థితిని మెరుగుపర్చటానికి, వీటివలన ప్రభుత్వం చిత్తశుద్ధి వున్నట్టవడుతున్నదని పేర్కొన్నారు.

అయితే, యీ సమావేశంలో విచారణ పూర్తి కాకుండానే అధికారులు వ్యవహరిస్తున్న పరికి అసంతృప్తి వెంటనే జనాలకు పూర్వపు ప్రభుత్వం మాదిరిగానే, సింగ్ మంత్రివర్గం కట్టుబడి వుందనీ, భారత విదేశాంగ విధాన సంబంధమైన విధి విషయాలలో మౌలికంగా మార్పులు వుండే అస్కారం లేదనీ, శ్రీ కెల్లి పేర్కొన్నారు.

మార్చి నెం.301 కింద, భారత్‌పై అమెరికా చర్యను గురించి శ్రీ కెల్లి ప్రస్తావిస్తూ, ద్వైపాక్షిక వాణిజ్య సంప్రదింపుల పర్యవసానంగా తక్కువగా వుంటున్నప్రగతి వేగంపట్ల అమెరికన్ అసంతృప్తికి అది నిదర్శనం అని పేర్కొన్నారు.

వ్యాపారంపై ప్రభుత్వ ఆంక్షలు ప్రత్యేకించి, విదేశీపెట్టుబడిపై ఆంక్షలు తగ్గించే భారత కార్యక్రమం పలే అనేక అంశాలపై భవిష్యత్తులో, భారత అమెరికన్ వాణిజ్యం ఆధారపడి వుంటుందని ఆయన పేర్కొన్నారు.

అధికారంలోని, జనతాదళ్ ఇరుగు పొరుగు దేశాలలో సంబంధాలను మెరుగుపరచుకోగలరని వాగ్దానం చేసిన ఎన్నికల వ్రణాలిక గురించి, శ్రీ కెల్లి నర్మ్యలదృష్టికి తెచ్చి నేపాల్, శ్రీలంకలలో, సంబంధాలను మామూలుస్థాయికి తెచ్చుటకు, భారత ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను మిక్కిలిగా ప్రశంసించారు.

అమెరికన్ అధికారిన్పష్టీకరణ

ఒక స్థానిక ఇలిస్తాన్ పాయకుడు, తమ కూర్చున్న ముందువరుస సీటు నుంచి లేచి, పోలునుంచి నిష్క్రమించాడు.

పంజాబ్ సమస్య గురించి లోగడ రాజీవ్‌గాంధి మంత్రివర్గం నిర్వహించిన తీరుకు, శ్రీ సింగ్ మంత్రివర్గం నిర్వహించే తీరుకు భేదా గురించి అడిగిన ఒక ప్రశ్నకు, శ్రీ కెల్లి జవాబు ఇస్తున్న సందర్భంలో ఈ సంఘటన జరిగింది.

కొత్త ప్రభుత్వం అనేక క్లిష్ట అంతరంగిక సమస్యలు ఎదుర్కొంటున్నదని, విదేశాంగశాఖ అధికారి పేర్కొన్నారు. ద్రవ్యోల్బణం, బడ్జెట్‌లోటు, వాణిజ్యలోటు పరస్పరం పోటీకి పోరాటాలకు తలపడే వివిధ జాతీయ, ఈ వ్యవహారాలతో, కొత్త ప్రభుత్వం తల మునకలై వుంది.

భారత మౌలిక భద్రతా ప్రయోజనాలు వచ్చినప్పటినుండే ప్రారంభం అయింది, ఈ అణచివేత, అత్యాచారాలు నశించాలన్నా, అంతంకావాలన్నా, ఈ వ్యవస్థలో మార్పురాకుండా సాధ్యం కాదు. ఆర్థిక పెత్తనంతోపాటు భూస్వాముల సంస్కృతిని ప్రతిబింబించే మతం, పాఠ్యపుస్తకాలు, నవలలు, సినిమాలు, టి.వి మొదలైన సాధనాలు స్త్రీని బలి పశువును చేస్తున్నాయి.

రాష్ట్రంలో అధికంగా చమురు నిక్షేపాలు

రాజమండ్రి, మార్చి 8: వాణిజ్యపరంగా ఉపయోగించతగిన చమురు నిక్షేపాలు తగిలిన బావి కృష్ణా గోదావరి బేసిన్‌లో కైకలూరువద్ద ఓ.ఎన్.జి.సి. అధికారులు కనుగొని, చమురు నిక్షేపాలు వెలికితీతలో మరో అడుగు ముందుకి చేశారు. 2,155 మీటర్ల లోతు తవ్వాక 466